ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

18-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 76 పేజీలు: 10+4 వెల: 6.50


రాష్ట్రపతికి ఆదేశాలిచ్చే అధికారం సుప్రీం కోర్టుకు లేదు!

టైమ్స్ జాబితాలో భారతీయులకు దక్కని చోటు

5లో



## సీడ్ యాక్సెస్ రోడ్లకు భూ సేకరణ

**సిఎం చంద్రబాబు చొరవతో ముందుకు వచ్చిన రైతులు, 20 ఎకరాలు ఇచ్చేందుకు సుముఖత**

**విజయవాడ, ఏప్రిల్ 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రధాన అనుసంధాన రహదారి (సీడ్ యాక్సెస్ రోడ్డు)లో మిగిలిపోయిన భాగాన్ని పూర్తి చేసేందుకు సిఆర్‌డిఎ సన్నాహాలుచేస్తోంది. ఈవిషయంలో సిఎం చంద్రబాబు నాయుడు కృషి ఫలించింది.ఈ విషయంలో సిఎం చంద్రబాబు పలు పర్యాయాలు అధికార యంత్రాంగంతోను, వ్యక్తిగతంగాను, మంత్రి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖాధికారులతో సంప్రదింపులు జరిపారు.దాంతో ఉండవల్లి.పెనుమాక రైతులు రాజధానికి కీలక రహదారైన స్పీడ్ యాక్సెస్‌కు తమ భూములను ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం సమీపం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 4 కి.మీ. పొడవైన భాగాన్ని పూర్తి చేసేందుకు భూసమీకరణలో భూములిచ్చేందుకు అక్కడి రైతులు ముందుకొచ్చారు. రైతుల నుంచి 69 ఎకరాలు తీసుకోవాల్సి ఉండగా ఇందులో 20 ఎకరాలు మాత్రమే పెండింగ్ ఉన్నట్లు సమాచారం. త్వరలోనే ఆ ప్రక్రియ పూర్తి చేసి, సిఆర్‌డిఎ టెండర్లు పిలవనుంది. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ నుంచి కనకదుర్గమ్మ వారధి వరకు 3.08 కి.మీ. పొడవున రహదారి నిర్మించేందుకు డిపిఆర్ సిద్ధం చేస్తోంది. 18.270 కి.మీ. తొలి ప్యాకేజీలో భాగంగా మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం వరకు సుమారు 14 కి.మీ.ల రహదారిని 8 వరుసలుగా టిడిపి హయాంలోనే పూర్తి చేశారు. అయితే ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 4 కి.మీ. రోడ్డు నిర్మాణం భూసమీకరణ సమస్యలతో నిలిచిపోయింది. రాజధానికి రాకపోకలకు కీలకమైన ఈ ప్రధాన రహదారిని వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దీన్ని పక్కనపెట్టి కరకట్ట రహదారిని విస్తరిస్తామని చెప్పినా అదీ పూర్తి చేయలేదు. సీడ్ యాక్సెస్ రోడ్డును ఇ3 రహదారిగా వ్యవహరిస్తున్నారు. రాజధానిలోని అన్ని ముఖ్య రహదారులు దీనితో అనుసంధానమవుతాయి. రాజధానిలో నిర్మాణ పనులు వేగం పుంజుకోవడంతో నిర్మాణ సామగ్రి, యంత్రాలు, ఇతర పరికరాలను తెచ్చుకునేందుకు ప్రస్తుతానికి ఇదే ప్రధాన రహదారి కానుంది. దీన్ని తొలి దశలో ప్రకాశం బ్యారేజీ వరకైనా వేగంగా పూర్తి చేయాలని సిఆర్‌డిఎ భావిస్తోంది. సీడ్‌యాక్సెస్ రోడ్డుకు అవసరమైన భూములను తీసుకునేందుకు రైతులతో సిఆర్‌డిఎ జరిపిన సంప్రదిం >>2



## వెయ్యి మెగావాట్ల ఇంధన స్టోరేజ్ వ్యవస్థ

**రాష్ట్రానికి కేంద్రం అనుమతులు**

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో వెయ్యి మెగావాట్ అవర్స్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టం (బిఇఎస్ఎస్) ఏర్పాటు కానున్నది.ఇందుకు కేంద్రం సూత్రపాయంగా అనుమతించింది. ఇందుకు సంబంధించి ఎపి ఇంధనశాఖ ద్వారా అందిన సమాచారాన్ని అనుసరించి వాటికి వయబిలిటి గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) కింద కేంద్రం గ్రాంటు ఇవ్వనుంది. ఇప్పటికే 2,000 మెగావాట్ అవర్స్ బిఇఎస్ఎస్ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతులు ఇచ్చింది. మొత్తంగా 3,000 మెగావాట్ల విద్యుత్ నిల్వ ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో సుమారు 19,000 మెగావాట్ల విద్యుత్ ఒప్పందాలు ఉంటే అందులో పునరుత్పాదక విద్యుత్ (పవన, సౌర విద్యుత్) ఒప్పందాలు 7,800 మెగావాట్ల ఉన్నాయి. వాటి నుంచి వచ్చే విద్యుత్‌ను మస్ట్ రన్ విధానంలో తీసుకోవాలి. దీనివల్ల పగటి వేళల్లో ఇప్పటికే సుమారు 1,500 మెగావాట్ల మిగులు విద్యుత్ ఉంటోంది. ఏడాదిలో మరో 10,000 మెగావాట్ల పునరుత్పాదక ప్రాజెక్టుల నుంచి విద్యుత్ ఉత్పత్తి రానుంది. అది కూడా అందుబాటులోకి వస్తే గ్రిడ్ బేస్‌లోడ్ నిర్వహణకు ఇబ్బందిగా ఉంటుందని విద్యుత్ సంస్థలు భావిస్తున్నాయి.

ఈ కారణంగా విద్యుత్ నిల్వ చేసేందుకు కొత్తగా వచ్చిన బిఇఎస్ఎస్ సాంకేతికత ద్వారా 4,000 మెగావాట్ అవర్స్ విద్యుత్ నిల్వ ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన పంపింది. ఇప్పటికే 2,000 మెగావాట్ అవర్స్ బిఇఎస్ఎస్ ప్రాజెక్టులకు ఇంధన శాఖ టెండర్లు పిలిచింది.రాష్ట్రంలో పగటి వేళల్లో విద్యుత్ డిమాండ్ ఆశించిన స్థాయిలో ఉండటం లేదు. ఏదోఒక టైంబ్లాక్‌లో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 13,000 మెగావాట్ల వరకు >>2

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**విజయవాడ, ఏప్రిల్17, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్సు 2025 కు సంబంధించి ప్రభుత్వం గెజిట్‌ను జారీ చేసింది. ఎపి షెడ్యూల్డు ఉపకులాల వర్గీకరణ ఆర్డినెన్సు 2025కు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదాన్ని తెలియచేయటంతో ప్రభుత్వం ఈ గెజిట్‌ను జారీ చేసింది. గెజిట్ జారీకి సంబంధించిన ఉత్తర్వులను న్యాయశాఖ కార్యదర్శి జి. ప్రతిభా దేవి జారీ చేశారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా రెల్లి, మాల, మాదిగ ఉపకులాలను ఎబిసి కేటగిరీలుగా విభజించారు. రెల్లి ఉపకులాలకు 1 శాతం, మాల ఉపకులాలకు 6.5 శాతం, మాదిగ ఉపకులాలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం ఈ గెజిట్ జారీ చేసింది. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఈ రిజర్వేషన్లను వర్తింపచేసేలా ప్రభుత్వం ఈ ఆర్డినెన్సును జారీ చేసింది. త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను కూడా ఈ వర్గీకరణను పరిగణనలోకి తీసుకునే జారీ చేయనున్నారు.

ఎస్సీ వర్గీకరణ అంశంపైనా ఇటీవలే కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. దీనిపై ఇటీవల రాజీవ రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ క్రమంలో దీనికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రాన్ని యూనిట్‌గా వర్గీకరణ చేయాలని కమిషన్ నివేదిక ఇచ్చింది. జిల్లాను యూనిట్‌గా వర్గీకరణ చేయాలన్న ఎమ్మెల్యేల ప్రతిపాదనపై చర్చించింది. ఈ నేపథ్యంలోనే 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా వర్గీకరణకు మంత్రివర్గం నిర్ణయించింది. 2026 జనాభా లెక్కలు వచ్చాక జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్సీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయం తీసుకుంది.

ఇక ఎస్సీ వర్గీకరణకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వానికి గత నెలలో ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక ఇచ్చారు. ఉమ్మడి జిల్లాల్లో ఎస్సీ వర్గీకరణపై విచారణచేసి సిఎస్ విజయానంద్‌కు రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికను అందించారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్ విధానం, ఎస్సీల్లో ఉపవర్గాల ఆర్థిక స్వావలంబన తదితర అంశాలపై ఏక సభ్య కమిషన్ అధ్యయనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఉపకులాల నుంచి విజ్ఞప్తులు, అభ్యర్థనలు, అభిప్రాయ సేకరణపై ఏక సభ్య కమిషన్‌ను జరిపారు. ఈ >>2



## యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వరల్డ్ ఎకనామిక్ ఫోరం యంగ్ గ్లోబల్ లీడర్ జాబితాలో టిడిపి ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వం కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందని అన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని కేంద్రమంత్రి రామ్మోహన్ అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ >>2

## వికసిత్ భారత్‌కు 7.8% వృద్ధిరేటు

**16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ పనగారియా**



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిలో గురువారం 16వ ఆర్థిక సంఘం ఛైర్మెన్ మరియు తొలి నీతి ఆయోగ్ వైస్ ఛైర్మెన్ డాక్టర్ అరవింద పనగారియా సందర్శించారు. ఆయనకు డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ వారి సిబ్బంది స్వాగతం పలికారు. విశిష్ట అతిథులతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ ఐఐటి తిరుపతిలో జరుగుతున్న మార్పులు, పరిశోధనల, నావీన్యానికి కేంద్రంగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఈ మూడవతరం ఐఐటి పురోగతిని అతిథులకు వివరించారు. విద్యార్థులలో మూడవంతుమంది పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లలో ఉన్నారని, అధ్యాపకులు 200కిపైగా పరిశోధన ప్రాజెక్టులలో పాల్గొంటున్నారని తెలిపారు. మెటీరియల్ సైన్స్,స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎనర్జీ స్టోరేజ్, ఫుడ్ టెక్నాలజీ ప్రిసిషన్ టెక్నాలజీ వంటి ఇంటర్ డిసిప్లీనరి రంగాలలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు వివరించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరవింద్‌పగారియా >>2






## సిట్ విచారణకు విజయసాయి గైర్హాజరు

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులోసిట్ విచారణకు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి గైర్హాజరయ్యారు. రాజ్ కసిరెడ్డే మద్యం కుంభకోణానికి కీలక సూత్రధారని ఇటీవల విజయసాయి వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాలని కోరుతూ విచారణకు హాజరుకావాలంటూ విజయసాయి రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. గురువారం విజయసాయిరెడ్డి విజయవాడ సిట్‌కార్యాలయంలో విచారణకు హాజరుకావాల్సి ఉంది. ఈ క్రమంలో వివిధకారణాలతో విచారణకు రాలేకపోతున్నట్లు అధికారులకు విజయసాయిరెడ్డి సమాచారం అందించారు. వాస్తవానికి విజయసాయి రెడ్డిని ఈ నెల 18న విచారణకు >>2

## రైతులకు అండగా నిలవాలి

**బ్యాంకర్లకు మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశం**

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్‌లో గురువారం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్‌తో సమావేశం జరిగింది. గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా 1674 కోట్ల రూపాయల బకాయి లను వదిలి వెళ్లింది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన >>2



గురువారం జరిగిన బ్యాంకర్లు సమావేశంలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల



తిరుపతి ఎస్వీగోశాల వద్ద భారీగా మొహరించిన పోలీసులు

## గోవుల మృతిపై చెలరేగుతున్న 'రాజకీయం'

**ప్రతిష్టకు పోతున్న కూటమి నేతలు**

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులు సకలదేవతాస్వరూపాలుగా భావించి పూజించే టిటిడి ధార్మికసంస్థలో గోమాతల మరణాలపై రాజకీయనేతల సవాళ్లు ప్రతిసవాళ్లతో గురువారం ఉదయం తిరుపతి నగరంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎస్వీ గోశాలలో వందకుపైగా గోవులు మరణించాయని వైసిపి నేత, టిటిడి ట్రస్ట్ బోర్డు మాజీఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఇటీవల చేసిన ఆరోపణలకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి కూటమి నేతల ఎమ్మెల్యేలు నిజనిర్ధారణకు ఎస్వీగోశాలకు రావాలని ఆయనకు సవాల్ విసిరారు. అదేసమయంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి కూడా 40 గోవులు మృతి చెందాయని, టిటిడి ఛైర్మన్ 23 గోవులని, మరీ టిటిడి ఇఒ 43 గోవులని ఇలా ఎవరికివారు తెలిసిన సమాచారం మీడియాకు వెల్లడించడం మరింత >>2

## జగన్ అక్రమాస్తుల కేసు

## దాల్మియా సిమెంట్స్ ఆస్తులు జప్తు చేసిన ఇడి

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాల్లో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సిబిఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సిబిఐ >>2



ఉత్తరాఖండ్‌లోని ఛమోలీ జిల్లాలో హేమ్‌కుండ్ సాహెబ్ యాత్ర మార్గంలో మంచు తొలగించేందుకు వచ్చిన ఆర్మీ అధికారులు, సిబ్బంది ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

# రోడ్లకు భూసేకరణ

>> పులు ఫలించాయి. భూములిచ్చేందుకు సమ్మతించిన రైతులు తమకు స్థలాల్ని సీడ్‌యాక్సెస్ రోడ్డుకు సమీపంలోని గ్రామాలకు చెందిన ఎల్‌పీఎస్ లేఅవుట్లలో ఇవ్వాలని కోరారు. వారికి వెంకటపాలెం, వెలగపూడి, మందడం గ్రామాల పరిధిలోని ఎల్‌పీఎస్ లేఅవుట్లలో స్థలాలు కేటాయించనున్నారు. ఈ ప్రతిపాదనను ఇటీవల ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ సమావేశంలో ఆమోదించారు. మంతెన ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సీడ్‌యాక్సెస్ రోడ్డు ఉండవల్లి, పెనుమాక గ్రామాల భూముల్లోంచి వెళ్తుంది.

భూసమీకరణలో భూములివ్వాల్సిన వారిలో ఎక్కువ మంది ఆ గ్రామాల పరిధిలోనే ఉన్నారు. దాంతో ఉండవల్లి గ్రామానికి సంబంధించి ముసాయిదా ఎల్‌పీఎస్ లేఅవుట్, పెనుమాక గ్రామానికి సంబంధించి జరీబు భూముల రైతులకు ఎల్‌పీఎస్ లేఅవుట్ ఇంకా సిద్ధం కాలేదు. ఉండవల్లి, పెనుమాక గ్రామాల పరిధిలోని రైతులనుంచి మొత్తం భూమి సమీకరించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది.



నిత్యావసరాల ధరల పెరుగుదలకు నిరసనగా కర్ణాటక కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న ఏఐసిసి కర్ణాటక ఇన్‌ఛార్జి రణదీప్ సూర్జేవాలా, సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ శివకుమార్‌లు

## ఇన్‌కమ్ ట్యాక్స్ వద్దు.. టారిఫ్ ఆదాయమే ముద్దు : ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 17:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాల నుంచి వసూలు చేయనున్న టారిఫ్‌లపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. దేశానికి ఈ సొమ్ము లభిస్తే ఇప్పటికే ప్రజల నుంచి వసూలు చేస్తున్న ఆదాయపు పన్ను అవసరం ఇక ఉండబోదని అభిప్రాయపడ్డారు. తాజాగా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ 1870-1913 మధ్యలో అమెరికాలో ఇన్‌కమ్ ట్యాక్స్ లేదని.. టారిఫ్‌లే ప్రభుత్వ ప్రధాన ఆదాయ వనరని వెల్లడించారు. ఆ సమయంలో అమెరికా అత్యంత సంపన్న దేశంగా వర్ధిల్లిందన్నారు. 1880ల్లో మిగులు నిధులు ఖర్చు చేసేందుకు ఓ కమిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు.

కానీ, 1913లో ఆదాయపు పన్ను వచ్చాక పరిస్థితి మారిందని చెప్పారు.'టారిఫ్‌ల నుంచి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. అది ఆదాయపు పన్నును భర్తీ చేస్తుంది. ప్రస్తుతం విధిస్తున్న పన్నులతో రోజుకు రెండు నుంచి మూడు బిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తుంది. గతంలో ఎన్నడూ ఇంత మొత్తం రాలేదు' అని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. వ్యాపారాలు దెబ్బతినకుండా తాత్కాలికంగా సుంకాలకు విరామం ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను విధిస్తున్న సుంకాలను గ్రేట్ డిప్రెషన్ సమయంతో పోల్చడాన్ని ట్రంప్ కొట్టిపారేశారు. సుంకాల అమలుకు ముందే ఆ పరిస్థితి నెలకొందన్నారు.

# వర్షాకాలం ముందే కాలువల్లో పూడికతీత

## - మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాకాలం ప్రారంభం నాటికి విజయవాడ నగరంలో అన్ని వరద నీటి కాలువల పూడికతీతపాటు మరమ్మత్తులు పూర్తిచేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు.రోడ్లపై ఎక్కడా నీరు నిలువ ఉండకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్ధేశం చేసారు.విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,సమస్యల పరిష్కరించడంపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు..విజయవాడలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బోండా ఉమా, గద్దె రామమోహన్, బోడె ప్రసాద్‌తో పాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర,టౌన్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ విద్యుల్లత,ప్రజారోగ్యవిభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ మరియన్న,జాతీయ రహదారుల సంస్థ అధికారులు పాల్గొన్నారు...వీఎంసీ పరిధిలో ఉన్న సమస్యలను అధిగమించడం,అభివృద్ధి ప్రణాళికలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

నగరంలో త్వరలో మరో ఫ్లైఓవర్ నిర్మాణం ప్రారంభం కానుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు..మహానాడు జంక్షన్ నుంచి ఎనికేపాడు వరకూ ఫ్లైఓవర్ నిర్మిస్తుండటంతో ఈలోగానే ప్రత్యామ్నాయ రహదారులను ఎంపిక చేసి కొత్తగా రోడ్లు వేయాలని సూచించారు..అమరావతి నుంచి గన్నవరం ఎయిర్ పోర్ట్ కు వెళ్లే ప్రధానమైన రహదారి కావడంతో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..ఇప్పటికే ట్రాఫిక్ మళ్లింపు కొరకు పలు రహదారులను ఎంపిక చేసినట్లు ఎంపీ కేశినేని చిన్ని మంత్రి నారాయణకు వివరించారు...ఈ రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు..ఎయిర్పోర్ట్ కారిడార్ లో గ్రీనరీ కి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

మరోవైపు తమ నియోజకవర్గాల్లో పార్కుల అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు మంత్రి ముందుంచారు...కార్పొరేషన్ లో ఉన్న నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో పార్కులను అభివృద్ధి చేయాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు..నగరంలో మెప్మా లో ఉన్న స్వయం సహాయక మహిళలకు ఆదాయం సమకూరేలా పలు ప్రతిపాదనలపై చర్చించారు.

## ఆస్తులు జప్తు చేసిన ఇడి

>> 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు రూ.55 కోట్లు హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు అభియోగం మోపింది. సిబిఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఇడి దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది.

## విజయసాయి గైర్హాజరు

>> హాజరు కావాలంటూ సిట్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.అయితే ఈ రోజు కన్నా ఒక రోజు ముందుగా విచారణ వస్తానని విజయ సాయిరెడ్డి సిట్‌కు సమాచారం అందించారు. ఆయన విజ్ఞప్తి మేరకు నేడు విచారణకు హాజరు కావాలని సిట్ కోరింది.అనివార్య కారణాల వలన విచారణకు హాజరు కాలేకపోతున్నట్లు ఇవ్వాల సిట్ అధికారులకు విజయసాయిరెడ్డి వర్తమానం పంపించారు.

## గవర్నర్ ఆమోదం

>> నివేదిక ఆధరంగా ఎస్సీ వర్గీకరణ అంశంపై కేబినెట్‌లో చర్చించి ఆమోదించారు. తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది.

# ఇంధన స్టోరేజ్ వ్యవస్థ

>> ఉంటున్నా ఎక్కువ టైం బ్లాక్‌లలో (ఒక టైం బ్లాక్ 15 నిమిషాలు) డిమాండ్ 8,000 మెగావాట్ల నుంచి 8,500 మెగావాట్ల మధ్య ఉంటోంది.

దీనివల్ల పగటి వేళల్లో జెన్‌కో థర్మల్ ప్లాంట్లను బ్యాక్ డౌన్ చేసిన తర్వాతా రోజుకు సుమారు 1,500 మెగావాట్ల మిగులు ఉంటోంది. జెన్‌కో థర్మల్ యూనిట్లను పూర్తి స్థాయిలో నిర్వహిస్తే మిగులు మరో 1,000 మెగావాట్ల వరకు పెరుగుతుందని అధికారుల అంచనా. ఆ మిగులు విద్యుత్ అవసరమైన సమయంలో వినియోగించుకోడానికి వీలుగా నిల్వ చేసే ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బిఇఎస్ఎస్ ప్రాజెక్టుల్లో నిల్వ చేసిన విద్యుత్‌ను పగటి వేళ పీక్ డిమాండ్ సమయంలో నాలుగు గంటలు రాత్రి పీక్ అవర్స్‌లో 4 గంటలు వినియోగించుకునేలా ప్రతిపాదించారు. ఈ లెక్కన 1,500 మెగావాట్ల బిఇఎస్ఎస్ ప్రాజెక్టును రెండు సైకిల్స్‌లో కలిపి 3,000 మెగావాట్ల విద్యుత్ నిల్వ చేసుకునే వెసులుబాటు కలగనుంది. రాష్ట్రంలో పిఎం సూర్యఘర్ పథకం కింద 20 లక్షల వినియోగదారుల ఇళ్లపై సౌర ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా సుమారు 4,000 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ వస్తుంది.

పిఎం కుసుమ్ పథకం కింద ఫీడర్ల స్థాయిలో మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి ఉత్పత్తి వస్తుంది. వాటి ద్వారా 1,400 మెగావాట్ల విద్యుత్ రానుంది. గత వైఎస్సార్సీ ప్రభుత్వం సెకితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 7,000 మెగావాట్ల సౌర విద్యుత్ దశలవారీగా తీసుకోవాలి. ఏప్రిల్ నుంచే 3,000 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసేందుకు ఒత్తిడి తెస్తోంది. ఇప్పటికే మైలవరం, కడప, మరికొన్నిచోట్ల అనుమతించిన సుమారు 2,000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏడాది వ్యవధిలో పూర్తయ్యే అవకాశం ఉంది.

## పాస్టర్ల గౌరవ వేతనానికి రూ. 30 కోట్లు విడుదల

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపు కోసం రూ. 30 కోట్లు బడ్జెట్‌ను మైనారిటీ సంక్షేమ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.2024 మే నెల నుంచి నవంబరు వరకు(7 నెలలు) పాస్టర్లకు గౌరవ వేతనాలు చెల్లింపు కోసం ఈ మొత్తాన్ని విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు త్వరలోనే క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారి వారి బ్యాంక్ అకౌంట్లకు గౌరవ వేతనాన్ని జమ చేయడం జరుగుతుందని తెలిపారు.గుడ్ ఫ్రైడే ముందు రోజున ప్రభుత్వం పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాలు చెల్లింపు కోసం రూ. 30 కోట్లు మొత్తాన్ని విడుదల చేయడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నదని అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవులందరికీ శుభాకాంక్షలను మైనారిటీ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు

**ప్రత్యేక మెజిస్ట్రేట్లకు గౌరవ వేతనాన్ని పెంపు**

ప్రత్యేక మెజిస్ట్రేట్లకు గౌరవ వేతనాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ప్రత్యేక మెజిస్ట్రేట్లకు పెంచిన గౌరవ వేతనం కు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ల గౌరవ వేతనాన్ని నెలకు రూ. 30000నుంచి రూ. 45000 కు పెంచినట్లు అలాగే రవాణా ఖర్చుల నిమిత్తం మరో రూ. 5000 మొత్తాన్ని నెలకు చెల్లించనున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఇందులో ముఖ్యమైన విషయం గౌరవ వేతనం పెంపుదల2019 ఏప్రిల్ 1వ తేదీ నుంచి వర్తించేటట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

>> నాయుడు 2024 నుంచి ప్రధాని మోడీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖలో నూతన మార్పులు చోటు చేసుకున్నాయి. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు.

ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టిజి భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఈ నేపథ్యంలో దావోస్ ఆర్థిక సదస్సులో కీలకంగా వ్యవహరించిన కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకి గ్లోబల్ లీడరు అవార్డు లభించింది.ఈ క్రమంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సిఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వకారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతోపాటు దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటున్నట్లు సిఎం చంద్రబాబు వెల్లడించారు.

# వికసిత్ భారత్‌కు 7.8% వృద్ధిరేటు

>> మాట్లాడుతూ భారత దేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత్‌భారత్) మారే దిశగా ఎకానమి స్థితిని విశ్లేషిస్తూ ప్రస్తుతం అమెరికా డాలర్లలో 2540 అయిన భారత జాతీయ ఆదాయం 8రెట్లే పెరిగి భారత్‌మిడిల్ ఇన్‌కం నుంచి హై ఇన్‌కం ఎకానమిగా మారాలని చెప్పారు. దీన్ని సాధించాలంటే వచ్చే 24 సంవత్సరాల పాటు సగటు అభివృద్ధి రేటు 7.8శాతం ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత రెండు దశాబ్దాలలో భారత్ ఎన్నో సంక్షోభాలను అధిగమించి 8-9శాతం వృద్ధి రేటు సాధించిందని గుర్తు చేసి భవిష్యత్తులో మరింత స్థిరమైన అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని వివరించారు. భవిష్యత్తులో భారత వృద్ధికి మద్దతిచ్చే మూడు ముఖ్య అంశాలను ఆయన వివరించారు. తక్కువ ఆదాయం నుంచి అధిక ఆదాయంపైపు మార్పు, చైనా మరియు కొరియాలాంటి దేశాల మార్గాన్ని అనుసరించి భారత దేశానికి అభివృద్ధి అవకాశం ఉందని వివరించారు. డెమొగ్రాఫిక్ డివిడెంట్ యువజనాభా అధారంగా ఎక్కువ పొదుపు, మెరుగైన సేవల అందింపు, మరియు ఉత్పాదక పెరుగుతుందన్నారు. ఇన్ఫ్రాస్టక్చర్ మరియు సంస్కరణలు ప్రజాస్వామ్యంలో నెమ్మదిగా జరుగుతాయి అనీ భారత్ పట్టుదలగా ముందుకు సాగుతోందన్నారు. ఆటల్‌సెతు, కొత్త పార్లమెంట్ భవనం వంటి ప్రాజెక్టులు దేశ సామర్థ్యాన్ని చూపిస్తున్నాయని వివరించారు. తక్కువ ఉత్పాదకత కలిగిన మైక్రో ఎంటర్ ప్రైజస్‌నుంచి కార్మికులను ఎక్కువఉత్పాదక కలిగిన రంగాల వైపు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. ఇది ప్రైవేటు రంగం మరియు, విధాన సంస్కరణలు ద్వారా సాధ్యమౌతుందన్నారు. ముఖ్యంగా కార్మిక మరియు భూమిసంస్కరణలు అత్యవసరమని పేర్కొన్నారు. ప్రశ్నోత్తర సమావేశంలో తయారి రంగంవృద్ధిలో అలస్యం జరిగిందని,దీనికి కారణంగా కఠిన కార్మిక చట్టాలను చెప్పారు. మీడియం ఎంటర్ ప్రైజస్ పెరగాలని, పరిశ్రమ ఆధారిత నైపుణ్య శిక్షణ అవసరమని పేర్కొన్నారు.కాలుష్యనియంత్రణ మరియు శక్తి భద్రత కోసం పునరుత్పాదక ఇంధన వనరులను వాడడం ద్వారా,, భారత్ సుస్థిర అభివృద్ధిని కొనసాగించవచ్చునని చెప్పారు. రాబోయే దశాబ్దంలో భారత దేశం 9-10 ట్రిలియన్ ఎకానమిగా మారే అవకాశం ఉందనే నమ్మకం ఉందని పనగారియా వివరించారు.హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ విభాగం నిర్వహించిన సమావేశంలో 16వ ఆర్థిక సంఘం సభ్యులు మరియుఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకానమి గ్రోత్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్‌పాండా పాల్గొన్నారు.

# గోవుల మృతిపై చెలరేగుతున్న 'రాజకీయం'

>>అనుమానాలకు తావిచ్చింది. కూటమి నేతలు విసిరిన సవాల్ స్వీకరించిన భూమన అందుకు సిద్ధమంటూ ప్రకటించారు. ఇదే సమయంలో కూటమి పార్టీకిచెందిన ఎమ్మెల్యేలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని గురువారం ఉదయం గోశాల వద్ద పెద్దఎత్తున నిరసన తెలిపేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. కరుణాకర్‌రెడ్డి అబద్ధపు ప్రచారాన్ని, ఆరోపణలను తిప్పి కొట్టాలని కూటమినేతలు పిలుపునిచ్చారు. మరోవైపు కూటమి ఎమ్మెల్యేలతోబాటు వైఎస్సార్సీ నేతలు కూడా భారీగా గోశాల వద్దకు చేరుకుంటారని సమాచారంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో అదనపు ఎస్పీ ఎ.రవి మనోహరచారి, తిరుపతి డిఎస్పీలు ఎం.భక్తవత్సలం, ప్రసాద్, భారీగా పోలీసుబలగాలు మొహరించాయి. దీనికిముందుగానే పోలీసులు తిరుపతి నగరంలో, గోశాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు చర్యలు తీసుకున్నారు. కూటమి ఎమ్మెల్యేలతోబాటు వైఎస్సార్సీ నేత భూమన కూడా భారీగా కార్యకర్తలతో రాకూడదని, గన్‌మెన్‌లతోనే గోశాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని కోరారు. అయితే వైఎస్సార్సీ నుండి కొంత విముఖత రావడంతో ముందస్తుగా వైసిపి నేతలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. వారిలో కరుణాకర్‌రెడ్డిని కూడా పోలీసులు గృహనిర్బంధించారు.

**ఇంటివద్దే రోడ్డుపై నిరసన:**

టిడిపి కూటమి నేతలు గోశాల వద్ద గోవుల మృతిపై నేరుగా బహిరంగ చర్చకు రావాలని భూమన కరుణాకర్‌రెడ్డికి పిలుపునిచ్చారు. అయితే దీనికంటే ముందే పోలీసులు గృహనిర్బంధం చేయడంతో, తనను గోశాలకు వెళ్లనివ్వలేదని ఏకంగా ఇంటివద్దే పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. ఈ నిరసనతో అక్కడ వాతావరణం మరింత టెన్షన్‌గా మారింది. ఈ సమయంలో గోశాలను పరిశీలించడానికి తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, వైసిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూమన అభినయ్‌రెడ్డి, చంద్రగిరి ఇన్‌ఛార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, మాజీమంత్రి ఆర్‌కె రోజా కూడా చేరుకోవడంతో కూటమి నేతలు మాటల యుద్ధం చేశారు. మరోవైపు ఎంపితో కలసి గోశాలలో ఉన్నపుడు ఓ దశలో ఇరువర్గాలు మాటామాటా చేసుకున్నారు. దీంతో పోలీసులు ఇరువర్గాలను శాంతింపజేశారు. ఈ నేపథ్యంలో యువనేత అభినయ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఎస్వీయూనివర్సిటీ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

**గుంపులుగా గోశాల వద్దకు రావద్దు:**

ఎస్వీగోశాల ఉన్న తుమ్మలగుంట ప్రాంతంకు ఏ పార్టీ నాయకులైనా గుంపులుగా రావద్దని పోలీసులు సూచించారు. కార్యకర్తలతో కాకుండా గన్‌మెన్‌లతో రావాలని, గోశాలను సందర్శించి మీడియాతో మాట్లాడి వెళ్లిపోవాలని కోరారు. అయితే అప్పటికే కూటమి పార్టీల ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, డాక్టర్ మురళీమోహన్, బొజ్జల సుధీర్‌రెడ్డి, డాక్టర్ థామస్,తిరుపతి నేతలు నరసింహయాదవ్, సుగుణమ్మ, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, కంకణాల రజినీకాంత్‌నాయుడు, సిఆర్ రాజన్ ఇలా భారీగా చేరుకుని గోశాలలోని ఆలయం వద్ద వేచివున్నారు.

**భూమనకు స్వయంగా ఫోన్‌చేసి పిలిచిన బొజ్జల:**

గోశాలలో వందకుపైగా గోవులు మృతిచెందాయని వైసిపి నేత భూమన అబద్ధపు ప్రచారం, ఆరోపణలపై కూటమి పార్టీల నేతలు చర్చకు సవాల్ విసిరారు. దీంతో పోలీసులు బయటకు రానీయలేదని భూమన కూటమినేతలకు తెలియజేశాడు. అయితే పోలీసు ఎస్కార్ట్‌మధ్య తీసుకువస్తామని, మీ అంగీకారం చెప్పాలని, జగన్ పాలనలో అక్రమాలు జరిగాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డికి ఫోన్‌లో సంభాషించాడు. అయితే పోలీసుల నుండి అనుమతి వస్తేగానీ రానని చెప్పి ఆయన రాలేకపోయారు. దీంతో గోవుల మృతిని రాజకీయ లబ్ధికోసం వాడుకోవాలని ప్రయత్నించిన వైఎస్సార్సీ నేతలు స్తబ్ధుగా ఉండాల్సి వచ్చింది.

## వారం - వర్జ్యం

తేది : 18-04-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.పంచమి సా.5.04
జ్యేష్ఠ ఉ.8.20
వర్జ్యం రా.9.35-రా.11.18
దు.ఉ.10.03-10.53, 2) మ.3.04-3.54
శుభసమయం : ఉ.9.20-9.40, సా.6.00-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వారాఫలం

**మేషం:**సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**వృషభం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వస్తువులు కొనుగోలు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురువుతాయి.

**కర్కాటకం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తిచేస్తారు. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం.

**కన్య :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**తుల :** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. బంధువుల నుండి శుభవార్తలు.

**వృశ్చికం:**ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. శ్రమకు తగ్గిన ఫలితం దక్కదు.

**మకరం:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం:** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. అధిక శ్రమ.

**మీనం :** ఏ పని చేపట్టినా వాయిదా పడుతుంది. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాశ్మీర్‌ను పాక్ ఎప్పటికీ మరిచిపోదు!

## పాక్ ఆర్మీ-చీఫ్ ఆసీమ్ మునీర్

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 17:** కశ్మీర్‌పై పాకిస్థాన్ మరోసారి నోరుపారేసుకుంది. ఇస్లామాబాద్‌కు కశ్మీర్ గొంతుకు వెళ్లే రక్తనాళం వంటిదని పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ వ్యాఖ్యానించారు. కశ్మీర్‌ను పాకిస్థాన్ ఎప్పటికీ మర్చిపోదని, కశ్మీరీలను ఒంటరిగా వదిలిపెట్టబోమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రవాస పాకిస్థానీయుల సమావేశంలో పాల్గొన్న మునీర్ ఇతర దేశాల్లో ఉంటున్న పాకిస్థానీలు తమ ఉన్నతమైన భావజాలం, సంస్కృతిని మర్చిపోవద్దనీ, పిల్లలకు పాక్ చరిత్ర వివరిస్తూ ఉండాలని సూచించారు. తమ తాతలు ప్రతీఅంశంలో తాము హిందువుల కంటే భిన్నమైన వాళ్లమని భావించారనీ అదే రెండు దేశాల ఏర్పాటుకు పునాది వేసిందంటూ విషం చిమ్మారు. ప్రతి విషయంలో మనం హిందువులకంటే విభిన్నవారిమైన మన పూర్వీకులు నమ్మారు. మన మతం విభిన్నం. మన ఆచారాలు, సంస్కృతులు, ఆలోచనలు, ఆశయాలు పూర్తిగా భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది. మనం రెండు విభిన్న దేశాలు, ఒకటి కాదు అని నమ్మారు కాబట్టే ఈ సిద్ధాంతం పుట్టింది. అందుకే పాకిస్థాన్ చరిత్రను మరిపోవద్దని మీ పిల్లలకు కచ్చితంగా చెప్పాలి. ఈ దేశాన్ని ఏర్పాటు చేయడానికి మన పూర్వీకులు చాలా త్యాగాలు చేశారు. మనం కూడా చేశాం. ఈ దేశ చరిత్రను మరిచిపోవద్దని ప్రతిఒక్కరినీ కోరుతున్నాను జనరల్ అసీమ్ మునీర్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ 13లక్షల ఆర్మీ ఏం చేయలేకపోయింది. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై మాట్లాడిన ఆయన 13 లక్షల బలమైన భారత సైన్యమే తమను ఏమీ చేయలేదనీ, ఉగ్రవాదులు పాకిస్థాన్ ఆర్మీని ఏం చేయగలరని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. బలూచిస్తాన్ వేర్పాటువాదాన్ని తమ సైన్యం అణచివేస్తుందని, మరో 10 తరాల వరకు కూడా ఉగ్రవాదులు విజయం సాధించలేరని చెప్పారు. పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలతో ఆ దేశ సైనిక నాయకత్వానికి ఇండో పాక్ ఘర్షణలను పరిష్కరించే ఉద్దేశం లేదని స్పష్టమైంది. ఆయన వ్యాఖ్యలపై భారత్ ఘాటుగా స్పందించే అవకాశం ఉంది.భారత్ కొట్టిన దెబ్బకు రియాక్షన్ ఇటీవల ఐక్యరాజ్యసమితివేదికగా శాంతి పరిరక్షక సంస్కరణ అంశంపై జరిగిన డిబేట్‌లో పాకిస్థాన్ కశ్మీర్‌పై చేస్తున్న విష ప్రచారాన్ని భారత్ ఎండగట్టింది.

## తైవాన్‌కు అత్యంత సమీపంలో చైనా జలాంతర్గాములు!

**తైపీ, ఏప్రిల్ 17:** తైవాన్‌కు అత్యంత సమీపంలో చైనాకు చెందిన శక్తిమంతమైన జలాంతర్గాముల కదలికలుపెరిగాయి. తాజాగా గూగుల్ మ్యాప్స్‌లో ఈ విషయం వెల్లడైంది. తైవాన్ సమీపంలోని చైనా నౌకాదళ స్థావరమైన క్వింగ్‌డావ్‌లో కనీసం ఆరు శక్తిమంతమైన జలాంతర్గాములు దర్శనమిచ్చాయి. ఎల్లోసీలో ఉన్న దీనిని చైనా తొలి సబ్‌మెరైన్ బేస్‌గా వ్యవహరిస్తారు. ఈ చిత్రాలను ఆస్ట్రేలియాకు చెందిన నావికాదళ నిపుణుడు అలెక్స్‌లక్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.జపాన్ సముద్రం, తూర్పు చైనా సముద్రజలాల్లోకి అత్యంతవేగంగా జలాంతర్గాములు ప్రవేశించేందుకు క్వింగ్‌డావ్ స్థావరం అనుకూలం. ఇక్కడ రెండు టైప్ 091, 093ఏ జలాంగర్గాములు నిలువగా.. మరో గుర్తుతెలియని సబ్‌మెరైన్‌కూడా ఉంది.

ప్రస్తుతం దానిని విచ్ఛిన్నంచేస్తుండి ఉంటారని పేర్కొన్నారు. ఇక అదే చిత్రంలో టైప్092 జలాంతర్గామి కూడా కనిపిస్తోంది. దీని స్థానాన్ని సరికొత్త టైప్ 094తో భర్తీ చేయనున్నారు. బీజింగ్‌తో ఉద్రికత్తలు పెరుగుతున్న వేళ తైవాన్ వార్షిక హాన్‌కుయాంగ్ యుద్ధ విన్యాసాలు మొదలుపెట్టింద. అవి 14 రోజులపాటు జరగనున్నాయి. 2027లో చైనా ఆక్రమిస్తుందనే అంచనాలను దృష్టింలో పెట్టుకుని వీటిని నిర్వహిస్తున్నట్లు తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ పేర్కొన్నారు.

# రైతులకు అండగా నిలవాలి

>> బకాయిలను చెల్లించడం జరిగింది అన్నారు... కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందన్నారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపేరన్నారు. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు... ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగింది అన్నారు.నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్‌వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూస్తున్నారన్నారు. ప్రతి కార్డుదారుని సకాలంలో రేషన్ అందాలన్నారు.



## తిరుమలలో అపచారాలపై పవన్ ఎందుకు మాట్లాడటంలేదు

### - మాజీ మంత్రి రోజా

**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మాన్ని కాపాడతామన్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇవాళ తిరుమలలో అపచారాలు జరుగుతుంటే ఎందుకు మాట్లాడటంలేదని మాజీమంత్రి ఆర్‌కె రోజా ప్రశ్నించారు. ఎక్కడో ఏదో జరిగితే స్పందించి మాట్లాడే ఆయన తిరుమల విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ చేసి ఎక్కడో ఏదో జరిగితే మాట్లాడే ఆయన అపచారాలపై ఎందుకు మాట్లాడటం లేదన్నారు. తప్పుచేసిన వారిని శిక్షించాలని ఎందుకు నిలదీయడంలేదని అన్నారు. ఇదేనా పవన్‌కల్యాణ్ చిత్తశుద్ధి..పదవులు ఇచ్చి ప్యాకేజీలు ఇస్తే నోరు పెగలదా అని రోజా వ్యంగ్య విమర్శలు చేశారు. గురువారం ఉదయం తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె తిరుపతికి వెళ్ళి టిటిడి ఎస్వీగోశాల వద్ద ధర్నాలో పాల్గొని మీడియాతో మాట్లాడారు. గోశాలలో గోవుల మృతిపై మాట్లాడాలని, ప్రభుత్వంలో తప్పులపై నిలదీయాలని సూచించారు.

# రాజధానిపై నారాయణ మంత్రం

### - అమరావతి రాజధానిలో పడిపోయిన ప్లాట్ల ధరలు
### - ల్యాండ్‌బ్యాంక్ కోసమే ఎత్తుగడ అంటున్న రైతులు
### - ఆందోళన వద్దు మంత్రి నారాయణ

**సచివాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో తమప్లాట్లకు ధరలకు రెక్కలు వచ్చిన ఆనందంలో ఉన్న రైతుల ఆశలపై నీళ్ల పోసినట్లు అయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.రాజధాని అవసరం కోసం ఇంకా 44వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందనిరాష్ట్ర పురపాలక శాఖమంత్రి నారాయణ సూచనప్రాయంగా వెల్లడించారు .దాదాపు అవసరమైన వేల ఎకరాలను చుట్టుపక్కల 4మండలాల్లో సేకరించే అవకాశం ఉందని మంత్రి వివరించారు.100ఏళ్ల ముందు చూపుతో ముఖ్యమం త్రి రాజధాని అవసరాలకు ఉపయోగపడేలా అలోచనలు చేశారన్నారు.ఇందులో భాగంగానే ప్రపంచస్థాయి విమానాశ్రయం,రైల్వే జంక్షన్, పర్యాటక ప్రదేశాలు,క్రీడామైదానాలు నిర్మించే విధంగా ప్రణాళిక రూపొందించాలని భావిస్తున్నారు.ఇప్పటికే కొన్ని గ్రామాల రైతులు మాభూములు పూలింగ్‌కు ఇస్తామని ముందుకు వచ్చిన విషయం గతంలోజరిగింది,అయితే దాదాపు 60వేల కోట్లు నిధులు అమరావతి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది.గతంలో కూడా సీఆర్డిఏ కోర్ కాపిటల్ విషయంలో ప్రకటనలకు విరుద్దంగా నిర్ణయించారు.గత వారం రోజులుగా కొనుగోలు దారుల రాక గతంలో ఇచ్చిన అడ్వాన్స్ వదులుకొని మా రైతులకు కన్నీళ్ల పెట్టిస్తున్న పరిస్థితి ఏర్పడింది.ఇంత జరిగిన తర్వాత ఎలాంటి ఆందోళనప వద్దు అనిచెప్పండం ఎంటని ప్రశ్నిస్తున్నారు.కానీ రైతులకు అందిన సమాచారం ప్రకారం ఈ ప్రకటన విడుదల చేసిన అనంతరం పక్క మండలాల్లో తక్కువ ధరలకు భూములు వస్తున్న నేపద్యంలో కొనుగోలు దారులు భూములు కొంటున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా 8వేల ఎకరాలు ల్యాండ్ సిఆర్‌డిఏ కి ఉందని చెప్పారు.కానీ ఇప్పుడు కేవలం 2వేల ఎకరాలు మిగిలిందని మంత్రి ప్రకటించారు.ఈ నేపద్యంలో మంత్రి లంక గ్రామాల్లో పర్యటించడం కొన్ని అనుమానాలకు దారీ తీస్తుందన్నారు.33,000ఎకరాలు స్వీకరించిన భూమితోపాటు ప్రభుత్వ భూములు ఉన్నాయని ఆ వివరాలు తెలియజేయకపోడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఆ భూములను కేటాయించిన వివరాలు ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.రాజధానిలో భూముల ధరలు పడిపోవడం వెనక ప్రభుత్వం లోని కొందరి హస్తం కూడా ఉందని విమర్శలు రైతుల నుంచి వినిపిస్తుంది

## భూమనను గృహనిర్భంధం చేయలేదు

### - తిరుపతి ఎస్పీ

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** గోశాలలోగోవుల మృతిపై రాజకీయపార్టీల నేతలు సవాళ్ళు ప్రతిసవాళ్ళు నేపధ్యంలో వైసిపి నేత,మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేయలేదని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు వివరణ ఇచ్చారు. ఆయన్ను పోలీసులు గృహనిర్బంధం చేశారనే వార్తలను ఖండించారు. టిటిడి గోశాలకు వెళ్ళడానికి భూమనకు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే రెండు పార్టీల నేతలు ఒకేసమయంలో వెళ్లకూడదని, వ్యక్తిగత భద్రతా సిబ్బందితో మాత్రమే వెళ్ళవచ్చని సూచించామని ఎస్పీ తెలిపారు.

# అధికార బలంతో కాంగ్రెస్‌ను అణచివేయాలని చూస్తే ప్రతిఘటిస్తాం

### - సోనియా,రాహుల్‌పై అక్రమకేసులు ఎత్తివేయాలి
### - తిరుపతిలో కాంగ్రెస్ నేతల నిరసన

**తిరుపతి, ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలో అధికారంలో ఉన్నామని, ఇకపై తామే ఉంటామని బరితెగింపుతో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని చూస్తే ప్రతిఘటన తప్పదని తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయనాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై చార్జిషీట్లు నమోదు



చేయడాన్ని తిరుపతి కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపారు. బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తిరుపతినగర అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు మాట్లాడుతూ బిజెపి అధికార బలంతో రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కి ఇష్టానుసారం వ్యవహరిస్తోందాన్నరు. అప్రజాస్వామికంగా మోడి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఓ కేసులో లింకుపెట్టి పార్టీ గుర్తింపును రద్దుచేయాలని కుట్రచేయడం బిజెపి నేతల అసలు రంగు బట్టబయలు అవుతుందన్నారు.

## అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసులకు అవార్డులు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** నేర శోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన పోలీసులకు డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఎబిసిడి అవార్డులను అందజేశారు. ఆ మేరకు డీజీపీ కార్యాలయం నేడు సమాచార పత్రాన్ని విడుదల చేసింది.పశ్చిమ గోదావరి జిల్లా ఎస్‌పి అద్నాన్ నయూమ్‌ఆస్మి నేతృత్వంలోని టీమ్ హత్య కేసును అత్యంత సమర్థవంతంగా శోధించినందుకు ప్రథమ బహుమతిని, శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రత్న నేతృత్వంలోని టీమ్‌కు శిశువు హత్యకు సంబంధించి 26 ఏళ్ల పాత కేసును చేధించినందుకు ద్వితీయ బహుమతికి ఎంపిక చేశారు. విజయనగరం జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ నేతృత్వంలోని టీమ్‌కు సైబర్ క్రైమ్ (డిజిటల్ అరెస్ట్) కేసును చాకచక్యంగా చేధించినందుకు తృతీయ బహుమతిని గుంటూరు జిల్లా ఎస్‌పి ఎస్ సతీష్‌కుమార్ నేతృత్వంలోని టీమ్‌కు చేబ్రోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలిక హత్య కేసును చాకచక్యంగా చేధించినందుకు కూడా తృతీయ బహుమతిపి అందజేశారు. సకాలంలో నిందితులను అరెస్ట్ చేసినందుకు పోలీస్ అధికారులను డిజిపి అభినందించారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులో కౌంటర్‌వేయాలని హైకోర్టు ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల అనుమానస్పద మృతి పట్ల దాఖలైన కేసులో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులిచ్చింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్యకార్యదర్శి, డిజిపి, సిట్ డిఎస్‌పి, సిబిఐలకు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి ఘటనపై అనుమానాలు ఉన్నాయని, సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కెఏ పాల్ వేసిన పిల్, ఇదే తరహాలో రాజమండ్రికి చెందిన దాడి నాగేశ్వరరావు మరో పిల్‌ను కలిపి బెంచ్ విచారించింది. పోస్టుమార్టం నివేదికతోపాటు సిసిటివి ఫుటేజ్, ఇతర సాక్ష్యాలన్నింటినీ భద్రపరిచేలా పోలీసులకు ఉత్తర్వులివ్వాలని పాల్ కోరారు. రోడ్డు ప్రమాదంలో మరణించినట్లుగా తప్పుగా చెబుతున్నారని, తప్పుడు వీడియోలతో మృతిపై సందేహాలు రేకెత్తేలా చేశారని, ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశాలివ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్ ప్రణతి వాదిస్తూ, ప్రవీణ్ మద్యం తాగి బైక్ నడిపి ప్రమాదానికి గురై మరణించారని చెప్పారు. కౌంటర్ వేస్తామని చెప్పడంతో విచారణ వాయిదా పడింది.

# డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలి

### - తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడి సేవలపై ప్రకటనలు ఇవ్వాలి
### - టిటిడికి అసెంబ్లీ అంచనాల కమిటీ సూచన



**తిరుమల,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నవతరానికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వైభవాన్ని తెలియజేసేలా డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలని ఏపి అసెంబ్లీ అంచనాల కమిటీ సూచించింది. తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడిసేవలపై ప్రకటనలు ఇవ్వాలని,టిటిడి వసతి గృహాల్లో అన్ని చోట్ల శ్రీవేంకటేశ్వరస్వామి ,పద్మావతి అమ్మవారి చిత్రపటాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టిటిడి సేవలను కమిటీ సభ్యులు అభినందిస్తూ పలు అంశాలపై సూచనలు చేశారు. గురవారం ఉదయం అసెంబ్లీ అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుల్ల జోగేశ్వరరావు, సభ్యులు భూమా అఖిలప్రియ, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, డాక్టర్ వాల్మీకి పార్థసారధి, పాశం సునీల్‌కుమార్, వరుదు కళ్యాణి, పెన్మమ్మత్స వరాహా వెంకట సూర్యనారాయణరాజు, ఏలూరు సాంబశివరావు, టిటిడి ఇఒ శ్యామలరావు, .జెఇఒ వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణతో కలసి కమిటీ సమావేశమైంది. శ్రీవారి భక్తులకు అందిస్తున్న సేవలపై అంచనాల కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో భక్తులకు అందిస్తున్న సేవలకు, ప్రస్తుతం సేవలకు సేవలలో చాలా మార్పు కనిపిస్తోందని అన్నారు. శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా సేవలందించి స్వామివారి అనుగ్రహానికి పాత్రులూకావాలని కోరారు. గురువారం ఉదయం ఈ కమిటీ ఆలయంలోనికి చేరుకుని తొలుత శ్రీవారిని దర్శించుకున్నారు.

## గ్రామ కంఠాల సమస్య తొలగించ లేదు: కన్నెధార శివశంకర్

**సచివాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త : ఇప్పటికీ** గతంలో రైతులు భూ సమీకరణ ద్వారా ఇచ్చిన భూములకు సంబంధించి గ్రామకంఠాల సమస్య తొలగించలేదని పెదపరిమి రైతు కె.శివశంకర్ తెలిపారు.కొందరి రైతులకు ప్లాట్లు ఎండోమెంట్స్ ల్యాండ్లను చెరువుల్లోనూ రెవెన్యూ డొంకలు రోడ్లలోనూ కేటాయించారని వారికి న్యాయం చేయకుండానే పదేళ్ళు గడిచిందని విమరి ్శంచారు.పక్క గ్రామాల రైతులు గత ఐదేళ్ళుగా భూములిచ్చి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో చూశామని తెలిపారు.ప్రభుత్వం భూములు సేకరించే అంత ఉత్సా హం వారి సమస్యలు పరిష్కరించే విషయంలో చిత్తశుద్దిలేదని అర్థమైందన్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే తిరిగి ఇబ్బందులు వస్తాయని రైతన్నలకు తెలిసిందని ఇలాంటి సందర్భాల్లో భూములిచ్చే విషయంలో మేము సిద్దంగా లేమని తెలిపారు.

# మంత్రి నారా లోకేష్‌పై ట్విట్టర్‌లో పోస్టు

### - చిత్తూరులో కృష్ణవేణిపై కేసు నమోదు

**చిత్తూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై ఎక్స్(ట్విట్టర్) వేదికగా అనుచిత వాఖ్యలు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కృష్ణవేణిపై చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్త కృష్ణవేణి ఎక్స్(ట్విట్లర్) వేదికగా బుధవారం అనుచిత వాఖ్యలు చేశారు. అలాగే మంత్రి నారా లోకేష్ ఫోటోలను మార్ఫింగ్ చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్గించే విధంగా ఎక్స్(ట్విట్టర్)లో పోస్టు పెట్టారు. ఈ విషయంపై చిత్తూరు నగరంలో నివాసం వుంటున్న తెలుగుదేశం కార్యకర్త, మంత్రి నారా లోకేష్ అభిమాని శ్రీనివాసబాబు తమ అభిమాన నేత, మంత్రి నారాలోకేష్‌పై ఒక పార్టీకి చెందిన మహిళ సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ అసభ్యకర మార్ఫింగ్ ఫోటోలు పెట్టి మంత్రి నారా లోకేష్‌ను అప్రతిష్టపాలు చేసిందని బుధవారం వన్‌టౌన్ ఇన్స్ పెక్టర్ మహేశ్వర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు ఇన్స్ పెక్టర్ మహేశ్వర్ కృష్ణవేణిపై సిఆర్‌నెం.48/2025 అండర్ సెక్షన్ 196(1), 353(2), 352, 336(3), 336(4), బిఎన్ఎస్, 66-ఇటిఎ-2000-2008 కింద కేసు నమోదు చేశారు. ఇప్పటికే కృష్ణవేణిని పోలీసులు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అరెస్టు చేసి ఆంధ్రకు తీసుకువచ్చి పలు పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులపై విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం కొత్తగా చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో కృష్ణవేణిని చిత్తూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరచే అవకాశాలు వున్నాయి.

# మృతదేహం డోర్ డెలివరీ కేసులో ప్రత్యేక న్యాయవాదిగా ముప్పాళ్ల సుబ్బారావు

**విజయవాడ ఏప్రిల్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య,అనంతరం అతని మృతదేహాన్ని డోర్‌డెలివరీ చేసిన కేసులో ఏపీ ప్రభుత్వం ప్రత్యేక న్యాయవాదిని ఏర్పాటు చేసింది..ముప్పాళ్ల సుబ్బారావును ప్రత్యేక న్యాయవాదిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు ప్రత్యేక న్యాయవాది సహకరిస్తారు. తన వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న కాకినాడకు చెందిన వీధి సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన ఎంఎల్‌సీ అనంతబాబు హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసినట్లు అభియోగాలున్నాయి. ఈ కేసు అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది. అప్పటి ప్రభుత్వం వ్యవహరించిన తీరు పోలీసుల దర్యాప్తుపై ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ న్యాయవాది హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పాళ్ల సుబ్బారావు తీవ్ర పోరాటం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసును ప్రత్యేకంగా



పరిగణించింది. ఈ నేపథ్యంలో గతంలో ఇదే కేసుపై న్యాయపోరాటం చేసిన ముప్పాళ్ల సుబ్బారావును ప్రత్యేక న్యాయవాదిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## లిక్కరు స్కాంలో ఎంపి మిధున్‌రెడ్డి విచారణను రికార్డు చేసే అంశాన్ని పరిశీలించాలి: హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం వ్యవహారంలో ఏపీ సిట్ జారీ చేసిన నోటీసులపై ఎంపీ మిథున్ రెడ్డి హైకోర్టునుఆశ్రయించారు. మద్యం కుంభకోణంలో ఈ నెల18న విచారణకు రావాల్సి ందిగా మిథున్ రెడ్డికి ఏపీ సిట్ నోటీసులు ఇచ్చింది. విచారణ సందర్భంగా న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చింది.విచారణను రికార్డు చేసే అంశాన్ని పరిశీలించాలని సీఐడీకి హైకోర్టు ఆదేశించింది.లిక్కర్ స్కాంలో రేపు ఉదయం 11 గంటలకు మిథున్ రెడ్డి సిట్ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో విచారణకు రావాల్సి ందిగా మిథున్ రెడ్డికి ఏపీ సిట్ నోటీసులు జారీ చేసింది. రేపు ఉదయం విజయవాడలోని సీపీ కార్యాలయంలోని ఏపీ సిట్ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని, దీనికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర సమాచారం తమకు అందించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**కార్పొరేషన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** కడప రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కడప నకాష్ వీధికి చెందిన సోను(23) జులాయి గా తిరిగేవాడు. ఇతనిపై గతంలో రెండు గంజాయి కేసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిన్న పోలీసులు గంజాయి కేసులో సోను అదుపులోకి తీసుకొని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఉంచారు. రాత్రి ఉన్నఫలంగా సోనుకు కడుపు నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడికి రాగానే మృతి చెందాడు. కానీ సోను పోలీస్ స్టేషన్ లోని బాత్రూంలో తన చొక్కాతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. కానీ పోలీసులు ఆ విషయాన్ని ధ్రువీకరించలేదు. మృతుడి తల్లి మాత్రం తన కుమారుడు కడుపు నొప్పితోనే చనిపోయాడని మీడియాకు వెల్లడించారు.

# సిట్ దర్యాప్తుతో బట్టబయలు కానున్న వైఎస్ఆర్సీ బండారం

### -ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకే టిటిడి గోశాల ఆవుల మరణం అంటూ డ్రామాలు
### -ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తాము చేసిన తప్పుల కర్మ వెంటాడుతుందని, వారు అధికారంలో ఉండగా చేసిన అవినీతి, అవకతవకల బండారం సిట్ దర్యాప్తుతో బట్టబయలవుతుందనే భయంతో ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు టిటిడి గోశాలలో ఆవులు కూటమి ప్రభుత్వ నిర్లక్ష ్యం కారణంగా మరణించినట్లు భూమన అసత్య ప్రచారాలు చేయటం మొదలు పెట్టారని, దీని వెనుక వైఎస్ జగన్మోహనరెడ్డి కుట్ర ఉందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ శరపరంపరగా ధ్వజమెత్తారు. రఘురామ్ గురువారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్‌రెడ్డి చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణ చెప్పాల్సి ందిపోయి, అసత్యాలు ప్రచారం చేస్తూ రాజకీయంగా పబ్బం గడుపుకోవాలని యుక్తులు పన్నుతున్నారని, కూటమి ప్రభుత్వంలో ఇలాంటి చౌకబారు ఎత్తులు చెల్లనేరవని అన్నారు. భూమన కరుణాకరరెడ్డికి దేవుడి మీద నమ్మకం లేదని, ఇలాంటి వ్యక్తిని జగన్‌రెడ్డి టిటిడి ఛైర్మన్ చేయటం వలన అక్కడ మాఫియా తరహాలో దేవుడి సొమ్ము దోపిడీ జరిగిందని ఆరోపించారు. టిటిడిలో 35 మంది బోర్డు సభ్యులను జగన్



నియమిస్తే హైకోర్టు కొట్టివేసిన విషయం గుర్తుచేసుకోవాలన్నారు. ఇంట్లో బైబుల్ చదువుతానంటూ తాను క్రిష్టియానిటీ అనే విషయాన్ని తానే వెల్లడించి, ఆలయ ప్రతిష్టను భంగ పర్చేందుకు కనీసం డిక్లరేషన్ కూడా ఇవ్వకుండా తిరుమలకు వచ్చి భక్తి నటించిన విషయం ప్రజలంతా గమనించారన్నారు. తిరుమలలో నెయ్యి కొనుగోళ్ళలో అవినీతి, ప్రసాదాల కల్తీ, గోశాల ఆవులకు కాలం చెల్లిన మందులు వాడటం, హరినాథరెడ్డి విజిలెన్స్ వారిని గోశాలకు రానివ్వకుండా అడ్డుకోవటం వంటి దుర్మార్గాల గురించి అందరికీ తెలిసిపోయిందన్నారు. తిరుమల శ్రీవారి పట్ల అనుచితంగా,
అవినీతిగా, అక్రమంగా ప్రవర్తించేవారికి ఎలాంటి దుర్గతి పడుతుందో చరిత్ర చెబుతోందని హెచ్చరించారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, గింజుపల్లి రమేష్, తాళ్ళూరి వెంకటేశ్వర్లు,
అమ్మనబోయిన రాణి, సంకా వెంకట్రావు, సంకా భాస్కర్, ఇన్నమూరి రాజు, షేక్ అన్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా పేద పిల్లల ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర విద్యాశాఖ

**విజయవాడ,ఏప్రిల్17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో పేద పిల్లల ప్రవేశాలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది.ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2025- 26 విద్యాసంవత్స రంలో ఒకటో తరగతి ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తులు ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నాయని సమగ్రశిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల పిల్లలకు రాష్ట్రంలో వారి నివాస సమీప ప్రాంతంలో అన్ని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

## ల్యాండ్ బ్యాంక్‌కోసం ఇదో ఎత్తుగడ

**సచివాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** అమరావతిలో మౌలికవసతులు కల్పించి రైతుల ప్లాట్లు అబివృద్ధి చేసి తర్వాత ప్రభుత్వం ఆలోచించి ముందుకు వెళ్లాలని బిజెపి నాయకులు మార్తా రవి అన్నారు.రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ప్రకటనలతో రైతులు గందరగోళంలో ఉన్నారన్నారు. ఇప్పటికే మూడు మండలాల పరిధిలో 33,000వేల ఎకరాలు భూ సమీకరణ ద్వారా తీసుకొని పది సంవత్స రాలు గడిచిందని ఇంతవరకు ప్లాట్లో అభివృద్ధి గానీ మౌలిక వసతులు గానీ కల్పించలేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈక్రమంలో మళ్ళీ 40,000వేల ఎకరాలు భూ సమీకరణ లేదా భూ సేకరణ ద్వారా సేకరించే ఆలోచన చేస్తామనటం సమంజసం కాదన్నారు.

# లోయలో పడి దగ్ధమైన కారు - ఇద్దరికి గాయాలు

**సంగం ( నెల్లూరు), ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** సంగం - కోరిమెర్ల రహదారిలో మలువు వద్ద కారు అదుపు తప్పి లోయలపడి మంటలు చెలరేగాయి.
కలిగిరి నుండి నెల్లూరు వెళుతున్న అదుపుతప్పి మలువు వద్ద కల్వర్టును ఢీకొని లోయలో పడి పోయింది. కారులో నలుగురు వ్యక్తులు ఉన్నారు.



కారులో మంటలు చెలరేగాయి. సమీపంలో ఉన్న కొందరు కారులో ఉన్న వారిని బయటకు తీశారు. ఇద్దరు వ్యక్తులకు మాత్రం తీవ్రగాయాలు అయ్యాయి.
వారిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయాలైన వారు నెల్లూరుకి చెందిన క్రాంతికుమార్,అజయ్,జష్వంత్ రేవంత్‌గా గుర్తించారు.సంఘటనా స్థలాన్ని సిఐ వేమారెడ్డి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ కీర్తి ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ తాడి మహేంద్ర, తండ్రి: వెంకట పూర్ణ చంద్ర స్వరాజ్యం, డి.నెం.4-10, ఏలూరుపాడు గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమగోదావరి జిల్లా - 534236. హామీదారు: శ్రీమతి తాడి సుగుణ, భర్త: వెంకట పూర్ణ చంద్ర స్వరాజ్యం, డి.నెం.4-10, ఏలూరుపాడు గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమగోదావరి జిల్లా - 534236.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.04-10-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.04-10-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.40,67,960/- (అక్షరాల నలభై లక్షల అరవై ఏడు వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మాత్రమే) + తేది.05.10.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.05.12.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 08-12-2022న (సాక్షి : పశ్చిమగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.04-10-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు
శ్రీమతి తాడి సుగుణ, భర్త: వెంకట పూర్ణ చంద్ర స్వరాజ్యం గారికి చెందిన ఆస్తి: 1వ ఐటమ్: పశ్చిమగోదావరి జిల్లా, కాళ్ళ మండలం, ఏలూరుపాడు గ్రామం, సర్వే నెం.110/4, డోర్ నెం.6-2 లోని 859.1 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు : హక్కుదారుల స్థలం, పడమర : హక్కుదారుల స్థలం, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : హక్కుదారుల స్థలం.
ఈ హద్దులలోని విస్తీర్ణం 859.1 చ॥గ॥లు.,
2వ ఐటమ్: పశ్చిమగోదావరి జిల్లా, కాళ్ళ మండలం, ఏలూరుపాడు గ్రామం, సర్వే నెం. 110/4, డోర్ నెం.5-107 లోని 580.8 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు : తాడి సత్యనారాయణ మూర్తి గారి స్థలం, పడమర : రాజా వీధి, ఉత్తరం : గూడపాటి గంగాజలం గారి స్థలం, దక్షిణం : మంతెన వెంకట సుబ్బరాజు & ఇతరుల స్థలం.
ఈ హద్దులలోని విస్తీర్ణం 580.8 చ॥గ॥లు.,
3వ ఐటమ్: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, గునుపూడి గ్రామం, సర్వే నెం.219/5, డోర్ నెం.92-20 లోని 274 చ॥గ॥లు విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.147 యొక్క స్థలం - 33.00 అ॥లు, పడమర : లే అవుట్ రోడ్డు - 33.00 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.139 యొక్క స్థలం - 74.6 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.141 యొక్క స్థలం - 75.00 అ॥లు.,
ఈ హద్దులలోని విస్తీర్ణం 274 చ॥గ॥లు.,
తేది: 15-04-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వార్త

రథం ఒకే చక్రంతో ఎలా నడవలేదో అలాగే కేవలం అదృష్టంతోనే పనులు నెరవేరవు. అదృష్టం, మానవ ప్రయత్నం ఈ రెండూ కార్యసాధన అనే రథానికి రెండు చక్రాలు.

న-డబ్ల్యు ఎమర్సన్

# కాగితాల్లోనే గిరిజన సంక్షేమం!

గిరిజన సంక్షేమం,అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని, వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నామని,ఒకపక్క నేతలు గొప్ప చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిజన పుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి కడుపునిండా తిండిలేక పౌష్టికాహారం లోపించి అనేక మంది గిరిపుత్రులు అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాది మంది మన్యం బాలలు రేచీకటి, గ్లాకోమా, కేటరాక్ట్, విటమిన్ ఏ లోపంతో అంధులుగా మారడమేకాక అనేక రోగాలబారిన పడుతున్నట్లు తెలుస్తున్నది. అన్నిరోగాల మాట అటుంచి సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయిఅంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరి స్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. స్వాతంత్ర్యం వచ్చిఏడున్నర దశాబ్దాలు దాటినా ఇంకా అవిద్య, అజ్ఞానం, మూఢత్వం దారిద్ర్యం ప్రకృతితోపాటు తోటిమానవుడు చేస్తున్న దోపిడీలకు గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారి దరికి చేరడం లేదనేది కాదనలేని వాస్తవం.వారికోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు (ఐటిడిఏ) చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ దేశంలో వేలాది గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి.బస్సు ఎక్కని వారేకాదు కనీసం ఈనాటి వరకు బస్సు ను చూడనివారెందరో ఉన్నారు. ఈ మధ్య ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన గ్రామాలకు రోడ్లు వేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వయంగా ఆయా గిరిజన ప్రాంతాల్లో తిరుగుతూ వారి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తూ అదే సమయంలో అన్నింటికంటే ముఖ్యంగా రోడ్లు వేయించే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఇప్పటికీ వేలాదిగిరిజన గ్రామాల్లో కనీస ఆరోగ్యవసతి అటుంచి అది పొందేందుకు మైళ్ల దూరం కాలినడ కన పోవాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఉన్నాయి. గర్భిణీ స్త్రీలను, ప్రాణాపాయంలో ఉన్న రోగులను డోలె కట్టి కిలోమీటర్ల కొద్దీ మోసుకుపోవాల్సిన దురదృష్టపు పరిస్థితుల్లో గిరిజన గ్రామాలు కొట్టుమిట్టాడుతున్నాయి. వైద్యంవిషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. ఎండాకాలంలో నీరులేక ఎక్కడో చెలమల నుండో లేక రాళ్లమధ్యలో ఆగిఉన్న నీటిపైనే వారు ఆధారపడాల్సి వస్తున్నది. అందుకోసం మైళ్లకొద్దీ నడవాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయి. ఇక ఈ ఎండాకాలం పోయి వర్షాకాలం ఆరంభమయ్యే సమయంలో పాతనీరు, కొత్త నీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల మలేరియా, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ లాంటి వ్యాధులు విజృంభించడం, వందలాది మంది అసువులు బాయడం యేటా సర్వసాధారణమైపోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా గిరిజన సంక్షేమం గూర్చి చెప్తున్న మాటలకు, ఆచరణలో చేస్తున్న దానికి పొంతన లేకుండాపోతున్నది. ఇతర విషయాలు ఎలా ఉన్నా గిరిజనుల విషయంలో ప్రధానంగా రహదారి వైద్యం, విద్య విషయంలో నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి కేటాయించిన నిధులు వారి సంక్షేమానికే అందేలా చూడడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. కోట్లాది రూపాయలు ఇతర ప్రాంతాల కార్యక్రమాలకు మరలించే కార్యక్రమం నిరాటంకంగా జరిగింది. దీనిని గుర్తించిన ఆనాటి పాలకులు 1970లో సాంఘిక సంక్షేమ శాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటుచేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీంరావు తొలి గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో బాధ్యతలు స్వీకరించారు. అప్పటి వరకు ఎంతో కాలంగా మూలనపడి ఉన్న హేమండర్ఫ్ నివేదికలోని సిఫారసును అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏల ఏర్పాట్లకు నాంది పలికింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటిడిఏల ద్వారా ఆనాటి నుంచి వందలాది కోట్లు ఖర్చు పెడుతూనే ఉన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. భవనాలను నిర్మిస్తున్నారు. కానీ డాక్టర్లను కింది స్థాయి ఉద్యోగులను నియమిస్తున్నా వారిని అక్కడికి పంపి గిరిజనులకు అందుబాటులో ఉంచడంలో సఫలీకృతం కాలేక పోతున్నారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో గిరిజనులకు ప్రభుత్వ వైద్యశాలలపై నమ్మకాలు సన్నగిల్లిపోతున్నాయి. సరఫరా అవుతున్న మందుల్లో కూడా నాసిరకం ఉండడంతో రోగాలు తగ్గక విశ్వాసంసన్నగిల్లి గిరిజనులు నాటు వైద్యం వైపు మొగ్గుచూపుతున్నారు. ఇప్పటికీ పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకోవడమేకాక అసువులు బాస్తున్న గిరిజనులు ఎందరో ఉన్నారు. సోకింది ఏ జబ్బో తెలియక నాటు వైద్యుల మందులతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఈ వచ్చీరాని వైద్యం తీవ్రప్రభావం చూపుతున్నది. ఓట్లకోసం ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు, ప్రతివ్యూహాలు వేయడం మాని త్రికరణశుద్ధిగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ప్రధానంగా విద్య, వైద్యం, రోడ్లువంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

మిక్కిలి ధనంగానీ, గొప్ప విద్య గానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.



అరిస్టాటిల్

శత్రువుల నుంచి కాపాడుకోవాలంటే వాళ్లని మిత్రులుగా మార్చుకోవడమే ఉత్తమమైన మార్గం.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## గాయాలే తెలియని వైద్యులు ఉంటారా?

ఒక కేసు విచారణలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ గాయాలు ఎలా ఉంటాయో తనకు తెలియదని చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది! గాయాలు ఎలాఉంటాయో తెలియకుండానే వైద్యురాలిగా ఎలా పట్టాపొందారు? ఎలా వైద్య సేవలు అందించారు? అసలు తెలియనప్పుడు అసలు గాయాలే లేవని సర్టిఫికెట్ ఎలాఇచ్చారు? తెలియకుండానే సంతకంపెట్టి ఎవరో సంతకం పెట్టమంటే పెట్టానుఅంటే చట్టం అంగీకరించదు కదా? అసలు ఆవిడ వైద్యురాలిగా కొనసాగడానికి అర్హత లేదని ఆవిడ చెప్పిన సమాధానాలు ధృవీకరిస్తున్నాయి. ఆవిడను వెంటనే ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగించడమే కాకుండా వైద్యురాలిగా ఆవిడకు ఇచ్చిన పట్టా రద్దు చేయాలి! ఆవిడ ఇప్పటివరకు పొందిన వేతనం మొత్తం ప్రభుత్వం తిరిగి రాబట్టాలి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## నిపుణుల కమిటీ అవసరం

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఏర్పడింది అనడం కంటె రాష్ట్రప్రభుత్వమే ఇలాంటిపరిస్థితిని సృష్టించింది అని చెప్పడమే సమంజసంగా ఉంటుంది. పదవీ విరమణ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ బెనిఫిట్స్ ఇవ్వటం సంప్రదాయం. సిఎం రాష్ట్రం దివాలా తీసింది అన్నరీతిలో మాట్లాడుతూ ప్రభుత్వ ఖజానా నిల్ అని చెప్తున్నారు. ఆదాయ మంతా గతప్రభుత్వం చేసిన అప్పులకువడ్డీలు చెల్లించడానికే పోతోందని చెప్తున్నారు. రాష్ట్ర ఖజానా నిల్ అయితే ఉచిత పథకాలకు డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయి.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

## రైళ్ల సంఖ్యను పెంచాలి

విజయవాడ నుంచి గుంతకల్లు మార్గంలో పగటిపూట చాలా తక్కువసంఖ్యలో రైళ్లునడుస్తున్నాయి. ఈ మార్గంలో ఎక్కువ రైళ్ల నడపవలసిన అవసరం ఉంది. చాలా మంది తరచు తమ పనుల నిమిత్తం విజయవాడకు వెళుతూ ఉంటారు. కావున అధికరైళ్లు ఈమార్గంలో నడపాలి. అలాగే పగటిపూట విజయవాడ నుంచి గుంతకల్లుకు ఎక్కువ సంఖ్య రైళ్లు నడుపుటకు చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## లీవ్‌యాప్‌లో లోపాలు సరిచేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖ ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు కొరకు లెర్నింగ్ ఎక్సెలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) పేరుతో కొత్తయాప్‌ను తీసుకొచ్చింది. గతప్రభుత్వం ఉపాధ్యాయులకు అనేక యాప్స్ ఇవ్వడం దానితో పెరిగిన పనిఒత్తిడిని తగ్గించాలని ఉపాధ్యాయ సంఘాలు అనేక సార్లు ప్రభుత్వానికి విన్నవించగా ప్రస్తుత ప్రభుత్వం అన్నీ యాప్స్ ఒకే దానిలో పనిచేసేలా చేస్తామని కొత్తగా లీవ్‌యాప్‌ను తీసుకొచ్చింది. అయితే ఎలాంటి మార్పులు చేయకుండా ఒకే యాప్‌లో అనేక రకాల యాపులు పెట్టినందున ఉపాధ్యాయులపై ఉన్న పని ఒత్తిడిఏమాత్రం తగ్గలేదు. ఉపాధ్యాయులు తమపై ఉన్న యాప్ల భారం తగ్గించమని కోరుతుంటే, ఉన్న యాప్లను ఒకే యాప్‌లో ఉంచి పెద్ద మార్పు చేశామని ప్రభుత్వం చెప్పడం ఎంత వరకు సబబు. లేటెస్ట్ వర్షన్ ఫోన్స్ లో లీవ్‌యాప్ పనిచేయడం లేదని చెబుతున్నారు. కాబట్టి ప్రభుత్వం లీవ్ యాప్‌లో లోపాలు సవరించాలి. యాప్ అన్నీ మొబైల్స్‌లో పని చేసేలా చూడాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ఉపాధి హామీని కొనసాగించాలి

ఉపాధి హామీ పథకంలో భూమిఅభివృద్ధి కార్యక్రమాన్ని కొనసాగించాలి. ఈపనిని కొనసాగించడంవల్ల ఎక్కువ మందికి ఉపాధి హామీ పని దొరికే అవకాశం ఉంది. అంత మాత్రమే కాదు నిరూపయోగమైన భూమి సాగుయోగ్యముగా తయారు అవుతాయి. సాగు యోగ్యంగా తయారు అయిన తరువాత రైతులు భూమి లో పంటలు వేసుకుంటారు అటు తరవాత కూలీలకు కూడా పని దొరుకుతుంది. ఇంత బృహత్తరమైన పనిని చేయగలిగే పనుల జాబితా నుండి తీసివేయడం దుర్మార్గం.

-భారత అవినాష్, జనగామ

## ధారావాహికలను సెన్సార్ చేయాలి

ప్రస్తుతం టీ.వీల్లో అన్నిఛానల్స్‌లో ప్రసారమయ్యే ధారావాహికలలో ఎక్కువగా ఇతరులకు హాని కలిగించడం, వివాహేతర సంబంధాలు, తనకు కావాల్సింది దక్కించుకునేందుకు ఏమైనా చేయడం లాంటివి చూపిస్తున్నారు. కొన్నిసందర్భాల్లో హద్దులు మీరి అసభ్యకర దృశ్యాలు, అసభ్యకర దుస్తులు ధరిస్తున్న దృశ్యాలు ఎక్కువగా నేటియువతరంపై ప్రభావం పడవచ్చు. సినిమాలు మాదిరిగానే సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ పొందిన తర్వాతే టీ.వీల్లో ధారావాహికలు ప్రసార్జయ్యేలా చర్యలు తీసుకోవాలి.

- డి. వెంకటరెడ్డి, బెంగుళూరు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సుప్రీం తీర్పు గవర్నర్లకు మార్గదర్శకం!

***ఈ జడ్జిమెంట్‌తో తమిళనాడు ప్రభుత్వానికి 12 మంది వైస్‌ఛాన్సలర్స్‌ను నియమించే అవకాశం కలిగింది. త్వరితగతిన ఆ బాధ్యత న్యాయ సమ్మతంగా పక్షపాతరహితంగా నిర్వహించినప్పుడే ప్రభుత్వానికి కష్టానికి తగ్గ ఫలితం దక్కినట్లవుతుంది. టాలెంట్‌తోపాటు అవినీతికి పాల్పడని విద్యాదక్షులకే ఈ పదవులు దక్కుతే అందరూ సంతోషిస్తారు. అయితే గవర్నర్ పదవిని శోభయామానంగా, గౌరవప్రదంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆ పదవికి నియమించబడ్డ వ్యక్తికే ఉంటుంది. గవర్నర్ హితుడిగా, స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా రాష్ట్రప్రభుత్వానికి ఉన్నప్పుడే ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ పదవికి నిజమైన స్థానం లభిస్తుంది. సుప్రీంకోర్టు తీర్పుపైన మారెలాంటి నిర్ణయం వచ్చినా ఈ మూలసూత్రాన్ని ఏ గవర్నర్ విస్మరించకూడనిదిగా ఈ తీర్పు నిలిచిపోతుందని విశ్వసించడటంలో తప్పులేదు.***



రావులపాటి సీతారాంరావు

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి రాష్ట్రాలలో అధికారం లేనట్లయితే గవర్నర్ల పాత్ర ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రభుత్వాలకు ఇబ్బందికరంగా మారుతున్నది. చట్టసభలలో ఆమోదించిన బిల్లులు, ఒకసారి గవర్నర్ తిప్పి పంపినా మళ్లీ ఆమోదింప చేసి పంపిన తర్వాత కూడా గవర్నర్ ఆఫీసులోనే ఉంచుకొని రాష్ట్రపతికి పంపటం సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. తమిళనాడు గవర్నర్ ఆర్.యన్. రవి విషయంలో ఈ సందర్భంగా సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వల్ల సెంటర్- సేట్ సంబంధాల మీద ప్రభావం ఎక్కువగానే ఉంటుందని భావించక తప్పదు. ఫెడరల్ వ్యవస్థ మీద గణనీయమైన ఒత్తిడి ఫలితంగా సుప్రీం తీర్పు ఆ వ్యవస్థ సిద్ధాంతాలను కూడా ఈ తీర్పులో ఉటంకించక తప్పలేదు. సుప్రీం జడ్జిమెంటుపై కేంద్రం అప్పీలు కూడా చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పులో మూడు నెలల్లో ఆ బిల్లులను గవర్నర్ ఆమోదంతో తిరిగి రాకపోతే, అవి ఆమోదం పొందినట్లే అని స్పష్టంగా తేల్చిచెప్పింది. ఈ గడువును కేంద్రంలోని హోం శాఖ నిశితంగా పరిశీలిస్తున్నదని మీడియాలో వార్తలు వస్తున్నాయి. కేంద్రం ఏదోవిధంగా గవర్నర్ అధికారాలను కాపాడేందుకు చర్యలు చేపట్టబోతున్నదని కొందరు అధికారుల భోగట్టా! తీర్పులోని లోపాలను కేంద్రం లోతుగా అధ్యయనం చేస్తున్నది. అధికారులు ఒక అంశాన్ని పరిశీలనకు లేవనెత్తారు. రాష్ట్రపతి కానీ గవర్నర్ కానీ ఒక బిల్లుకు అనుమతి ఇవ్వకపోతే దాని గడువు ముగిసిపోయినట్లేనని విశ్లేషిస్తున్నారు. అయితే రాజ్యాంగంలోని 201లో ఈ నిర్దేశిత గడువు ప్రస్తావనలేదు. స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు రాగానే 10 బిల్లులకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి అసెంబ్లీ అధికారాలను చాటి చెప్పినట్లు విశ్లేషకులు న్యాయనిపుణులు భావిస్తున్నారు. కేరళ ప్రభుత్వం కూడా ఇలాంటి బిల్లులను చట్టాలుగా రూపొందింప చేసుకోవాలనే ప్రయత్నంలో ఉందని వార్తలు వెలువడుతున్నాయి. ఈ విషయం సమగ్రంగా పరిశీలించిన తర్వాత ఒకఅంశం ప్రముఖంగా అందరి దృష్టిలోకి వచ్చింది. రాష్ట్ర శాసనసభలు ఆమోదించే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోటానికి కాల పరిమితిని నిర్దిష్టంగా నిర్ధారించటం ఇదే మొదటిసారి. గవర్నర్లు బిల్లులను రాష్ట్రపతికి పంపే విషయంలో ఆర్టికల్ 201 తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరిస్తుంది. ఈ ఆర్టికల్ ఆ కాలపరిమితిని ప్రస్తావించలేదు. ఈ సందర్భంగా కేరళ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఒక చిత్రమైన వ్యాఖ్యను చేయడం గమనార్హం. జడ్జీల వద్ద పెండింగ్ కేసులకు జాప్యం ఉన్నట్లే గవర్నర్ల వద్ద కూడా జాప్యానికి కారణాలుంటాయని చెప్పారు. అదికూడా ఆలోచించాల్సిన విషయమే కదా అని న్యాయకోవిదులు భావిస్తున్నారు. అయితే జస్టిస్ జె.పి పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు ఒక విధంగా సెంటర్,స్టేట్ సంబంధాల విషయంలో స్పష్టత ఇచ్చినట్లయింది. ఫెడరల్ సూత్రాలు ప్రజాస్వామ్యాన్ని ఆచరించే దేశాలు విస్మరించకూడదన్న సూచన బలంగా వినిపించినట్లయింది. ఈ తీర్పుకు ఏవైనా అడ్డంకులు వచ్చి, తొలిగిపోతే పరిపాలనాపరంగా రాష్ట్రాలకు ముఖ్యంగా శాసనసభలు తీర్మానించిన బిల్లుల విషయాల్లో స్వతంత్రంగా వ్యవహరించే వెసులుబాటు





రాజ్యాంగం రాష్ట్రాలకు ఇచ్చిందన్న మూలసూత్రాన్ని తీర్పు బలపరిచినట్లయింది. గవర్నర్లు కూడా ఏ విధంగా వారి వారి రాజ్యాంగ విధులను నిర్వహించాల్సో తెలపటమే కాకుండా కొన్ని పరిమితులు అంతర్లీనంగా ఉన్నాయన్న రాజ్యాంగ సూత్రాన్ని నొక్కివక్కాణించినట్లయింది. బాధ్యతల నిర్వహణ పట్ల కూడా వారి స్పష్టతను ఎరుక పరిచిందని న్యాయనిపుణులు సంతోషపడుతున్నారు. గవర్నర్లకూ రాష్ట్రాలకూ, (ముఖ్యంగా కేంద్రంలో అధికారం లేకపోవటంతో) రాష్ట్రాలతో విభేదించి కేంద్ర ప్రభుత్వాన్ని అనుసరించి నడిచే గవర్నర్లకు వైస్‌ఛాన్సలర్ల ఎంపిక విషయం సమస్యల వలయంగా మారింది. వైస్ ఛాన్సలర్ల ఎంపిక నియామకాల అంశంలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర పరిమితంగా ఉందని నమ్మె గవర్నర్లు ముందు ముందు జాగ్రత్తగా వ్యవహరించక తప్పదేమో! గవర్నర్లు యూనివర్సిటీల ఛాన్సలర్స్‌గా వ్యవహరిస్తారు కాబట్టి ప్రతిసారీ ఈసమస్య ప్రభుత్వాలనూ గవర్నర్లను ఇబ్బంది పెట్టున్నది. ప్రభుత్వాలు ప్రజల చేతఎన్నుకోబడ్డవి. కేవలం టిట్యులర్ హెడ్‌గా ఉన్న గవర్నర్లకు ఈ అధికారం పూర్తిగా రాజ్యాంగం దఖలు చేయలేదనే వాదన రాష్ట్ర ప్రభుత్వాలది.సమస్యకు జవాబు దొరకక ఇరుపక్షలూ 'ఇగో'తో తలపడుతున్నాయి. ప్రజలకు జవాబు దొరకని ప్రశ్నగా మారిపోయింది. సుప్రీంకోర్టులో దీనికి సంబంధించిన బిల్లుల నిలుపుదలను తమిళనాడు ప్రభుత్వం ఛాలెంజి చేయడంతో ఈ తీర్పు రావటం గమనించదగ్గ విషయమయింది. తమిళనాడులో గవర్నరు బదులుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వైస్‌ఛాన్సలర్స్‌ను నియమించే అధికారాన్ని ఇచ్చే బిల్లును రియడాఫ్ట్ చేసిన తర్వాత కూడా గవర్నర్ రవి వీటిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నిర్ణయం కోసం పంపటం వల్ల ఈ లిటిగేషన్ సుప్రీంకోర్టు దాకా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వెళ్లాల్సివచ్చింది. సుప్రీంకోర్టు, రాష్ట్రపతి అంగీకరించినట్లుగానే భావించాలి అని తీర్పు చెప్పటం కేంద్రానికి, రాష్ట్ర గవర్నర్‌కు శరాఘాతంలా తగిలింది. ఈ తీగడొంకను కదిల్చింది. గవర్నరు ఈ విధంగా చేయడాన్ని సుప్రీంకోర్టు తీర్పులో తప్పుపట్టింది. సుప్రీం ఈ తీర్పులో వాడిన పదజాలం దాదాపు టిట్యులర్ హెడ్స్ పనితీరును జల్లెడ పట్టినట్లుగా ఉంది. రవి గవర్నర్‌గా రాజీనామా చేయతగ్గ తీర్పు ఇది. సహజ వాతావరణంలో పనిచేయడం అటు కేంద్రంలోని పెద్దలూ, రాష్ట్రాలలోని గవర్నర్లు రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడో వదిలిపెట్టారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మన దేశంలో ప్రభావితం చేసే విధంగా ప్రవేశం ఇవ్వలేదు కానీ ఈ తీర్పువల్ల ఆర్టిఫిషియల్ వాతావరణంలో కేవలం పదవిని ఆధారం చేసుకొని పాలన ప్రతి వ్యవస్థా చేస్తున్నదన్నది మాత్రం పూర్తిగా తేటతెల్లమయింది. కేంద్రం తనను గవర్నర్‌గా చేసింది కాబట్టి రవి డి.యం.కె ప్రభుత్వాన్ని ఇరుకులో పెట్టటానికే ఈ బిల్లుల తతంగం నడిపారని యన్.డి.ఏ కూటమి ప్రతి పనిని తప్పుపట్టే వారు అనుకుంటున్నా. సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాలతో కో ఆపరేటివ్ ఫెడరలిజం సూత్రాన్ని నమ్మేవారు ఏకీభవిస్తున్నారు. కేవలం గవర్నర్ రవిని మాత్రమే సుప్రీంకోర్టు తప్పుపట్టిందని అనుకోవడానికి వీలులేదు. ఇలాంటి బిల్లుల విషయంలో గవర్నర్లు ఏ విధంగా వ్యవహరించాలో సుప్రీంకోర్టు నిర్దేశించిందనే భావించాలి. స్క్రూటినీ పేరుతో రోజుల తరబడి బిల్లులను గవర్నర్లు ఉంచుకోవటం తగదని సుప్రీంకోర్టు చెప్పకనే చెప్పింది. రాజ్‌భవన్లు పారదర్శకంగా జవాబుదారీగా వ్యవహరించాలన్న రాజ్యాంగ సూత్రాన్ని అత్యున్నత న్యాయస్థానం వెలుగులోకి తెచ్చింది. ఈ జడ్జిమెంట్‌తో తమిళనాడు ప్రభుత్వానికి 12 మంది వైస్‌ఛాన్సలర్స్‌ను నియమించే అవకాశం కలిగింది. త్వరితగతిన ఆ బాధ్యత న్యాయ సమ్మతంగా పక్షపాతరహితంగా నిర్వహించినప్పుడే ప్రభుత్వానికి కష్టానికి తగ్గఫలితం దక్కినట్లవుతుంది. టాలెంట్‌తోపాటు అవినీతికి పాల్పడని విద్యాదక్షులకే ఈ పదవులు దక్కుతే అందరూ సంతోషిస్తారు.అయితే గవర్నర్ పదవిని శోభయామానంగా,గౌరవప్రదంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆ పదవికి నియమించబడ్డ వ్యక్తికే ఉంటుంది.గవర్నర్ హితుడిగా,స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా రాష్ట్రప్రభుత్వానికి ఉన్నప్పుడే ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ పదవికి నిజమైన స్థానం లభిస్తుంది.సుప్రీంకోర్టు తీర్పుపైన మారెలాంటి నిర్ణయంవచ్చినా ఈ మూలసూత్రాన్ని ఏ గవర్నర్ విస్మరించకూడనిదిగా ఈ తీర్పు నిలిచిపోతుందని విశ్వసించడటంలో తప్పులేదు. ●

# వారసత్వ సంపదను కాపాడుకుందాం

బి.మధుపాళి

అంతర్జాతీయ మానవాళిని ఆకర్షిస్తున్న సహజ సిద్ధమైన లేదా మానవ నిర్మిత కట్టడాలు లేదా ప్రదేశాలను "వారసత్వ కట్టడాలు (హెరిటేజ్ స్ట్రక్చర్స్)" లేదా "స్మారక చిహ్నాలు (మాన్యుమెంట్స్)" లేదా" ప్రదేశాలు (సైట్స్)" అని పిలుస్తారు. అత్యంత పురాతన దేవాలయాల నుంచి అత్యద్భుత కట్టడాల వరకు అన్ని ప్రదేశాలు అనాదిగా మానవ నాగరికత చిహ్నాలుగా, గత వారసత్వ సంపద పునాదులుగా కొనసాగుతూనే ఉన్నాయి. వారసత్వ కట్టడాలు, ప్రదేశాలు మానవ సమాజ మానసిక ఆరోగ్య ప్రదాతలుగా, మానవాళి గత చరిత్రకు సాక్షాలుగా గంభీరంగా నిలబడి ఉన్నాయి. మన పునాదులను పటిష్టపరుచుకోవడం, వాటి భద్రతకు నడుం బిగించడం నేటి ఆలోచనాపరమైన మానవాళి కర్తవ్యం. మనం నివసిస్తున్న ప్రదేశానికి ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. వాటిలో పురాతన కట్టడాలు,గత వైభవం కలిగిన దేవాలయాలు, అద్భుత సహజ ప్రకృతి ప్రదేశాలు, మనం సగర్వంగా చెప్పుకునే వారసత్వ కట్టడాలుఉంటాయి. మన వారసత్వ కట్టడాలు, ఆకర్షణీయ స్థలాల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారడం, విపత్తులు/సంక్షోభాల విషవలయంలో చిక్కి విధ్వంసానికి గురికావడం జరుగుతున్న వేళ, మన వారసత్వ నిర్మాణాలను కాపాడుకోవాలనే సదుద్దేశంతో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్" సంస్థ చొరవతో పాటు యునెస్కో సౌజన్యంతో ప్రతి ఏటా 18 ఏప్రిల్ రోజున ప్రపంచ దేశాలు అంతర్జాతీయ స్మారక చిహ్నాలు ప్రదేశాల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్)" లేదా ప్రపంచ వారసత్వ దినోత్సవం (వరల్డ్ హెరిటేజ్ డే)" పాటించుట 1983 నుంచి కొనసాగుతున్నది. వారసత్వ కట్టడాలు,ఇతర ప్రజాదరణ పొందిన కట్టడాలు తరతరాలుగా మానవాళి విజ్ఞానాన్ని, వినోదాన్ని, మానసిక ప్రశాంతతను, పర్యాటకాన్ని అందిస్తూనే ఉన్నాయి. వీటిని అపురూపంగా కాపాడుకో



వడం, వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలను సత్వరమే తీసుకోవడం, మన సాంస్కృతిక వైభవ చిహ్నాలను సంరక్షించుకోవడం, వాటిని జాతీయ గుర్తింపు కలిగిన కట్టడాలుగా నిలబెట్టడం మన కనీస కర్తవ్యమని గమనించాలి. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్ ఏర్పడి 60ఏండ్లు పూరితి అవుతున్న శుభగడియల్లో 2025 అంతర్జాతీయ స్మారక చిహ్నాలు ప్రదేశాల దినోత్సవ ఇతివృత్తంగా విపత్తులు, సంక్షోభాలతో ప్రమాదంలో వారసత్వ కట్టడాలు 60 ఏండ్ల ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మాన్యు మెంట్స్ అండ్ సైట్స్ సంస్థ పకడ్బందీ కార్యాచరణ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రకృతి సహజ విపత్తులు, మానవ సాయుధ సంక్షోభాలు, వాతావరణ ప్రతికూల మార్పులతో మన వారసత్వ కట్టడాల ఉనికిప్రమాదపు అంచున నిలుస్తున్నవేళ ప్రభుత్వాలు, సంస్థ లు, వృత్తి నిపుణల కళాకారులు, పౌర సమాజం, యువత చేయిచేయి కలిపి మన గత ఘనచరిత్రను కాపాడుకోవడం విధిగా జరగాలి. ప్రపంచవ్యాప్తంగా యునెస్కో గుర్తింపు పొందిన వారసత్వ సంపదలు 1,092 ఉన్నాయి. వీటిలో అత్యధికంగా 845 సాంస్కృతిక, 209సహజ,38 మిశ్రమ కట్టడాలు లేదా ప్రదేశాలున్నాయి. ప్రపంచ దేశాల్లో అత్యధిక వారసత్వ కట్టడాల్లో ఇటలీలో 54,చైనాలో53, స్పెయిన్‌లో 47,జర్మనీలో44, ఫ్రాన్స్ లో 44, ఇండియాలో 43 ఉన్నాయి. 2024లో భారతంలో 43వ యునెస్కోగుర్తింపు పొందిన కట్టడంగా అస్సాంలోని మెయిడమ్ అహోం రాజవంపు కట్టడాల జాబితాలో చేరింది. మన దేశంలోని యునెస్కో గుర్తింపు పొందిన 43 కట్టడాల్లో ముఖ్యమైనవిగా అజంతా గుహలు, ఎల్లోరా గుహలు,ఆగ్రాకోట, తాజ్‌మహల్,కోణార్క్ సూర్య దేవాలయం, మహాబలిపురం, కాజిరంగా నేషనల్ పార్క్, ఖజురాహో స్మారక చిహ్నం, ఫతేపూర్ సిక్రీ,కుతుబ్ మినార్, ఢిల్లీఎర్రకోట,రామప్పదేవాలయం,శాంతినికేతన్‌లాంటివి ఉన్నాయి. మన పునాదులను కాపాడుకుంటూ, గత వైభవ చిహ్నాలనుంచి ప్రేరణ పొందుతూ,వాటి నుంచి విజ్ఞానాన్నిపొందుతూ, పర్యాటక ప్రదేశాలుగా తలచి మానసిక ప్రశాంతతను పొందుతూ బాధ్యతాయుతంగా కొనసాగుదాం.

# సర్వోదయ దార్శనికుడు 'ఆచార్య వినోబాభావే'



కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు.. మహాపురుషులవుతారు అని ఒక మహాకవి పలికిన మాటలు ఆచార్య వినోబా భావే విషయంలో అక్షర సత్యాలు. ఎందుకంటే ఒక మనిషి తన దృఢమైన సంకల్పంతో ఉక్కు మనిషిగా మారి తనను తానే సైన్యంగా చేసుకుని, ఎన్నో గాయాలతో, రుగ్మతలతో ఉక్కిరిబిక్కిరవుతున్న భారతీయ సమాజాన్ని సంస్కరించి చక్కదిద్దే భాధ్యతను తన భుజాలకెత్తుకున్నాడు. సంక్రమించిన స్వాతంత్ర్యాన్ని, కొత్తగా ఏర్పాటైన రాజ్యాంగాన్ని, పరిపాలనా పరిస్థితులను ప్రజలు అప్పుడప్పుడే అర్థం చేసుకుంటున్న రోజులవి. మరో పక్క ఆంగ్లేయులు తమ స్వార్థం కోసం ప్రోత్సహించిన చిన్న చిన్న సామ్రాజ్యాలు, వాటిని ఏలుతున్న రాజులు ప్రభుత్వానికి, ప్రజలకి తలనొప్పిగా మారి ఉన్న అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా వినోబా భావే అడుగులు తడబడలేదు. తాను స్వీకరించిన దృఢ సంకల్పం ముందు, తాను గురి పెట్టిన మహా లక్ష్యం ముందు ఇదేమి పెద్దవి కాదన్న విశ్వాసంతో "భూదాన్" అనే నినాదాన్ని పట్టుకుని, నిబ్బరంగా, నిరాడంబరంగా, ఒక్కడుగా సభ్య సమాజంలోకి తన అడుగులు ముందుకేశాడు ఆచార్య వినోభా భావే.. అదే భూదాన్ ఉద్యమానికి భారమైన. ఎంతో భాధ్యత కలిగిన మొట్ట మొదటి అడుగు. దక్షిణ భారత దేశంలోని మద్రాస్ రాష్ట్రంలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతంలో ఉన్న ప్రత్యేకమైన పరిస్థితులను, వాటి తీవ్రతను తన సహచర ఉద్యమ స్ఫూర్తిపరులకు వివరించి, అప్పటికి జరగవలసిన జాతీయ సర్వోదయ 3వ వార్షిక సదస్సును ఈ ప్రాంతంలోనే నిర్వహించి అక్కడి ప్రజలందరికీ దేశ అంతరంగిక భద్రతలో కీలకమైన శాంతి, సామరస్య విధానాలను వివరించాలని నిర్ణయించారు. 1951, ఏప్రిల్ 9, 10, 11 తేదీలలో హైదరాబాద్ శివారులోని శివరాంపల్లిలో జాతీయ సర్వోదయ 3వ వార్షిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకి దేశ నలు మూలల నుండి పలువురు ప్రముఖ గాంధేయ వాదులు, సర్వోదయ క్రియాశీలనాయకులు హాజరయ్యారు. ఈ సదస్సు చివరి రోజున తాను భారత దేశ వ్యాప్తంగా స్వచ్ఛంద భూదాన్ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు వినోబా భావే. అది కూడా ప్రజలు భూపోరాటానికి సిద్ధపడుతున్న తెలంగాణ ప్రాంతం నుండే... తొలి విడతగా శివరాంపల్లి నుండి మహారాష్ట్రలోని పౌనార్ వరకు తాను పాదయాత్ర చేస్తానని ఆయన ప్రకటించారు. దీనిలో భాగంగానే ఆచార్య వినోబా తన సహచరులతో కలిసి ఏప్రిల్ 15న శివరాంపల్లి నుండి పాదయాత్రగా కదిలి గ్రామ గ్రామాలను సందర్శిస్తూ ఏప్రిల్ 17 రాత్రి వరకు అప్పటి నల్గొండ జిల్లాలోని పోచంపల్లి అనే ఒక గ్రామానికి చేరుకున్నారు. ఆరాత్రి ఆయన అక్కడే బస చేసేందుకు గ్రామ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆచార్య వినోబా భావే భావోద్వేగమైన ప్రసంగానికి మంత్రముగ్దుడైన పోచంపల్లి జమీందార్ వెదిరే రామచంద్రారెడ్డి తక్షణమే స్పందించి, పోచంపల్లి గ్రామంలో భూమి లేని నిరుపేద కుటుంబాలకు పంచడానికి 100 ఎకరాలభూమిని దానంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ దానం వెంటనే అమలులోకి వచ్చే విధముగా దాన పత్రాన్ని సిద్ధం చేసి వినోబా భావేకు అందించారు. ఇది భారత దేశంలోనే తొలి స్వచ్ఛంద భూదానంగా ప్రకటించబడింది. ఆయనను వినోబా భావే ఎంతగానో అభినందించి ఆ భూమిని తక్షణమే కుటుంబానికి 2 ఎకరాల చొప్పున అధికారుల సమక్షంలో ఆ గ్రామంలో భూమి లేని నిరుపేద కుటుంబాలకు అప్పగించారు. 2014 తరువాత ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా ఇప్పటి వరకూ భూదాన్ యజ్ఞ బోర్డులనిర్మాణం జరగలేదు. అయితే 2023లో మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న అప్పటి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సర్వ సేవా సంఘ్ సిఫారసు లేకుండా తమ పార్టీకి చెందిన ఒక వ్యక్తిని కేవలం ఛైర్మన్‌గా భూదాన్ యజ్ఞ బోర్డును నియమిస్తున్నట్లుగా ప్రత్యేక గెజిట్‌ను తీసుకొచ్చింది. ఆతర్వాత న్యాయస్థానం జోక్యంతో అది రద్దయ్యింది. అయినా వాటిని దక్కించుకోవడానికి అనేక విధాలుగా దొడ్డి దారుల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు ఈ భూములకు పూర్తి సంరక్షణ బాధ్యత వహించాల్సిన ప్రభుత్వాలు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో వారి ఆగడాలకు అడ్డుకట్టలు లేకుండా పోతున్నాయి. కొంత శాతం భూములైతే ఇంకా దాతల వారసుల గుప్పిట్లోనే ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. సర్వ సేవా సంఘ్ భూదాన్ యజ్ఞ బోర్డు ద్వారా చట్ట ప్రకారంగా స్వచ్ఛందంగా ఎవరికైనా వితరణ చేయాలి, లేదా నిరుపేదల అవసరాల కోసం ప్రభుత్వం కోరితే సర్వ సేవా సంఘ్ అనుమతించాలి తప్ప 1965 "భూదాన్ - గ్రామదాన్" చట్టంలో మరే ఇతర మార్పులు చేయడానికి ఎలాంటి అవకాశం లేదు. ఇప్పటికైనా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ విషయాన్ని గుర్తించి, ఒక మహోన్నత ఆశయంతో, దృఢ సంకల్పంతో ఆచార్య వినోబా భావే యజ్ఞంగా భావించి కొనసాగించిన భూదాన్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని, ఆయన గౌరవార్థం రెండు తెలుగు రాష్ట్రాలలో భూదాన్ యజ్ఞ బోర్డులు ఏర్పాటు చేసి ఇంకా మిగిలి ఉన్న భూములను నిరుపేద ప్రజలకు పంచేందుకు చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

- ఎన్. రాంబాబు నాయుడు
ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షుడు

# రాష్ట్రపతికి ఆదేశాలిచ్చే అధికారం సుప్రీంకోర్టుకు లేదు!

## సుప్రీం వ్యాఖ్యలు తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి

**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి, గవర్నర్లను ఉద్దేశిస్తూ ఇటీవల అత్యున్నత న్యాయస్థానం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లులను డెడ్‌లైన్‌లోగా క్లియర్ చేయాలని రాష్ట్రపతి, గవర్నర్లకు ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. సుప్రీంకోర్టు చేసిన ఆ వ్యాఖ్యలను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ తప్పుపట్టారు. న్యాయ వ్యవస్థ వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే అధికారం కోర్టులకు లేదని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణను ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఓ న్యూక్లియర్ మిస్సైల్ తరహా వాడుతున్నట్లు ఆరోపించారు.



ఇవాళ ఢిల్లీలోని వైస్ ప్రెసిడెంట్ ఎంక్లేవ్‌లో జరిగిన 6వ రాజ్యసభ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత రాష్ట్రపతి పదవి చాలా అత్యున్నత మైందని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు శపథం చేసి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఇటీవల ఓ తీర్పులో రాష్ట్ర పతికి సూచన చేశారని, ఇంతకీ మనం ఎక్కడికి వెళ్తున్నామని, దేశంలో ఏం జరుగుతోందని, సున్నితమైన అంశాల్లో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించా లన్నారు. ఇలాంటి అంశాలపై కేసు ఫైల్ చేయాలా వద్దా అన్న అంశం సరికాద న్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యం కోసం మనం వేడుకో లేదన్నారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాద న్నారు. సుప్రీం వ్యాఖ్యలను పరిశీలిస్తే జడ్జీలే శాసన వ్యవహా రాలు చూస్తున్నట్లు ఉందన్నారు. ఎగ్జిక్యూటి ఆదేశాలు అమలు చేస్తున్నట్లు ఉంద న్నారు. సూపర్ పార్లమెంట్‌ను జడ్జీలు నడిపిస్తు న్నట్లు ఉందన్నారు. దేనికీ బాధ్యత లేనట్లుగా వ్యవహా రిస్తున్నారని, ఇది ఈ నేల విధానాలకు వర్తిం చదు అని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతిని ఆదేశించే పరిస్థితి సరికాదు అని, అసలు ఏ ఆధారంగా అలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉందన్నారు. దానికి కూడా అయిదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయ వ్యవస్థకు ప్రజాస్వామ్య దళాల పట్ల ఆర్టికల్ 142 ఓ న్యూక్లియర్ మిస్సైల్‌గా మారిం దన్నారు.



### అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారత్ పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్ లను సందర్శించనున్నారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగనున్నట్లు అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ప్రకటించింది. అమెరికా వైస్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జెడి వాన్స్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఆయన సతీమణి ఉషా వాన్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారనే విషయం తెలిసిందే. ఇటలీ, భారత్ పర్యటనలో భాగంగా ఆయా దేశాల నేత లతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జెడి వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా వైస్ ప్రెసిడెంట్ కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటుంబం ఢిల్లీ, జైపూర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆప్రాంతా ల్లోని చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్ర మాల్లో పాల్గొననుంది. మరోవైపు, ప్రధాని నరేంద్ర మోడీతో జేడీ వాన్స్ భేటీ కానున్నారు. భారత్ అమెరికా వాణిజ్య చర్చల వేళ జేడీ వాన్స్ పర్యటనకు ప్రాధాన్యత సంతరించు కుంది. డొనాల్డ్ ట్రంప్ సర్కారు భారత్ సహా అన్ని దేశాలపై సుంకాలు పెంచిన విషయం తెలిసిందే. వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి అమెరికాలోనే పుట్టి పెరిగిన తెలుగు అమ్మాయి. ఆమె పూర్వీకులది ఏపీలోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. ఆమె తల్లి దండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరి కాకు వలస వెళ్లారు. వీరి ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో జేడీ వాన్స్, ఉషా తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్ర దాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. జేడీవాన్స్ ఉపాధ్యక్ష ఎన్ని కల్లో గెలిచేందుకు ఉష కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు అమెరికా సెకండ్ లేడీ హోదాలో ఉషా వాన్స్ తమ పూర్వీకుల దేశమైన భారత్ రావడం ఆసక్తిగా మారింది. ఈ పర్యటనలో వారి తల్లి దండ్రులకు సంబంధించిన పూర్వీకులను కూడా కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### దంపతులిద్దరూ కూర్చుని మాట్లాడుకోండి!

#### సిఎం ఓమర్ అబ్దుల్లా విడాకుల కేసులో సుప్రీం సూచన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విడాకుల కేసుపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. భార్య పాయల్ అబ్దుల్లాతో విడాకులు కోరుతూ జమ్మూకశ్మీర్ సీఎం అబ్దుల్లా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఏప్రిల్ 15న విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం ఒమర్ అబ్దుల్లా దంపతులిద్దరూ కూర్చొని మాట్లాడుకోవాలని సూచించింది. తమ మధ్య ఉన్న వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలని న్యాయ స్థానంపేర్కొంది. ఈకేసులో కౌన్సిలింగ్ ప్రక్రియ విఫలమైంది. దంపతులకు మరో ఛాన్స్ ఇవ్వా లనిభావిస్తున్నాం. తమమధ్య విబేధాలకు కారణ మైన అంశాలపై శాంతియుతంగా చర్చించుకో వాలి. ఈ ప్రక్రియ మూడు వారాల్లోగా పూర్తి కావాలి" అని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది.

### చోక్సీని భారత్‌కు తరలించేందుకు కసరత్తు

#### విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ అరెస్టుపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. తమ అభ్యర్థన మేరకే అక్కడి పోలీసులు అరెస్టు చేశారని విదే శాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఇందులో భాగంగా భారత్ నుంచి పారిపోయిన చోక్సీ కోసం దర్యాప్తు సంస్థలు భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. అప్పగింత విషయంలో బెల్జి యంతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. రూ. 13,500 కోట్ల బ్యాంకు రుణం మోసం కేసును దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి. చోక్సీ అప్పగింతపై విదేశాంగ శాఖ చర్చలు జరిపిందని.. బెల్జియంతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించారు.

మరో వైపు 26/11 ముంబై ఉగ్రదాడి నిందితుడు తహవ్వూర్ రాణాను భారత్‌కు అప్పగించే విష యంపై ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. పాక్ ఎంత ప్రయత్నించినా.. ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రమే ఖ్యాతి తగ్గదన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ భారత్ పర్యటనలో ప్రధాని మోడీతో సమావేశమవుతారని.. ఇద్దరు నేతలు ద్వైపాక్షిక సమస్యలపై చర్చిస్తారన్నారు. అమెరికా సుంకా లపై మాట్లాడుతూ.. వాణిజ్య ఒప్పందం కుదు ర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి రష్యా నుంచి ఆహ్వానం అందిందని.. విక్టరీ డే వేడుకల్లో భాగస్వామ్యాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు. మరోవైపు కైలాస్ మానస సరోవర్‌యాత్ర గురించి మాట్లాడుతూ.. యాత్ర విషయంలోనే త్వరలో ప్రకటన జారీ చేస్తామని.. త్వరలోనే తిరిగి యాత్ర ప్రారంభమ వుతుదన్నారు. భారత్–చైనా మధ్య ప్రత్యక్ష విమానసేవలపై మాట్లాడుతూ.. సూత్రప్రా యంగా విమాన కార్యకలాపాలు ప్రారంభమవు తాయని.. ఇందుకు రెండు దేశాలు అంగీకరించి నట్లు తెలిపారు. ఇరువైపులా సాంకేతిక ఏర్పా ట్లపై పౌర విమానాయాన అధికారులతో సమా వేశం జరిగిందని.. ఫ్రేమ్‌వర్క్‌తో సహా సంబం ధిత పద్ధతులపై చర్చిస్తున్నట్లు తెలిపారు. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ చట్టంలోని అన్ని అంశాలు భారత్ అంత ర్గత విషయమన్నారు. క్వాడ్ భవిష్యత్ ఉజ్వ లంగా ఉందని.. త్వరలోనే క్వాడ్ శిఖరాగ్ర సమా వేశం తేదీలను ప్రకటిస్తారన్నారు. యుఎస్–ఇరాన్ చర్చలను సానుకూల పరిణామంగా తెలిపారు. భారత్–బంగ్లాదేశ్ సంబంధాలపై మాట్లాడుతూ బంగ్లాతో భారత్ సానుకూల, నిర్మాణాత్మక సంబంధాలను ఏర్పాటు చేసుకో వాలని భావిస్తుందన్నారు. వాణిజ్య సమస్యల విషయానికి వస్తే.. గత వారం ట్రాన్స్ షిప్‌మెంట్ సౌకర్యంపై ప్రకటించామన్నారు.

### మస్క్‌ను పొగడ్తలతో ముంచెత్తిన పుతిన్



**మాస్కో, ఏప్రిల్ 17:** టెస్లా బాస్, డోజ్ సారథి ఎలాన్ మస్క్‌ను రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ పొగడ్తలతో ముంచెత్తారు. గతంలో సోవియట్ కాలంనాటి రాకెట్ శాస్త్రవేత్త సెర్గీకొ రొలోవ్‌తో ఆయనను పోల్చారు. మాస్కోలోని బౌమన్ యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి పుతిన్ ప్రసంగించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మస్క్ వంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారన్నారు. 'మీకు తెలుసా.. అమెరికాలో మస్క్అనే వ్యక్తి ఉన్నాడు. అతడు అంగారక గ్రహం గురించిన కలలను గొప్పగాచెబుతుంటాడు. మానవ జాతిలో ఇలాంటి వారు చాలా అరుదు. అతడి కలలు కొంతకాలం తర్వాత వాస్తవరూపం ధరిస్తాయి. అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారు. ఈ రోజున నాకు నమ్మశక్యం కానివి భవిష్య త్తులో నిజాలాఅవుతాయి' అనిపుతిన్ అన్నారు. అంతకు ముందు జర్నలిస్ట్ టకర్‌కార్లసన్‌తో మాట్లాడుతూ 'ఎలాన్ మస్క్‌కు ఎదురులేదు' అని పుతిన్ వ్యాఖ్యానించారు. 2023 ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్‌లో పుతిన్ మాట్లాడుతూ ఎలాన్ ఓ అసాధారణ వ్యక్తి.. ప్రతిభావంతుడైన వ్యాపార వేత్త. ఈ విషయాన్ని ప్రపంచం మొత్తం గుర్తించిందని పుతిన్ పేర్కొన్నసంగతి తెలిసిందే.

**స్టార్‌లింక్‌కు రష్యా నుంచి ముప్పు..**

ఓవైపు పుతిన్ మస్క్‌ను పొగుడుతున్నా.. మరోవైపు స్టార్‌లింక్ ప్రాజెక్టుకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని సెక్యూర్ వరల్డ్ ఫౌండే షన్ సంస్థ విడుదల చేసిన రిపోర్టులో పేర్కొంది. 316 పేజీల ఈ నివేదికలో పలు అంశాలను ప్రస్తావించింది. ఉపగ్రహాలను కూల్చే సామర్థ్యం మొత్తం 12 దేశాలకు ఉన్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధంలో 2022 నుంచి స్టార్‌లింక్ వినియోగం మొదలుపెట్టినా..2024లో మాత్రం కొన్ని సమస్యలు ఎదురయ్యాయని వెల్లడిం చింది. రష్యా పరీక్షిస్తున్న ఎలక్ట్రానిక్ వార్ఫేర్ వ్యవస్థల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తినట్లు వెల్ల డించింది.

### 21,22 తేదీల్లో రాహుల్ అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** కాంగ్రెస్ అగ్రనాయకుడు లోక్‌సభలోప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనకు సంబంధించిన షెడ్యూలు ఖరారైంది. రాహుల్ ఈనెల 21,22 తేదీల్లో అమెరికాలోపర్యటించనున్నారు. ఆ పార్టీనాయ కులు పవన్‌ఖేరా గురువారం వెల్లడించారు. ఆయన రోడ్‌ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారు. ఆవర్సిటీలోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. అంతకుముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యు లతో పాటు ఇండియా ఓవర్సీస్‌కాంగ్రెస్ సభ్యుల తోను సమావేశం అవుతారని తెలిపారు. గత ఏడాది సెప్టెంబరులో రాహుల్ మూడు రోజులు యూఎస్‌లోపర్యటించారు. ఈ పర్యటన సమ యంలో ఆయన పలుకార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఆకార్యక్రమాల్లో రాహుల్ రిజర్వే షన్లు భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లా డారు. ఈవ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికిదారితీసాయి. బిజెపి ఆయన మాటల నుఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తు న్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది.

### టైమ్స్ జాబితాలో భారతీయులకు దక్కనిచోటు!



**న్యూయార్క్, ఏప్రిల్ 17:** ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో అత్యంత ప్రభావవంతమైన 100 మంది వ్యక్తుల జాబితాను ప్రఖ్యాత మ్యాగజైన్ టైమ్స్ విడుదల చేసింది. అందులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. కానీ ఆ జాబితాలో భారతీయులెవరికీ కూడా చోటుదక్కకపోవడం గమనార్హం. తాజాగా వెల్లడించిన జాబితాలో లీడర్స్, ఐకాన్స్, టైటాన్స్, ఆర్టిస్ట్స్, ఇన్నో వేటర్స్ ఇలా పలు కేటగిరీలుగా విభజించింది. టైమ్స్ మ్యాగజైన్ లో ప్రకటించిన పేర్లలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వా ధినేత మహమ్మద్ యూనస్, సిరియా నూతన అధిపతి అహ్మద్ అల్‌షారా, ప్రపంచ ఆరోగ్య సంస్థ టెడ్రోస్ తదితరులు ఉన్నారు.

నటి డెమి మూర్, అమెరికన్ రాపర్ స్నూప్ డాగ్, మాజీ టెన్నిస్ ఛాంపియన్ సెరెనా విలియమ్స్, పాప్ సింగర్ ఎడ్ షీరన్, గూగుల్ డీప్‌మైండ్ సహా వ్యవస్థాపకుడు హస్సాబిస్ పేర్లు ఉన్నాయి. భారతీయులు లేరు. టైమ్ ప్రకటించే ప్రభావశీలుర జాబితాలో ఈ మధ్య కాలంలో భారతీయులు లేకపోవడం ఇదే తొలిసారి. ఇక గతేడాదిలో బాలీవుడ్ నటి అలియా భట్, ఒలిం పిక్ పతక విజేత రెజ్లర్ సాక్షిమలిక్ ప్రభావ వంతమైన వ్యక్తులుగా నిలిచారు.

అంతకు ముందు ఏడాదిలో తెలుగు దర్శకుడు రాజమౌళి, బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌కు స్థానం దక్కింది. ఈసారి జాబితాలో భారత్ నుంచి ఏ ఒక్కరికీ చోటు దక్కకపోవడం గమనార్హం.

అయితే టైమ్ జాబితాలో ఇండియాన్స్ పేర్లు లేకపోయినా భారత సంతతికి చెందిన రేష్మ కెవల్‌రామణి చోటు దక్కింది. ప్రస్తుతం ఆమె వర్టెక్స్ ఫార్మా సీఈఓగా వ్యవహరిస్తున్నారు.

రేష్మ ముంబయిలో జన్మించారు. 11 ఏళ్ల వయసులోనే ఆమె కుటుంబం అమెరికాకు వలస వెళ్లి అక్కడే స్థిరపడింది. ఫార్మా రంగంలో రాణించిన రేష్మ, అమెరికా అతిపెద్ద బయో టెక్నాలజీకి తొలి మహిళా సీఈఓగా అరుదైన ఘనత అందుకున్నారు.

### 1000 కిలోల బంగారం కరిగించి బ్యాంకుల్లో డిపాజిట్

#### యేటా వచ్చే రూ. 17.81 కోట్ల వడ్డీతో ఆలయాల అభివృద్ధి

**చెన్నై, ఏప్రిల్ 17:** తమిళనాడులోని 21 ఆలయాలకు భక్తులు సమర్పించిన నిరుపయో గంగా ఉన్న వెయ్యికిలోలకుపైగా ఉన్న బంగారు వస్తువులను కరిగించినట్లు తమిళనాడు సర్కారు ప్రకటించింది. వాటిని 24కేరట్ల కడ్డీలుగా మార్చి బ్యాంకులో డిపాజిట్‌చేసామని దీనివల్ల ఏటా రూ.17.81 కోట్లు వడ్డీరూపంలో ఆదాయం వస్తుందని సర్కారు వివరించింది. ఈ బంగారం పెట్టుబడిద్వారా వచ్చే వడ్డీ ఆ ఆలయాల అభి వృద్ధికే వినియోగిస్తామని స్టాలిన్ సర్కారు వెల్ల డించింది. హిందూ మత దేవాదాయశాఖకు సంబంధించిన ఒక విధానపర పత్రాన్ని మంత్రి శేఖర్‌బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు ఒకరుచొప్పున ముగ్గురు రిటైర్డ్ న్యాయమూర్తులతో కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. తిరుచ్చిరాపల్లి జిల్లాలోనిమ రియమ్మన్ ఆలయంనుంచి అత్యంత భారీగా అంటే 424 కిలోలబంగారం వచ్చింది. హెచ్‌ఆర్ అండ్‌సిఇ శాఖ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో నిరుపయోగంగా ఉన్న వెండి వస్తువులను కూడా కరిగించేందుకు అనుమతి ఇచ్చామని తెలిపింది.

### బెంగాల్ 25వేలమంది టీచర్లకు సుప్రీం ఊరట

#### కొత్త టీచర్లు నియమించేవరకూ కొనసాగవచ్చని ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** పశ్చిమ్ బెంగాల్‌లో ఉద్యో గాల నుంచి తొలగించిన 25 వేల మంది టీచర్లకు సుప్రీంకోర్టు భారీగా ఊరట కలిగించింది. కొత్త రిక్రూట్‌మెంట్ పూర్తయి.. కొత్తవారు ఉద్యోగాల్లో చేరే వరకూ వారిని కొనసాగించడానికి అనుమతించింది. విద్యార్థులు ఇబ్బంది పడకూడదని, వారిభవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. బెంగాల్‌లో వెలుగుచూసిన ఉపా ధ్యాయ ఉద్యోగాల భర్తీ కుంభకోణం ఆ రాష్ట్రం లోనే కాకుండా దేశవ్యాప్తంగా తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. టీచర్ల నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ గుర్తించిన సుప్రీంకోర్టు.. ఆ 25 వేల మంది టీచర్లను ఉద్యోగాల నుంచి తొలగిం చాలని ఇటీవల సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే, బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌కు మాత్రం ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం డెడ్‌లైన్ విధించింది. కొత్త రిక్రూట్‌మెంట్‌కు నోటిఫి కేషన్‌ను మే 31లోగా విడుదల చేయాలని.. ఈ నియమాక ప్రక్రియ డిసెంబరు 31 నాటికి పూర్తిచేయాలని ఆదేశించింది. 9, 10, 11, 12 తరగతుల అసిస్టెంట్ టీచర్లకు సంబంధించిన మేరకు దాఖలైన అభ్యర్థనను మేము ఆమోదిం చామనే అభిప్రాయంలో ఉన్నాం. అయితే, కొన్ని షరతులకు లోబడే ఇది వర్తిస్తుంది.

కొత్త నియామకాల కోసం ప్రకటన మే 31వ తేదీ లోపల నోటిఫికేషన్ విడుదల చేయాలి.. పరీక్షతో సహా మొత్తం నియామక ప్రక్రియ డిసెం బర్ 31వ తేదీకి పూర్తికావాలి. రాష్ట్ర ప్రభుత్వం, కమిషన్ మే 31లోపు లేదా అంతకు ముందు ఒక అఫిడవిట్ దాఖలుచేయాలి. అందులో ప్రకటన కాపీతో పాటు షెడ్యూల్‌ను కూడా జతచే యాలి. తద్వారా డిసెంబర్ 31లోపు నియామక ప్రక్రియ పూర్తయినట్టు నిర్ధారణ అవుతుంది.. పై విధంగా ప్రకటన విడుదల చేయకపోతే కఠిన మైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. బెంగాల్ ప్రభుత్వం 201లో దాదాపు 25 వేల టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నియమాక ప్రక్రియ కోసం నిర్వహిం చిన పరీక్షలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై ఆరోపణలు రావడంతో దర్యాప్తు చేపట్టాలని కోర్టుల్లో భారీగా పిటిషన్లు దాఖలు అయ్యాయి. అర్హత లేని వారు, తక్కువ మార్కులు వచ్చిన వేలాది మంది అభ్యర్థులను టీచర్లుగా, నాన్ టీచింగ్ సిబ్బందిగా నియమించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అభ్యర్థుల నుంచి భారీగా లంచాలు తీసుకుని.. అర్హులైన, మెరిట్ అభ్యర్థు లను పక్కనపెట్టారని అభ్యర్థులు ఆరోపించారు. కలకత్తా హైకోర్టులో దాఖలైన పిటిషన్ల తర్వాత ఈ కుంభకోణం 2021లో వెలుగులోకి వచ్చింది. ఈ పరీక్షలో తక్కువ మార్కులు వచ్చిన అభ్య ర్థులు మెరిట్ జాబితాలో పైనఉండటం.. మెరిట్ జాబితాలోలేని వ్యక్తులకు ఆఫర్ లెటర్లు రావడం, ఖాళీ ఓఎమ్‌ఆర్ షీట్లు ఇచ్చిన వారికి కూడా ఉద్యోగాలు వచ్చాయని అభ్యర్థులు ఆరోపించారు. ఓఎంఆర్ షీట్లు తారుమారు, మోసపూరిత ర్యాంక్ జంప్‌లు, అక్రమ నియామకాల కోసం అదనపు పోస్టులు సృష్టించడం వంటివి జరిగాయని అధికారుల దర్యాప్తులో తేలాయి. ఈ కుంభకోణంలో వందల కోట్ల రూపాయల లావా దేవీలు జరిగినట్లు ఆధారాలులభించాయి. ఇప్పటి వరకు ఇడి అధికారులు రూ.365 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశారు.

ఈ క్రమంలో అక్ర మాలను ఆధారాలతో సహా కోర్టులో నిరూపిత య్యాయి. దీంతో సుప్రీంకోర్టు ఏప్రిల్ మొదటి వారంలో తుది తీర్పు వెలువ రించింది. ఈ తీర్పుపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్రంగా స్పందంచారు. తన గుండె బండగా మారిందని, తాను ప్రాణాలతో ఉన్నంత కాలం ఏ ఒక్క అర్హుడు అయిన ఉపాధ్యాయుడి ఉద్యోగం పోదని వెల్లడించారు. ఇలా మాట్లాడు తున్నందుకు తనను జైల్లో వేసే అవకాశం కూడా ఉందని.. అయినా తానేమీ భయపడనంటూ వివరించారు.



### వక్ఫ్‌సవరణచట్టంపై గడువుకోరిన కేంద్రం

#### వచ్చేనెల 5కు వాయిదావేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** వక్ఫ్ సవరణ చట్టంపై విచారణను సుప్రీం కోర్టు వచ్చేనెల 5కు వాయిదా వేసింది. అప్పటి వరకు యథాతథ పరిస్థితి కొనసాగించాలని ప్రభుత్వానికి సూచించింది. వక్ఫ్‌సవరణ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వ నాథన్‌తో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం రెండోరోజు విచారణ జరిపింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించిన నేపథ్యంలో కొన్ని దస్త్రాలు దాఖలు చేసేందుకు వారం రోజుల గడువు కావాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. అందుకు సమ్మతించిన ధర్మాసనం, ఈ సమయంలో సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డులో నియామకాలు జరపరాదని తెలిపింది. వక్ఫ్ ఆస్తులుగా కోర్టులు ప్రకటించిన వాటిని డి నోటిఫై చేయరాదని కూడా స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం తరఫున విచారణకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా అందుకు అంగీకరించారు. దీంతో సుప్రీం కోర్టు తదుపరి విచారణను వచ్చేనెల 5కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అంతకుందు ఇవే పిటిషన్లపై బుధ వారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొల గించకూడదని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో ఎక్స్ అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ ప్రతిపాదించింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్ అఫీషియో సభ్యులను నియమించొచ్చని చెప్పింది. ఈ మేరకు వక్ఫ్ (సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదనలు చేసింది. ఇటీవలె పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం 2025 అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 8 నుంచే ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంట్ ఉభయ సభల నుంచి ఈ బిల్లు పాస్ అవ్వగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ప్రజా దర్బార్ అర్జీలకు 150 రోజులు పూర్తి



**చాట్రాయి,ఏప్రిల్ 17,ప్రభాతవార్త :** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు గత ఏడాది డిసెంబర్ 3, 4 తేదీలలో నూజివీడు శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చాట్రాయిలో నిర్వహించారు. సమస్యలు తక్షణమే పరిష్కారం అవుతాయని ఉద్దేశంతో ప్రజలు తండోపతండాలుగా వచ్చి అర్జీలు సమర్పించారు. రెండు రోజుల్లో సుమారు 250 అర్జీలు ప్రజాదర్బార్లో ప్రజలు దీనిలో రెవెన్యూ సమస్యలు కూడా అధికంగా ఉన్నాయి. అయితే ఈ అర్జీలపై ఏనాడూ సమీక్ష నిర్వహించలేదని ఒక సమస్య కూడా పరిష్కారం కాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి మండలం ఆరుగొలను పేట గ్రామానికి చెందిన తాత ముత్తాతల నుండి సాగు చేసుకుంటున్న జమీందారీ భూములకు నిరుపేదలమైన మాకు పట్టాలు ఇప్పించాలని కోరుతూ ఆరుగొలనుపేట గ్రామానికి చెందిన 50 మంది నిరుపేద రైతులు మండల పరిషత్ కార్యాలయంలో మంత్రి ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజాదర్బార్లో దరఖాస్తు చేసుకున్నారు. సర్వే నెంబర్ 124 లో సుమారు 2000 ఎకరాలకు పైగా ఉండగా భూస్వాములే 1800 ఎకరాలకు పట్టాలు చేయించుకున్నారని నిరుపేదలమైన మేము పట్టాలు చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత లేక సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఇప్పటికైనా పట్టాలిప్పించి పుణ్యం కట్టుకోవాలని రైతులు కోరారు. ఈ విధంగా కొందరు అర్జీల కి సంబంధించిన బస్సు సౌఖ్యం ఏర్పాటు చేయాలని కొందరు, కాలనీ ఇల్లు బిల్లులు అవ్వలేదని కొందరు అనేక రకాలైన సమస్యలతో ప్రజలు అర్జీలు ఇచ్చినప్పటికీ 160 రోజులు పూర్తవుతుండగా ఎటువంటి స్పందన లేకపోవడంపై ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ప్రజా దర్బార్ నిర్వహించడమే కానీ అర్జీలపై సమీక్ష గాని పరిష్కారం మార్గంగానే చూపిన దాఖలాలు లేవని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి పార్థసారథి చాట్రాయిలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో అర్జీలను పరిశీలించి పేదలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## నేడు చంద్రబాబు పాలన స్వర్ణ యుగం.....

### - 1. 71 కోట్లతో పంట కాలవలు వెంబడి గ్రావెల్ రహదారులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు.



**పాలకొల్లు ప్రభాతవార్త :** జగన్ ఐదేళ్ల పాలన చీకటమయమైతే.. నేడు చంద్రబాబు పాలన స్వర్ణ యుగం వంటిదని రాష్ట్ర జలవనర్ల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మన రైతు.... మన రామానాయుడు కార్యక్రమంలో రూ 1.71 కోట్లతో పాలకొల్లు మండలం శివ దేవుని చిక్కాల, బల్లిపాడు గ్రామాల్లో పంట కాలవల వెంబడి గ్రావెల్ రహదారుల నిర్మాణ పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి భూమి పూజ జరిపి శంకుస్థాపన చేశారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైతులకు మేలు జరిగే పనులు కోట్లాది రూపాయలతో చేపడుతున్నారటూ పెద్ద ఎత్తున రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి రామానాయుడు కు జేజేలు పలికారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీల నాయకత్వం జిందాబాద్ రామానాయుడు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు ఇచ్చారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత ఐదేళ్లలో రైతాంగానికి ఎటువంటి మేలు జరగలేదని, నేడు చంద్రబాబు పాలనలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర బడ్జెట్లో జలవనరుల శాఖ కు 18,019 కోట్ల రూపాయలు కేటాయింపు జరిగిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా లష్కర్లకు, జగన్ ప్రభుత్వం ఎగ్గొట్టిన జీతం బకాయిలు చెల్లించడానికి, ఆరు కోట్ల యాభై ఏడు లక్షలను చంద్రబాబు విడుదల చేశారన్నారు. చీకటి ఒప్పందాలతో అంతర్జాతీయ స్థాయిలో అపఖ్యాతి పాలైన జగన్, విద్యుత్ బిల్లులపై మాట్లాడడం చూస్తే, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. ప్రజా బహిష్కారానికి గురైన జగన్, అసెంబ్లీకి ఎగ్గొట్టేసి, తన తప్పుడు అవినీతి పత్రిక సాక్షి, ఛానల్, ద్వారా అబద్ధాలు అచ్చేసి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నాడనీ తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం లో 9 నెలల కూటమి ప్రభుత్వంలో పంట కాలముల వెంబడి 130 వరకు గ్రావెల్ రహదారుల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టబోతున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లను గత వైసిపి ఐదేళ్లలో పట్టించుకోకపోవడంతో మళ్లీ ఇప్పుడు మా ప్రభుత్వమే వేస్తుందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ



ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ సర్పంచ్ B. H, ఇందిరదేవి, దిడ్ల మని వజ్రం, ఇంటి శ్రీరాములు, నడపన శ్రీనివాస్, దండు కాసిరాజు, పడమట మావుళ్ళ, పనమట సత్యనారాయణమూర్తి, అయినపర్తి వెంకటేశ్వరరావు, అంగర బాబురావు, మంద నాగమణి, మద్దుకూరి విజయలక్ష్మి, మామిడి రత్నకుమారి, సాధనల ఉదయ భాస్కర్, వడ్డే సోమ చంద్రశేఖర్, కోటిపల్లి చిన్నబాబు, గన్నబత్తులు గణేష్, రక్కాల పృధ్వి రాజు, గన్న బత్తుల శ్రీనివాస్, మేడపాటి రమేష్, వా కల్ నాగేశ్వరరావు, గరుగు గోపి నీలం నారాయణమూర్తి, బోడపాటి కాశీ విశ్వనాథం, కొండేటి నరేష్, గరుగోపి, ఇంటి వెంగళరావు, బల్ల వాసు నడపన మధుసూదన్ రావు, బొప్పన హరి కిషోర్ కోడి విజయభాస్కర్, పాములు రజని కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు

## సంస్కారానికి... మానవ ఉన్నతికి

- గ్రంథాలయమే పునాది
- పుస్తకాన్ని నిర్లక్ష్యం చేస్తే పుట్టగతులు ఉండవు
- దిగజారుతున్న సమాజానికి సెల్ ముఖ్య కారణం
- యువతను దారిన పెట్టకపోతే
- సమాజ వినాశనం తప్పదు
- గ్రంథాలయ పునార్ వికాస ఉద్యమంలో వక్తలు

**ప్రభాతవార్త నరసాపురం :** గ్రంథాలయ పునర్ వికాస ఉద్యమం వేదికగా నరసాపురం అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో గురువారం రాత్రి గ్రంథాలయాల ఆవశ్యకత పుస్తకాల ఆవశ్యకత తెలుగు భాష ప్రాధాన్యత అంశాలపై సభ నిర్వహించారు. ఈ నెల 27వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి సదస్సుకు ప్రతి ప్రాంతాల నుండి తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రాంతాల వారిగా కమిటీలను నియమించారు. సభకు అరసం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి రాంబాబు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ రోజురోజుకు బల హీన పడుతున్న గ్రంథాలయ వ్యవస్థను ఉత్తేజ పరచడం కోసం జాతి యావత్ ను గ్రంథాలయ పునర్వికాస ఉద్యమం వైపు నడిపేందుకు ఊరూరా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడ చూసినా గ్రంథాలయాల పట్ల నిరాదరణ ఉందని బ్రాందీ షాపుల బోర్డులు మెరుస్తున్నట్లుగా గ్రంథాలయాల బోర్డులు కనీసం కనబడవు అన్నారు. అన్ని పార్టీలు వారు ఈ ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమానికి గోదావరి జిల్లాలు ఊపిరి పోసాయన్నారు. అనేక రుగ్మతలతో వ్యవస్థ మొత్తం పతనవస్తా కు చేరుతుందని హెచ్చరించారు. ఈ సమయంలో యువతకు సంస్కారం గ్రంథాలయాల పట్ల అభిలాష నేర్పవలసిన అవసరం పెద్దలపై ఎంతో ఉందన్నారు. ప్రధాన వక్త ఉద్యమ నిర్వాహకులు అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ మాట్లాడుతూ వంద ఏళ్ల నాటి గ్రంథాలయ ఉద్యమ చరిత్రను వివరించారు. 1983 నుంచి గ్రంథాలయాల పట్ల తగిన శ్రద్ధ పట్టలేదని గ్రంథాలయ వ్యవస్థను పోగొట్టుకోకూడదన్నారు. చాలామంది యువత సెల్ఫోన్ కు బానిసలుగా మారి గంజాయి ఫోర్నోగ్రఫీలకు దిగజారి పోయారని ఇటువంటి దశలోనే సమాజం మొత్తం చీకటి కమ్ముకుంటుంది అన్నారు.. మనిషి డబ్బు యంత్రంగా మారిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. 8 పైసలు చొప్పున ఆస్తి పన్నుపై 400 కోట్లు వసూలు అవుతుంటే కేవలం సిబ్బంది కోసం 18 కోట్లు ఖర్చు



చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలన్నారు. ప్రభుత్వం గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో ప్రోత్సహించాలని కోరారు. లైబ్రేరియన్ కే జే ఎస్ కుమారి వ్యాఖ్యాత రెడ్డప్ప దవ్వేజి అల్లూరి సాంస్కృతిక కేంద్రం నిర్వాహకులు బాబూశ్రీ నెక్కంటి సుబ్బారావు సుధీర్ మోహన్ గోపాలకృష్ణ గోకలే వీరబాబు తదితరులు మాట్లాడారు. ముఖ్య అతిధులు ఇద్దరినీ ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. గ్రంథాలయాల కోసం వారు చేసిన కృషిని వక్తలు అభినందించారు.



## త్వరితగతిన ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలి

### -ధాన్యం కొనుగోలులో 'కూటమి' పారదర్శకత
### -జడ్పీ సమావేశంలో తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు, ఏప్రిల్ 17 ( ప్రభాత వార్త ) :** తణుకు, నియోజకవర్గంలోని ఇటీవల జులైలో వచ్చిన వరదలకు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. ధాన్యం సేకరణకు సంబంధించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం ఎక్కడ విక్రయించుకోవాలో తెలియక, డబ్బులు ఎప్పుడు వస్తాయో అయోమయంలో ఒక్కోసారి ఆరేడు నెలలకు సైతం డబ్బులు రాని పరిస్థితుల్లో రైతులు ఉండేవారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధాన్యం కొనుగోలుకు సంబంధించి 24 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయని చెప్పారు. పాత బకాయిలు రూ. 1600 కోట్లు చెల్లించామని గుర్తు చేశారు. బీఆర్ 126 రకం ధాన్యం డ్రయర్ అందుబాటులో ఉన్న రైసుమిల్లులకు నేరుగా చేల నుంచే ధాన్యం తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆలస్యం కావడంతో 40 శాతం మేర ధాన్యం చిట్లిపోతోందని అన్నారు. నూకశాతం పెరుగుతోందని చెప్పారు. ప్రస్తుతం వర్షాలు ఎప్పుడు కురుస్తాయో తెలియని పరిస్థితుల్లో బీఆర్ 126 రకం ధాన్యాన్ని నేరుగా డ్రయర్‌లు ఉన్న రైసు మిల్లులకు తరలించాలని కోరారు. సంక్రాంతికి ముందే రబీ సీజన్, జులైనెలలో ఖరీఫ్ పూర్తయ్యేలా అధికారులు ప్రణాళికలు చేయాలన్నారు. దీనివల్ల వర్షాలు, వరదలు కారణంగా రైతులు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉండదని ఎమ్మెల్యే రాధాకృష్ణ కోరారు.




## దువ్వ లో ఆర్టీసీ కొరియర్ సర్వీస్

**అత్తిలి – ఏప్రిల్ 17 ( ప్రభాత వార్త ):** తణుకు మండలం దువ్వ మెయిన్ రోడ్ లోని దానమ్మ గుడి ఆర్చి ప్రక్కన ఉన్న పవన్ సెల్ పాయింట్ వారికి ఆర్టీసీ కార్గో పార్సిల్స్, కొరియర్స్ బుకింగ్, టికెట్ రిజర్వేషన్ సదుపాయం కల్పించిన ట్లు తణుకు డిపో మేనేజర్ సప్పా గిరి దర్ కుమార్ తెలిపారు. దువ్వ పరిసర గ్రామలైన సూర్యారావు పాలెం, ముద్దాపురం, కొండేపాడు, రావిపాడు, వరిగేడు తదితర గ్రామ ప్రజలు ఈ



అవకాశం ను ఉపయోగించుకోవాలని డిపో మేనేజర్ గిరి దర్ కుమార్ కోరారు. రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలకు అతి తక్కువ సమయం లో అతి తక్కువ ధర తో అత్యంత భద్రం గా పార్సిల్స్, కొరియర్ లు అందజేస్తా ర ని తెలిపారు. 80 ముఖ్య పట్టణం లలో డోర్ డెలివరీ సదుపాయం కూడా కలద ని,హైదరాబాద్, సిందనూరు, చెన్నై, బెంగళూరు లకు కూడా దువ్వ నుండే పార్సిల్స్ బుక్ చేసుకోవచ్చు ని తెలిపారు.

## అటవీ, రెవెన్యూ భూములకు జాయింట్ సర్వే

**మునునూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** అటవీ, రెవెన్యూ భూములకు జాయింట్ సర్వే నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ కి కె. రాజకుమార్ తెలిపారు. గురువారం కొర్లగుంట, సింహాద్రిపురం , కాట్రేనిపాడు గ్రామాలలో ఈ సర్వే నిర్వహించారని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా అటవీ, రెవెన్యూ భూముల వివరాలు సంపూర్ణంగా తెలుసుకోవడం జరుగుతుంది. చాలా ప్రాంతాలలో అటవీ , రెవెన్యూ భూముల గుర్తింపు తెలియక గతంలో గందరగోళ పరిస్థితులు ఉండేవన్నారు. అటువంటి పరిస్థితులను చక్కదిద్దేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. సర్వే నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రాంత రైతులు, తమ సిబ్బంది అడిగిన వివరాలు తెలియజేసి సహకరించాలన్నారు. రైతులకు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సర్వే ఎంతో పారదర్శకంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు, వీఆర్వోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.









నరసాపురంలో వేంచేసి ఉన్న ఆది కేశవ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా రామావతారాన్ని తిలకించి భక్తులు పరవసులయ్యారు . రామావతారం అలంకరణ అందరిని ఆకట్టుకున్నది. ఆదిపరాశక్తి శిష్య బృందంతో భరతనాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. భక్తులు విశేషంగా పాల్గొన్నారు.
ప్రభాతవార్త నరసాపురం

## మృతుల కుటుంబాలకు రెండు లక్షల సాయం

### ఉపముఖ్యమంత్రి ఆదేశం - చెక్కులు అందజేసిన కలెక్టర్ నాగరాణి ఎమ్మెల్యే నాయకర్

**నరసాపురం: మొగల్తూరు ప్రభాతవార్త:** మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధిలోగల నక్కా వారి పాలెం గ్రామ కాపురస్తులైన శ్రీమతి కడలి పావని, శ్రీమతి గుబ్బల గంగాదేవి, గుబ్బల మాణిక్యాలరావు ఉపాధి హామీ పథకంలో కాల్వ పూడికతీత పనులు పాల్గొనే సమయంలో ఆకస్మికంగా టాటా ఎస్ అల్ట్రా వాహనం ఢీకొన్న కారణంగా ఇద్దరు మహిళలు స్పాట్లోనే చనిపోగా, గుబ్బల మాణిక్యాలరావు చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించడం జరిగింది. ఇప్పటివరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చనిపోయినవారికి 50 వేల రూపాయలు మాత్రమే ఎక్స్‌గ్రేషియా గా అందజేసేవారు. సంఘటన వివరాలను తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, ఆ శాఖ కమీషనర్ మానవతా దృక్పథంతో పేద ప్రజల సంక్షేమాన్ని, ఉపాధిహామీ కూలీల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రెండు లక్షల రూపాయలకు ఎక్స్‌గ్రేషియా పెంచి ఉత్తర్వులను జారీ చేయడం జరిగినది. దీనికి సంబంధించి కడలి పావని, గుబ్బల గంగాదేవి, గుబ్బల మాణిక్యాలరావు కుటుంబ సభ్యులకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి ఒక్కొక్కరికి రెండేసి లక్షల రూపాయలు చొప్పున మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ కుమార్, నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు వారి ఇంటి వద్దనే అందజేయడం జరిగింది. వారిలో కడలి పావని



ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకంలో నమోదు చేసుకొని యున్నందున వారికి రెండేసి లక్షలు చొప్పున అదనంగా నాలుగు లక్షల రూపాయలు అందనున్నాయి. గుబ్బల గంగాదేవి, వారి భర్త అయినటువంటి శ్రీ గుబ్బల మాణిక్యాలరావు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో మాత్రమే నమోదు అయి ఉన్నందున వారి ఇరువురికి రెండేసి లక్షల రూపాయలు చొప్పున నాలుగు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ పథకం ద్వారా అందనున్నాయి. వారికి భీమా కంపెనీ నుండి అందవలసిన పరిహారం కూడా త్వరలో పరిష్కారం అయ్యేటట్లు ఈ సందర్భంగా తెలిపారు. బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేసే సమయంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ కెసిహెచ్ అప్పారావు, నరసాపురం ఆర్డీవో దాసి రాజు, ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాణి, తహసీల్దార్ రాజ్ కిషోర్, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే వర్గీకరణ సాధ్యమైంది

**తణుకు, ఏప్రిల్ 17 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు జీవితాంతం మాదిగలు రుణపడి ఉంటారని కూటమి నాయకులు పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటానికి చంద్రబాబునాయుడు బాసటగా నిలిచారని అన్నారు. కేవలం కూటమి ప్రభుత్వంలోనే మాదిగలకు న్యాయం జరిగిందన్నారు. ఈ మేరకు గురువారం తణుకు కూటమి కార్యాలయంలో ఏఎంసీ ఛైర్మన్ కొండేటి శివ, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్బదాసరి లాజర్, తెలుగుదేశం పార్టీ తణుకు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చదలవాడ మధుబాబు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మాదిగలను జగన్‌మోహన్‌రెడ్డి నిర్లక్ష్యం చేశారని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు ఎస్సీ




వర్గీకరణ కోసం కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాజీవ్ రంజాన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికలపై కేబినెట్ ప్రకారం 200 పాయింట్లు రోస్టర్ అమలుకు నిర్ణయించిందన్నారు. ఎస్సీ ఉప కులాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గంలోని ఎస్సీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 20వ తేదీన కైకలూరులో కొల్లేరు ప్రజలు సమావేశం

**కైకలూరు ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) :** ఇటీవల కొల్లేరు అంశంపై సుప్రీంకోర్టులో జరిగిన వాదోపవాదనలు గురించి కొల్లేరు ప్రజలకు వివరించేందుకు ఈనెల 20వ తేదీ అనగా ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నందు రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ భలే యేసు రాజు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఢిల్లీ పర్యటనలో జరిగిన కొల్లేరు అంశంపై ప్రజలకు వివరించడం జరుగుతుందని యేసు తెలిపారు.కావున ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు జిల్లా కొల్లేరు గ్రామాలైన అన్ని గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు,గ్రామ పెద్దలు పార్టీలకు అతీతంగా రావలసిందిగా యేసు కోరారు.

## ఎంపీడీవో కార్యాలయం నందు సర్వసభ సమావేశం

**మొగల్తూరు ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) :** ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం ప్రభుత్వ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సర్వసభ సమావేశంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు మాట్లాడుతూ పేరుపాలెం బీచ్ కి గుడ్ ఫ్రైడే శుక్రవారం రోజు వచ్చు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్డీవో దాసి రాజ అన్నారు దూర ప్రాంతాల నుండి క్రైస్తవ భక్తులు ప్రత్యేక వాహనాలతో పేరుపాలెం బీచ్ కి ప్రతి ఏడాది లక్షలాదిమంది భక్తులు వచ్చి సముద్ర స్థానం ఆచరించి దీక్షలు విరమించడం జరుగుతుంది బీచ్ ప్రాంతానికి వచ్చే భక్తులకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వ శాఖ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ సమావేశంలో నర్సాపురం డి.ఎస్.పి జి శ్రీ వేద ట్రైనింగ్ డిఎస్పి కే మానస ఎస్సై జి వాసు మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ ఎంపీడీవో త్రిశూలపాణ ఈ ఓ పి ఆర్ డి మేడిది నవీన్ కిరణ్ ప్రభుత్వ శాఖ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## షెడ్యూల్ కులాలు రుణాలకు దరఖాస్తు చేసుకోండి.

**అత్తిలి – ఏప్రిల్ 17 ( ప్రభాత వార్త ):** షెడ్యూల్డ్ కులాల వారు రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని అత్తిలి ఎంపిడిఓ పి శ్యామ్యూల్ కోరారు. అభ్యర్థులు 50 సంవత్సరాలు లోపు వా రై ఉండి, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని అన్నారు.కుల ధ్రువీకరణ పత్రం విద్యార్హత నకలు పత్రాలు అభ్యర్థుల పాస్పోర్ట్ ఫొటోలతో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.మే 10 లోగ గ్రామా సచివాలయాలలో ఆన్లైన్ లో దరక్షతు చేసుకోవాలని కోరారు. 2లక్షల యాభై వేల రూపాయల నున్ని 2.95 లక్షల కు లక్ష రుపాయలు సబ్సిడీ ఇస్తారని తెలిపారు. టైపు -2 లో 3 లక్షల 10 వేల నుండి 5 లక్షల కు 40 శాతం సబ్సిడీ ఇస్తారని తెలిపారు .టైపు -3 లో 20 లక్షలకు 8 లక్షలు సబ్సిడీ ఇస్తారని తెలిపారు .రవాణా పథకంలో 3 లక్షల నుండి 10 లక్షలకు 40 శాతం నుండి 50 శాతం సబ్సిడీ ఇస్తారని తెలిపారు. వ్యవసాయ పథకానికి 10 లక్షలకు 4 లక్షలు సుబ్సిది థొ 5 గురుకి గ్రూప్ గా 10 డ్రోన్లు లు మంజూరు చేస్తారని తెలిపారు. లబ్ధి దారులు ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ కోరారు.

# నా మాటలను వక్రీకరించి ప్రచారం చేశారు

**-నా ఇంటిపై రౌడీ మూకలు దాడి చేశారు**
**-శ్రీనివాసవర్మ పశువు కంటే హీనంగా వ్యవహరిస్తున్నారు**
**-తణుకులో మాజీ మంత్రి కారుమూరి వ్యాఖ్యలు**



తణుకు, ఏప్రిల్ 17(ప్రభాత వార్త): తాను మాట్లాడిన మాటలను వక్రీకరించి ఎడిటింగ చేసిన కూటమి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే గుంటూరు కింది నుంచి బయటకు లాగి కొడతారని, గుంటూరు పైనుంచి నరికి పడేస్తారని రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారని తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన పేర్కొన్నారు. తణుకు నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం తణుకులోని సీఎం ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా కారుమూరి వెంకటనాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అత్తిలి ఎంపీపీ ఎన్నికల సమయంలో వైసీపీకు చెందిన ఎంపీటీసీ సభ్యులను బయటకు రానీయకుండా రౌడీమూకలను పంపించి తన ఇంటిపైకి దాడికి యత్నించారని ఆరోపించారు. కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బీసీ మంత్రులను పశువులతో పోల్చిన ఆయన పశువు కంటే హీనం అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలపై దాడులు చేసి హత్యలు చేసిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. నరసాపురం ఎంపీలుగా ఎంతో మంది ఉద్దండులు పని చేస్తే వార్డు సభ్యుడికి ఎక్కువ, పంచాయతీ సర్పంచికి తక్కువ అన్నచందంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. తాను రూ. వందల కోట్లు అవినీతి చేశానని చెబుతున్న కూటమి నాయకులు నిరూపించాలని సవాలు విసిరారు. వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్‌రాజు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చెల్లం ఆనందప్రకాష్, వైసీపీ నాయకులు పెండ్ర వీరన్న, తణుకు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొగల్తూరు పంచాయతీ పరిధిలో పోషణ పక్వడ్ కార్యక్రమం నిర్వహణ

మొగల్తూరు ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) సిపిడిఓ బి ఊర్మిళ ఆదేశాల మేరకు గురువారం పాలకమ్మ చెరువు అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా బరువు తక్కువ పిల్లలకు ఆకలి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు పౌష్టికాహారం గురించి రక్తహీనత వలన అనర్ధాలు రక్తహీనత రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సెల్ ఫోన్ ఎక్కువగా వాడటం వల్ల కలిగే నష్టములు గురించి బాలివాహాలు వల్ల నష్టాలు గురించి శక్తి యాప్ గురించి తదితర విషయాలు తల్లులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు

## శిశు సంరక్షణ, బాలింతల పోషణ పై అవగాహన పెంచుకోవాలి



ఆచంట, ఏప్రిల్-17, ప్రభాతవార్త: నవజాతి శిశు సంరక్షణ బాలింతల పోషణపై అవగాహన పెంచుకొని ఆరోగ్యం గా ఎదగాలని ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి అన్నారు. పోషక పక్వాడ కార్యక్రమం పై మండల స్థాయి పోషకా పక్షోత్సవాలు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా పెనుమంట్ర సిడిపిఓ ఏ కృష్ణకుమారి మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహారం లోపం లేకుండా తొలి 1000 రోజులు సంరక్షణ అత్యంత కీలకమన్నారు.

## లారీని ఢీ కొట్టిన కారు : ఒక విద్యార్థి మృతి ఏడుగురికి గాయాలు



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: స్విఫ్ట్ డిజైర్ కారు అతివేగంతో వచ్చి లారీని ఢీ కొనడంతో ఒకరు మృతి చెందగా ఏడుగురికి గాయాలు అయిన ఘటన జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి జాతీయ రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాడువాయి జాతీయ రహదారిపై అశ్వరావుపేట వైపు నుంచి వస్తున్న లారీని జంగారెడ్డిగూడెం నుండి వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు అదుపుతప్పి లారీ ను ఢీకొనడంతో సంఘటనా స్థలంలో టీ.నర్సాపురం మండలం మెట్టగూడెంకు చెందిన కోమటి స్వామి అనే యువకుడు మృతి చెందగా ఏడుగురికి యువకులకు గాయాలు కావడంతో 108 అంబులెన్స్ లో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. యువకులు తెలిపిన వివరాలు ప్రకారం జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల లో నివసిస్తున్న యువకులు తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. అయితే ఎనిమిది మంది విద్యార్థులు కార్ తీసుకొని విద్యార్థుల్లో ఒక విద్యార్థి స్వస్థలం భద్రాచలం కాగా అతని పుట్టినరోజు సందర్భంగా భద్రాచలం వెళుతుండగా తాడువాయి జాతీయ రహదారిపై అదుపుతప్పి లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని యువకులు తెలిపారు.

## జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బాలరాజు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. పోలవరం నియోజకవర్గం ఎస్టీ కాన్స్టెన్సీ కొంచెం వెనకబడిన నియోజకవర్గం కావున, జెడ్పి చైర్ పర్సన్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని కోరారు. కొన్ని ప్రాంతాలలో త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న వారికి వాటర్ ట్యాంక్, నీటి సౌకర్య కలెక్షన్స్ మంజూరు చేయాలని కోరారు.

# గురువులకే గురువు డాక్టర్ సర్వేపల్లి..



భీమవరం ఏప్రిల్ 17 ప్రభాతవార్త : గురువులకే గురువు డా సర్వేపల్లి రాధాకృష్ణన్ అని, ఆయన జీవితం ఓ స్ఫూర్తి పాఠమని, వృత్తి రీత్యా, వ్యక్తిత్వ రీత్యా, సంస్కార రీత్యా సర్వేపల్లి మహోన్నతుడని జనసేన రాష్ట్ర నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సర్ సివి రామన్ స్కూల్లో డా సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శం సర్వేపల్లి అని అన్నారు. న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు, తెలుగు పండితులు కలిగొట్ల గోపాల శర్మ మాట్లాడుతూ ఎదుటివారికి బోధించటం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని మనసా వాచా నమ్మి, ఆచరించిన వ్యక్తి సర్వేపల్లి అని, కష్టమైన అంశాన్ని కూడా విద్యార్థులకు అతి సులభంగా బోధించేవారాయన అని, ఉపాధ్యాయుడి బాధ్యత ఎప్పుడూ గురుతరమైనదేనని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 30 మంది విద్యార్థులకు సర్వేపల్లి జీవిత చరిత్రపై పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశామన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పెండ్యాల సరిత, ఉపాధ్యాయులు రాధ, కే పార్వతి విద్యార్థులు పాల్గొన్నారు.

# కందుకూరు పురస్కారం అందుకున్న మానాపురం సత్యనారాయణ



పోడూరు, ఏప్రిల్-17, ప్రభాతవార్త:: కందుకూరి పురస్కారాన్ని మానాపురం సత్యనారాయణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా అందుకున్నారు. వీరేశలింగం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో తెలుగు రంగస్థలం దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముగ్గురకు రాష్ట్ర కందుకూరి పురస్కారాలను ,107 మందికి జిల్లా కందుకూరు పురస్కారాలను అందజేశారు .పాలకొల్లు కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణ జిల్లా కందుకూరు పురస్కారాన్ని మంత్రి కందుల దుర్గేష్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ ,ఆంధ్ర ప్రదేశ్ చలనచిత్ర టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ హిమాంషిశుక్లా తదితరులు పాల్గొన్నారు. జిల్లా కందుకూరి రంగస్థలం పురస్కారాన్ని అందుకున్న మానాపురం సత్యనారాయణ ను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు ప్రత్యేకంగా అభినందించారు. మానాపురం సత్యనారాయణ నుఅభినందించిన వారిలో పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కేవీ కృష్ణ వర్మ, గౌరవాధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు చౌదరి, ఉపాధ్యక్షులు డాక్టర్ కెఎస్పిఎన్ వర్మ, విటాకుల రమణ, జక్కంపూడి కుమార్, కొనిజేటి గుప్త, దాసరి నాని ,రెడ్డి వాసు, షేక్ పీర్ సాహెబ్, సోమంచి శ్రీనివాస శాస్త్రి, నడపని శ్రీనివాస్, అంగర వీరభద్ర కుమార్, కొల్లి కొండ ప్రసాద్, జి ఎస్ ఎన్ రవి, పట్టణ నటీనట సంక్షేమ సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ తాళాబత్తుల వెంకటేశ్వరరావు, అధ్యక్షులు గుడాల హరిబాబు ,కొంతేరు యూత్ క్లబ్ కార్యదర్శి గంటా ముత్యాలరావు నాయుడు తదితరులు అభినందించారు.

## కమ్యూనిటీ హెల్త్ అధికారులకు జీతాలు మంజూరు చేయాలి

పెనుమంట్ర, ఏప్రిల్-17, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో కమ్యూనిటీ హెల్త్ అధికారులుగా పనిచేస్తున్న తమకు జీతాలు తక్షణం మంజూరు చేయాలని పెనుమంట్ర ప్రభుత్వ ఆసుపత్రి ఎంఎల్ హెచ్ పి, కమ్యూనిటీ హెల్త్ అధికారుల సంఘం జిల్లా జాయింట్ ట్రెజరర్ జి సత్య స్వరూప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ నిబంధనలు ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23% వేతన సవరణ జరగాలని అన్నారు. పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలన్నారు. ఈపీఎఫ్ పునరుద్ధరించాలని, క్లినిక్ బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని, ఎఫ్ ఆర్ ఎస్ నుండి సిహెచ్ వో లను మినహా ఇంపు ఇవ్వాలన్నారు. హెచ్ఆర్ పాలసీలను, ఇంక్రిమెంట్ ట్రాన్స్ఫర్, పితృత్వ సెలవులు అమలు చేయాలన్నారు. గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్న సిహెచ్ వో లను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మత్తు పదార్థాల జోలికి వెళితే భవిష్యత్ అంధకారం .. సిఐ నాగరాజు




భీమవరం ఏప్రిల్ 17 ప్రభాతవార్త :విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని వన్ టౌన్ సిఐ ఎం నాగరాజు అన్నారు. భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈగల్ ఎన్ జీవో ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణపై ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ నాగరాజు మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈగల్ ఎన్ జీవో చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల నివారణపై ఉక్కుపాదం మోపిందని, అన్ని కళాశాలలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# అభినందనలు



అత్తిలి – ఏప్రిల్ 17 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు దాసం ప్రసాద్ కి అత్తిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమి తులైన సందర్భంగా తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, పట్టణ జనసేన అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్ , తణుకు మండలం అధ్యక్షులు చిక్కాల వేణు , ఇరగవరం మండలం అధ్యక్షులు అకేటి కాశీ జనసేన నాయకులు, కార్యకర్తలు దాసం ప్రసాద్ కి అభినందనలు తెలియజేసారు.

## ఘనంగా శ్రీ వరసిద్ధి వినాయక వార్షికోత్సవం



పెనుమంట్ర, ఏప్రిల్-17, ప్రభాతవార్త: మండలంలోని సత్యవరం గ్రామంలో వేంచేసిన శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం ఏడవ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి పాల చిట్టిబాబు (రవి) విజయ దంపతులచే లక్ష్మీ గణపతి హెూమం, పూర్ణహుతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. అంతకుముందు ఉదయం పంచలోహ ఉత్సవ మూర్తికి పల్లకి సేవ, పంచామృత అభిషేకాలు జరిగాయి. మధ్యాహ్నం భారీ అన్న సమారాధనలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఈకేవైసీ చేయించుకోవాలి

**లేదంటే "మే" నెల రేషన్ కట్**



ఆచంట, ఏప్రిల్-17, ప్రభాతవార్త: ఆచంట మండలంలో ఈ కేవైసీ పెండింగ్ ఉన్న రేషన్ కార్డుదారులు అందరూ ఈనెల 25వ తేదీ లోపు తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలని తాసిల్దార్ జి కనకరాజు సూచించారు. గురువారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ పీకే వేసి పెండింగ్ ఉన్న రేషన్ కార్డుదారులు తక్షణం ఈ కేవైసీ చేయించుకోకుంటే "మే" నెల రేషన్ ఇవ్వబడుదని ఆయన తెలిపారు. రేషన్ కార్డు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యధావిధిగా రేషన్ తీసుకోవాలని కోరారు.

## దాసం కు అభినందనలు



అత్తిలి – ఏప్రిల్ 17 ( ప్రభాత వార్త ):అత్తిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన జనసేన మండల అధ్యక్షుడు దాసం ప్రసాద్ ను పలువురు అభినందించారు. అత్తిలి మండలం లో జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గుర్తింపు పొందారు. పలువురికి సహాయం చేయటంలో దాతృత్వాన్ని చాటుకున్నారు. తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ చైర్మన్ గా నియమితులైన దాసం ను అభినందించారు.

## మొగల్తూరు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ ధర్నా



మొగల్తూరు ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) నల్ల వారి తోటలో ఉపాధి హామీ పథకం పనిలో ప్రమాదవశాత్తు మరణించిన ఉపాధి కూలీలకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా వెంటనే ప్రకటించాలని సంఘటన జరిగిన 24 గంటలైనా స్పందించని రాష్ట్ర ప్రభుత్వం అధికారులు సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాల్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి హామీ పనులు చేస్తుండగా ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను గురువారం పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పని చేస్తున్న కార్మికులపై మినీ వ్యాన్ దూసుకుని వెళ్లడంతో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు గుబ్బల మాణిక్యాలరావు గుంటూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు ఒకే కుటుంబంలో భార్యాభర్త మరొక మహిళ చనిపోయారు గుడాల సత్యనారాయణ భీమవరం ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఇది చాలా దురదృష్టకరం మరియు విషాదకరం అయినా వీరి కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎటువంటి సహకారం అందకపోవడం చాలా బాధాకరమన్నారు ఒక ప్రక్క జరిగింది విషాదకరం మరో ప్రక్క ప్రభుత్వం స్పందించలేదంటే ఇంతకంటే నిర్లక్ష్యం మరొకటి లేదన్నారు పోస్టుమార్టం నిమిత్తం ఖర్చులు గుంటూరు నుండి డెడ్ బాడీ ను తరలించేందుకు అంబులెన్సుకు అయినా ఖర్చులు గాని బాధిత కుటుంబాలు అప్పుచేసి భరించవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు వీరు జాతి ఉపాధి హామీ పథకంలో పని చేస్తుండగా ప్రమాదం జరిగితే రాష్ట్రప్రభుత్వం అధికారులు స్పందించకుండా చోద్యం చూస్తున్నారన్నారు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు అల్ట్రాటెక్ లో ప్రమాదం జరిగితే యాజమాన్యం ప్రాణాలు కోల్పోయిన వారికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు గతంలో నల్ల వారి తోటలో ఆక్వా పరిశ్రమలో ప్రమాదం జరిగితే ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించారు వీరి పట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన చెందారు ప్రభుత్వం వెంటనే చనిపోయిన వారికి ఎక్స్గ్రేషియా 10 లక్షల రూపాయలు గాయపడిన వారికి మెరుగైనచికిత్స కోసం లక్షల రూపాయలు ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ ప్రభుత్వాన్ని కోరారు ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళాం అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ భీమవరం సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీ ముత్యాలమ్మ నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం



మొగల్తూరు ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) ముత్యాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చింతరేవు గ్రామంలో బుధవారం ఉదయం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి నూతనఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు చింత రేవు మరియు పలు గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి సుమారుగా 50 లక్షలు నిధులు సేకరించి ఆలయం పూర్తి చేయాలని కమిటీ సభ్యులు తెలియజేశారు.గ్రామం నుండి శిల్పులు మరియు భక్తులు సహకారంతో ఆలయాన్ని తొందరగా పూర్తి చేయాలని కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, నరసాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగ రాయుడు (నాని), గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కర్రి వీరస్వామి, కొల్లాటి బాలకృష్ణ, కొల్లాటి పెంటయ్య, కొల్లాటి మూలస్వామి, పెద సింగ్ వాసు తో పాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ కార్యక్రమం



పోడూరు, ఏప్రిల్-17, ప్రభాతవార్త: మండల కేంద్రం పోడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ కే మోహన రాణి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యురాలు డా.వాసవి ఆధ్వర్యంలో మాల్ న్యూట్రిషన్, పిల్లలకు ఆకలి పరీక్షలు నిర్వహించారు. తల్లులకు, పిల్లలకు ఏ ఆహారం తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వంశీ కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ



జీలుగుమిల్లి, ఏప్రిల్-17, ప్రభాతవార్త: బెల్ట్ షాపు వలన అనారోగ్యంతో మృతి చెందిన వంశీ కుటుంబాన్ని మండల బిజెపి నాయకులు గురువారం పరామర్శించారు. జీలుగుమిల్లి మండలం పాలచర్ల రాజవరం గ్రామంలోని ఇటీవల మృతి చెందిన కాకాని వంశీ వయస్సు (22)సం.వారి కుటుంబ సభ్యులను పాలచర్ల రాజవరం గ్రామంలో ఇంటి వద్ద భాజపా నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సంఘటన పైన పలువురు మహిళలు పలు ఆరోపణ చేశారు. నేటి వరకు కూడా గొలుసు దుకాణాలను తొలగించుకుపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటన పైన చింతిస్తున్నామని, ఇటువంటివి పూనరావృతం కాకుండా చూస్తామని వారన్నారు. జిల్లా ఉన్నతాధికారులతోనూ సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, మండల బిజెపి గౌరవ అధ్యక్షులు కొండపల్లి దుర్గాప్రసాద్, జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, మండల సెక్రెటరీలు సుబ్బారెడ్డి, ఎన్ లక్ష్మణ్ మండల ఉపాధ్యక్షులు భీమిరెడ్డి సత్యవర ప్రసాద్ రెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముడిచెర్లలో గ్రామపంచాయతీలో లీకేజ్ కి ప్రభాతవార్తకు స్పందన...



లింగపాలెం ఏప్రిల్ 17ప్రభాతవార్త...ముడిచెర్లలో 15వ తేదీన పైప్ లైన్ లీకేజ్ అనే వార్త ప్రచురణ అవడంతో ముడిచెర్ల సర్పంచ్ రావి రమాదేవి కొండయ్య వెంటనే స్పందించి పైప్లైన్ లీకేజ్ వేయించడం జరిగింది.

## పారిశుధ్యం పై అవగాహన సదస్సు..




లింగపాలెం ఏప్రిల్ 17 ప్రభాతవార్త..., కమిషనర్ ఆదేశాల మేరకు సాలిడ్ వెల్త్ మేనేజ్మెంట్ విషయమై ఎర్రంపల్లి గ్రామంలో 16 వ తేదీన చింతలపూడి మండలం 17వ తేదీన లింగపాలెం టీ నర్సాపురం మండలాలకు ఎర్రంపల్లి ఎస్ డబ్ల్యూ ఎం షెడ్డు నందు పారిశుద్ధ్యం పై పంచాయతీ కార్యదర్శులకు పారిశుద్ధ్య కార్మికులకు పారిశుద్ధ్యం పై అవగాహన సదస్సు జరిగింది ఈ సందర్భంగా లింగపాలెం టీ నర్సాపురం విస్తరణ అధికారులు జేయం రత్నకుమార్ శ్రీనివాస్ డిపిఆర్సిసి శ్యామల రావు మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో ఉన్న పరిశుద్ధ కార్మికులు పొడి చెత్త తడి చెత్త వేరు వేరు చేసి డబ్బింగ్ ఆడ్లకు తరలించాలని అక్కడినుండి ఎరువులు ఎర్రలు తో సంపద తయారుచేసి ఆ ఎరువులు రైతులకు కొనుగోలు చేయాలని అప్పుడే పంచాయతీకి ఆదాయం పెరుగుతుందని తద్వారా గ్రామపంచాయతీలో ఈ సమస్య ఉండదని అన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్లి పొడి చెత్త వేరే టబ్లో తడి చెత్త వేరే టబ్బులో వేయి యాలని గ్రామాల్లో పని చేసే కార్మికులకు ఒకటవ తేదీన జీతాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి విస్తరణ అధికారి జేఎం రత్నకుమార్ టి నర్సాపురం విస్తరణ అధికారి శ్రీనివాసరావు. సర్పంచ్ కొమ్ము అగ్నేశమ్మ. ఉప సర్పంచ్ జంగా చెన్నకేశవరెడ్డి. డిపిఆర్సి శ్యామలరావు. మండల రిసోర్స్ కోఆర్డినేటర్స్ ప్రభుదాస్.రాంబాబు. కార్యదర్శులు. పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు

## స్వచ్ఛందంగా రైతులు పంట బోధి పూడిక తీత పనులు ప్రారంభం



మొగల్తూరు ఏప్రిల్ 17 (ప్రభాతవార్త) కొత్త కాయల తిప్ప గ్రామంలో గురువారం ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో ఒకటో నెంబర్ పంట బోధి పూడిక తీత పనులు కొత్త కాయలు తిప్ప గ్రామ రైతులు ఈ పంట బోధి ఆయకట్టు భూములకు సాగునీరు రాక రైతులు ఇబ్బంది పడడంతో ఆయికట్టు రైతులు కల్పించుకొని స్వచ్ఛందంగా పూడికతీత గుర్రపు డెక్క తూటు పనులు ప్రారంభించారు

# పోలవరం పరిహారం ఇంకెన్నాళ్లు




వేలేరుపాడు, ఏప్రిల్ 17, ప్రభాత వార్త : పోలవరం నిర్వాసితుల దీనగాథ వర్ణనాతీతం అని చెప్పవచ్చు, నిర్వాసితుల ఎదురుచూపులు ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఎదురుచూపులు గానే మిగిలిపోతున్నాయి అనేది వాస్తవం. 15 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిర్వాసితులకు కూటమి ప్రభుత్వంలో 2025 జనవరి మూడో తారీఖున 983 కోట్లు జమ చేస్తూ ఎదురుచూపులను పటాపంచలు చేసినప్పటికీ పెండింగ్లో ఉన్న 100 మందికి పైగా నిర్వాసితులకు నిరాసే మిగిలించిందని చెప్పవచ్చు. కొంతమందికి ఆర్ అండ్ ఆర్ మరి కొంతమందికి స్ట్రక్చర్ నిధులు విడుదల చెల్లించాల్సి ఉంది. నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ ఇంకా పెండింగ్లో ఉన్నటువంటి వంద మందికి పైగా నిర్వాసితులకు నిధులు విడుదల చేయలేదు. ఇదిలా ఉండగా వాళ్లకి రావలసినటువంటి నష్టపరిహారం వస్తుందో రాదో పెండింగ్ పడిందో ఏమో ఏమీ అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. ఇచ్చిన జిరాక్స్ లను మళ్లీ మళ్లీ ఇస్తూ విసిగిపోతున్నారు, తామిచ్చినటువంటి జిరాక్స్ లు సక్రమంగా అందాయా లేదా అనే అయోమయంలో కూడా ఉన్నారు. "పోలవరం పరిహారం ఇంకెన్నాళ్లు" అంటూ పెండింగ్ నిధులు విడుదల చేసి ఎదురుచూపులకు విముక్తి కలిగించాలని నిర్వాసితులు కోరుచున్నారు.

## 'అఖండ 2' యాక్షన్ ప్లాన్

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా తన బ్లాక్ బస్టర్ హిట్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రం అఖండ 2 కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం మొదటి భాగానికి సీక్వెల్‌గా వస్తుండగా పాన్ ఇండియా లెవెల్లో దీనిపై సాలిడ్ బజ్ నెలకొంది. అయితే ఈ చిత్రం కోసం బోయపాటి శ్రీను మరింత కేర్‌ని స్క్రిప్ట్ నుంచి చాలా అంశాల్లో తీసుకుంటున్నారు. ఇక బోయపాటి సినిమాల్లో యాక్షన్ ఎపిసోడ్స్‌కి ఒక సెపరేట్ ట్రాక్ రికార్డు ఉంటుంది. ప్రతీ సినిమాకి కూడా కొత్త కొత్త యాక్షన్ ఎపిసోడ్స్‌ని తాను డిజైన్ చేయించుకుంటారు.



ఇలా అఖండ 2 యాక్షన్ సీక్వెన్స్‌లపై కూడా క్రేజీ టాక్ వినిపిస్తుంది. దీనితో ఈ మొత్తం సినిమాకి నాలుగు స్టంట్ డైరెక్టర్స్ వర్క్ చేస్తున్నారట. రామ్ లక్ష్మణ్ సోదరులు అలాగే పీటర్ హెయిన్ సహా మరో ప్రముఖ స్టంట్ మాస్టర్ రవి వర్మలు అఖండ 2లో యాక్షన్‌లు తెరకెక్కిస్తున్నారట. అయితే వీరిలో రవి వర్మతో బోయపాటి మరింత స్పెషల్‌గా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. గతంలో సరైనోడులో కూడా రవివర్మ సాలిడ్ వర్క్ అందించారు. రామ్ చరణ్‌తో ధృవ సినిమాకి కూడా తాను వర్క్ చేశారు. సో ఇలా అఖండ 2లో యాక్షన్ ఎపిసోడ్స్ కూడా వేరే లెవెల్లో బోయపాటి ప్లాన్ చేస్తున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది.

## 'డియర్ ఉమ' ప్రిరిలీజ్

తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా డియర్ ఉమ అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రచయిత, నిర్మాత, హీరోయిన్ సుమయ రెడ్డి మాట్లాడుతూ, అనంతపూర్ నుంచి వచ్చినందుకు చాలా గర్వంగా ఉంది. కొబ్బరికాయ కొట్టినప్పటి నుంచి గుమ్మడి కాయ కొట్టే వరకు సపోర్ట్ చేసిన మీడియాకు థాంక్స్. మీడియానే మా ఈవెంట్‌కు ముఖ్య అతిథి. సాయి రాజేష్ గారు నేను చెప్పాల్సిందంతా చెప్పేశారు. తెలుగమ్మాయిలు ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి ఎక్కువగా వస్తున్నారు. నేను ఓ అడుగు ముందుకు వేసి సినిమాని నిర్మించాను. అందరూ నాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. నేను రాసిన, తీసిన షార్ట్ ఫిల్మ్‌కు మంచి ఆదరణ దక్కింది. ఆ తరువాత సాయి రాజేష్ గారితో మళ్లీ డియర్ ఉమకు పని చేశాం. నాకు అండగా నిలిచిన మధు, చక్రవర్తిలకు థాంక్స్. నవీన్ వల్లే రదన్ మా ప్రాజెక్టులోకి వచ్చారు. ప్రతీ ఒక్కరూ వారి వారి డ్రీమ్ ప్రాజెక్టుకి పని చేసినట్టుగానే వర్క్ చేశారు. ప్రతీ మగాడి విజయం వెనుక ఆడది ఉన్నట్టే.. ప్రతీ అమ్మాయి విజయం వెనకాల ఓ అబ్బాయి ఉంటాడు. నగేష్ ఈ ప్రాజెక్ట్ స్టార్టింగ్ నుంచీ నాతో పాటే ఉన్నారు. మీ కోసం మీరు నిలబడకపోతే, మీ కోసం ఎవరూ నిలబడరు. ఎంతో కష్టపడి ఈ ప్రాజెక్ట్‌ను ఇక్కడి వరకు తీసుకు వచ్చాను. ఏప్రిల్ 18న మా చిత్రం థియేటర్లోకి రాబోతోంది. అందరూ చూసి సినిమాని విజయవంతం చేయండి అని అన్నారు. పృథ్వీ అంబర్ మాట్లాడుతూ, డియర్ ఉమ సినిమాకు పని చేయడం ఆనందంగా ఉంది. నాకు ఎంతో సపోర్ట్ చేసిన టీంకు థాంక్స్. నా దియా చిత్రాన్ని ఇక్కడ అందరూ ఆదరించారు. మొదట్లో తెలుగు అంతగా అర్థం అయ్యేది కాదు. ఇప్పుడు తెలుగు నేర్చుకుంటున్నాను. సుమయ రెడ్డి ఈ చిత్రం కోసం చాలా కష్టపడింది. డియర్ ఉమ సినిమాను ఏప్రిల్ 18న అందరూ చూడండి అని అన్నారు. డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ, డియర్ ఉమ



చిత్రం కోసం మా టీం అంతా చాలా కష్టపడింది. బుర్రకథ చిత్రానికి అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేశాను. అక్కడే సుమయ రెడ్డిని కలిశాను. ఆ తరువాత ఓ షార్ట్ ఫిల్మ్‌కి పని చేశాం. కరోనా టైంలో సుమయ రెడ్డి ఓ కథ రాశారు. అది నాకు చాలా నచ్చింది. అలా డియర్ ఉమ చిత్రం మొదలైంది. మేం ఈ కథను నమ్మి చాలా మంది వద్దకు తిరిగాం. కానీ కథలో చాలా మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చింది.



ప్రగ్యా జైస్వాల్ మోడల్‌గా, నటిగా బాగా ఫేమస్. ఆమె తెలుగు, తమిళం, హిందీ భాషా చిత్రాలలో ఎక్కువగా నటిస్తుంది. ఆమెకు చిన్నప్పటి నుంచి నటన, నాటకాల పట్ల మక్కువ ఎక్కువ. తెలుగు కంచె, ఓం నమో వెంకటేశాయ, జయజానకి నాయక, అఖండ, వంటి విజయవంతమైన సినిమాల్లో నటించింది. తెలుగు తన నటనకి అవార్డులు కూడా అందుకుంది. తాజాగా ఆమె షేర్ చేసిన సోషల్ మీడియాలో

## మోడల్‌గా, నటిగా ఫేమస్ 'ప్రగ్యా జైస్వాల్'

ట్రెండ్ అవుతున్నాయి. 12 జనవరి 1988న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్‌లో జన్మించింది ప్రగ్యా జైస్వాల్. ప్రంజూల్ జైస్వాల్ అనే సోదరి కూడా ఈమెకు ఉంది. పుణెలోని సింబయాసిస్ లా స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసింది. సింబయాసిస్ యూనివర్శిటీలో చదువుతున్న సమయంలో ఆమె వివిధ అందాల పోటీల్లో పాల్గొని విజయ వంతమైన మోడల్‌గా మారింది. 2014లో కళ, సాంస్కృతిక రంగంలో ఆమె సాధించిన విజయానికి సహజీవన సాంస్కృతిక పురస్కారాన్ని అందుకుంది. అందాల పోటీ ఫెమినా మిస్ ఇండియా 2008 ద్వారా మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డ్యాన్సింగ్ క్వీన్ మరియు మిస్ ఫ్రెండ్ ఎర్త్ టైటిల్‌లను గెలుచుకుంది.

## 'చౌర్య పాఠం' ట్రైలర్ లాంచ్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. సాంగ్స్ సూపర్ హిట్‌అయ్యాయి. సమ్మర్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్య పాఠం ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. మేకర్స్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత త్రినాథ్ రావు నక్కిన మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కారణాలు ఏమైనా ఈ మధ్యకాలంలో ఆడియన్స్ థియేటర్స్ రావడం తగ్గింది. ఇలాంటి సమయంలో అంతా కొత్త వారితో సినిమా చేయడం అనేది ఒక సాహసమే. అలాంటి సాహసం ఈ సినిమాతో చేశాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నిర్మాత అసలు కష్టాలు అర్థం అయ్యాయి. నిర్మాత మీద విపరీతమైన గౌరవం పెరిగింది. మౌత్ పబ్లిసిటీపై నమ్మకంతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. మేము వయసుకు వచ్చాం అలానే లిమిటెడ్ థియేటర్స్‌లో రిలీజ్ తర్వాత మౌత్ టాక్‌తో ఆ సినిమా చాలా పెద్ద విజయం సాధించింది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేస్తున్నాం. దయచేసి ఆడియన్స్‌ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ సినిమా చూడండి. కార్తీక్ చెప్పిన కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. తను చెప్పిన కాన్సెప్ట్ అసలు క్రైమ్ లేని ఊరు. ఒక్క కేసు కూడా ఫైల్ అవ్వలేదు. నాకు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. దాన్ని బేస్ చేసుకుని ఒక కథ చేశాం. చోర్య పాఠం అంటే దొంగతనం చేయడానికి ట్రిక్కులు కాదు. ఒక అవసరం కోసం ఒక దొంగతనం చేయాల్సి వస్తుంది. అది చేస్తున్న ప్రాసెస్‌లో ఒక పాఠం నేర్చుకుంటాడు. ఒక టన్నల్ తవ్వి దాని గుండా వెళ్లే క్రమంలో జరిగే కథ. ఇది టెక్నికల్‌గా నన్ను చాలా ఇంప్రెస్‌చేసింది. దీనికి అద్భుతమైన లవ్ స్టోరీ రాసాడు నిఖిల్. దేవ్ జాండ్ బెస్ట్ సాంగ్స్ ఇచ్చాడు. పెద్ద సినిమా విజువల్స్ లా ఉంటాయి. జీరో లెవల్ ఆక్సిజన్ షూట్ చేశాం. ఇది ఒక డార్క్ కామెడీ ఫిలిం. టెక్నికల్‌గా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. 14 సెట్స్ వేశాం. చాలా కష్టపడి సినిమా తీశాం. అందరూ చాలా సపోర్ట్ చేశారు. రోల్ చాలా మంచి ప్రమోషనల్ సాంగ్ ఇచ్చాడు. నేను స్వయంగా రీ రికార్డింగ్ దగ్గర ఉన్నాను. చాలా అద్భుతంగా వచ్చింది. చాలామంది డిస్ట్రిబ్యూటర్స్‌కి ఈ సినిమా చూశారు. అందరూ ముక్తకంఠంతో మ్యూజిక్ డైరెక్టర్‌ని మెచ్చుకున్నారు. ప్రేక్షకులందరికీ చేతులెత్తి నమస్కరించి అడుగుతున్నాను. ఈ సినిమా కోసం థియేటర్స్‌కి రండి. చూడండి. నచ్చితే నలుగురికి చెప్పండి. మీరు సినిమా చూస్తేనే మేము సినిమా తీగలం. 25న ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. మీరంతా ఫ్యామిలీస్‌తో రండి. వాళ్ళందరికీ మంచి ఫ్యూచర్ మీరు ఇస్తారని భావిస్తున్నాను. ఇంద్ర చాలా కష్టపడ్డాడు. సినిమాలో చాలా ఎక్సలెంట్‌గా ఉంది. నిఖిల్ చాలా అద్భుతంగా ఈ సినిమా రాశాడు. ఈ సినిమాని చూసి మా అందరిని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. హీరో ఇంద్రరామ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. కంటెంట్ చాలా బాగుంది. త్రినాథ్ ధమాకాతో 100 కోట్లు సినిమా కొట్టారు. ఆయన అనుకుంటే చాలా పెద్ద స్టార్ కాస్ట్‌తో ఈ సినిమా చేయొచ్చు.





మెహ్రీన్ పిర్జాదా నయా లుక్

## 'ఎల్‌సిసి' ట్రైలర్ రిలీజ్

సినీ అభిమానులకు సంతోషకరమైన వా! యెల్ ఆర్ ఫిల్మ్ సర్క్యూట్స్ బ్యానర్‌పై లీలాధర్ రావు కోలా దర్శకత్వంలో రూపొందిన ఏ ఎల్ సీ సీ (ఓ యూనివర్సల్ బ్యాచిలర్) సినిమా ట్రెయిలర్ విడుదలైంది. కడపలోని కే.ఎస్.ఆర్.ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత డా. చంద్ర ఓబులరెడ్డి ట్రెయిలర్‌ను రిలీజ్ చేశారు. ట్రెయిలర్ చూసిన ప్రేక్షకులు



సినిమాను థియేటర్లలో చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. దర్శకుడు లీలాధర్ రావు కోలా, హీరో జె.పి నవీన్‌లకు ఈ చిత్రం విజయాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తమైంది. అదే సందర్భంలో, లీలాధర్ రావు తండ్రి జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన శివానంద స్మరణ కార్యక్రమంలో వీరిద్దరినీ సన్మానించారు. ఈ కార్యక్రమానికి కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, చిత్ర యూనిట్ సభ్యులతో సహ సుమారు 6,000 మంది హాజరయ్యారు. త్వరలో ఈ ఏ ఎల్ సీ సీ సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటడానికి సిద్ధంగా ఉంది. ఇతర చిత్ర తారాగణం: దనుష్ దేవర పోలి; శ్రీకర్ కొమాండూరి; కమల్; డి శ్రీనివాసులు రెడ్డి; శామ్ నాయక్; నేత్ర, రాజీవ్ కోలార్, ఇ. రామేశ్వరం, హరినాథ రాజు, తదితరులు. కథ,మాటలు, చిత్రానువాదం, నిర్మాత, దర్శకత్వం: లేలీధర్ రావు కోలా సంగీతం: జస్వంత్ పి సినిమాటోగ్రఫీ: యెస్ చరణ్ తేజ మేకప్: ఆరవ్.

## 'సారంగపాణి జాతకం' నుంచి ట్రైలర్


కోర్ట్ చిత్రంతో కెరీర్ బెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న వెర్సటైల్ స్టార్ ప్రియదర్శి టైటిల్ రోల్ ప్లే చేసిన చిత్రం "సారంగపాణి జాతకం". "జెంటిల్ మ్యాన్, సమ్మోహనం" చిత్రాల అనంతరం ఇంద్రగంటి మోహనకృష్ణ శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్ శరవేగంగా సాగుతున్న నేపథ్యంలో మూవీ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో ప్రియదర్శి, హీరోయిన్ రూపా కొడవాయూర్, దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, ఈ చిత్రంలో ముఖ్యపాత్రలు పోషించిన వెన్నెల కిషోర్, వైవా హర్ష, సాయి శ్రీనివాస్ వడ్లమాని, ఆదిత్య మ్యూజిక్ ప్రతినిధి నిరంజన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ సినిమా 25 తేదీన రిలీజ్ అవుతున్నది. జెంటిల్మన్, సమ్మోహనం తర్వాత మోహన్ కృష్ణతో మరోసారి సినిమా చేశాను. ఈ సినిమా అవుట్ పుట్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాను. ఈ సినిమా హిట్ కావడం గ్యారెంటీ. ప్రియదర్శి, వెన్నెల కిషోర్, వైవా హర్ష, అవసరాల శ్రీనివాస్, వడ్లమాని శ్రీనివాస్, వీకే నరేష్ ఈ సినిమాకు అస్సెట్. ఓ మంచి ఫ్యామిలీ సినిమాను డెలివరీ చేస్తున్నాం అని అన్నారు. హీరోయిన్ రూపా మాట్లాడుతూ, సారంగపాణి జాతకం గురించి చెప్పాలంటే.. నేను స్వతహాగా జాతకాలు నమ్మను.కానీ ఈ సినిమా చేసిన తర్వాత జాతకాలను నమ్మడం మొదలుపెట్టాను. విజయవాడలో డాక్టర్‌గా పనిచేసుకొందామంటే, నన్ను యాక్టర్ చేశారు. సారంగపాణి జీవితంలో ట్విస్టులు ఈ సినిమాలో వినోదాన్ని పండిస్తుంది. సారంగపాణి జాతకంతో ప్రియదర్శి హ్యాట్రిక్ కొట్టబోతున్నాడు. దర్శకుడు ఇంద్రగంటి బంగారం లాంటి వారు. తెలుగు భాష పట్ల ఎంత ప్రేమ ఉంటుందో చెప్పలేం. ఆయన సినిమాలో నటించడం గర్వంగా భావిస్తున్నాం అనిఅన్నారు. దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ, సారంగపాణి జాతకం సినిమా కామెడీ, క్రైమ్ చిత్రం. క్రైమ్ అంశంతో కామెడీ సినిమాను అందించాం. నిర్మాత కృష్ణ ప్రసాద్ ఎంతో ప్రోత్సాహం అందించారు. నేను చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన చిత్రం. మీడియా వల్ల నా సినిమాలు ప్రజల్లోకి వెళ్లాయి. ఈ సినిమాను కూడా మీడియా వీలైనంత మేరకు ప్రేక్షకులకు చేరువయ్యేలా ప్రమోట్ చేయాలని కోరుకొంటున్నాను. కేవలం తెలుగు నటీనటులు నటించిన అచ్చ తెలుగు సినిమా సారంగపాణి జాతకం. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, ఈ సినిమా ఏప్రిల్ 25వ తేదీన రిలీజ్ అవుతున్నది. ఇంద్రగంటితో పనిచేయా లనే కోరిక నెరవేరింది. ఈ టీమ్‌తో మరోసారి వర్క్ చేయాలనే కోరిక కలిగింది. మంచి టీమ్‌తో ఈ సినిమా రూపొందింది. మండు వేసవిలో చల్లని ప్రశాంత మైన వాతావరణం కలిగితే ఎంత ఆనందం ఉంటుందో.. ఈ సినిమా కూడా అలాంటి అనుభూతిని కలిగిస్తుంది.



## 'ముత్తయ్య' నుంచి సాంగ్

కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ ముత్తయ్య. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. త్వరలో ముత్తయ్య సినిమా ఈటీవీ విన్‌లో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. స్టార్ హీరోయిన్ సమంత చేతుల మీదుగా ఈ సినిమా నుంచి అరవైల పడుసోడు.. పాటను రిలీజ్ చేశారు. అరవైల పడుసోడు.. పాటను మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ రోడ్రిగ్స్ సూపర్ హిట్ ట్యూన్‌తో కంపోజ్ చేశారు. శివకృష్ణ చారి ఎర్రోజు క్యాచీ లిరిక్స్ రాయగా, విద్యాసాగర్ బంకుపల్లి ఆకట్టుకునేలా పాడారు. అరవైల పడుసోడు.. పాట ఎలా ఉందో చూస్తే, అరవైల పడుసోడు ఎగిరెగిరి పడతాడు తుమ్మాకో తంబాకో తెలవదులేండి.... ఇరవైలా ముసలోడు ఎవ్వనికీ ఇనడీదు తుండేసి బండేసె ఆగం సుండి.... ఎర్రి సోమరికాడు ఎడ్డి కొండడు కాదు జర్ర కిర్రాకు జేస్తాడు మట్టున జూడు... మళ్లీ సోపతిగాడు ఈడో ఎచ్చులపోడు ఈళ్ళు ఓతాన కూడిర్రో అంగడె సూడు.... అంటూ సాగుతుందీ పాట.

నటీనటులు: కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ, తదితరులు. టెక్నికల్ టీమ్: రచన, దర్శకత్వం: భాస్కర్ మౌర్య, నిర్మాతలు: వంశీ కారుమంచి, వృందా ప్రసాద్, బ్యానర్స్: హైలైఫ్ ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి సహ నిర్మాత: దివాకర్ మణి, అసోసియేట్ నిర్మాత: హేమంత్ కుమార్ సిఆర్, పీఆర్ఓ: జీఎస్ కె మీడియా (సురేష్ శ్రీనివాస్) సినిమాటోగ్రాఫర్: దివాకర్ మణి సంగీతం కార్తీక్ రోడ్రిగ్స్ ఎడిటర్: సాయి మురళి, సౌండ్ డిజైన్ మిక్సింగ్: వంశీ ప్రియ రసినేని ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వెంకట్ కృష్ణ ఆర్ట్: బాలు.



## అందరికీ కనెక్ట్ అయ్యే మూవీ 'మధురం'

ఆచార్య, ఆర్ఆర్ఆర్ లాంటి పలు క్రేజీ చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి మధురం చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నారు ఉదయ్ రాజ్. రాజేష్ చికిలే దర్శకత్వం వహించారు. వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా నటించింది. శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై యం.బంగార్రాజు నిర్మించారు. ఎ మెమొరబుల్ లవ్ ట్యాగ్ లైన్‌తో టీనేజ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 18న శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ చిత్ర విశేషాలను గురించి ఇలా ముచ్చటించారు. చిన్నప్పట్నుంచీ చిరంజీవిపై ఇష్టం ఉండేది. ఆయన స్ఫూర్తితో సినిమాల్లోకి వచ్చాను. తర్వాత ఆచార్య షూటింగ్ టైమ్‌లో ఆయన మాట్లాడటం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. 12 ఏళ్లగా ఇండస్ట్రీలో ఉన్నా. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్‌గా వర్క్ చేశా. చాలా సినిమాల్లో బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్ట్‌గా నటించాను. బంగార్రాజు సపోర్ట్‌తో మధురం చిత్రంలో హీరోగా చేశా. దర్శకుడు రాజేష్ చికిలేతో నాకు ఎప్పట్నుంచో పరిచయం ఉంది. ఆయన ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సయిట్ అయ్యాను. నైంటీస్ బ్యాక్‌డ్రాప్ స్టోరీ ఇది. పదవ తరగతి అమ్మాయి, తొమ్మిదో తరగతి అబ్బాయి మధ్య నడిచే ప్రేమకథ చాలా అందంగా ఉంటుంది. ఇందులో మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌లో కనిపిస్తాను. చిన్న పిల్లాడిగా, స్కూల్ స్టూడెంట్‌గా, మిడిల్ ఏజ్ వ్యక్తిగా మూడు గెటప్స్ వేయడానికి చాలా కష్టపడ్డా. కొన్ని సీన్లలో కొంచెం చబ్బీగా కనిపిస్తా. మళ్లీ సన్నగా అవడం కోసం ఫుడ్ తినడం మానేసి కొన్ని రోజులు కేవలం నీళ్ల మాత్రమే తాగాను. డైరెక్టర్, నేను చదువుకుంది జెడ్‌పీహెచ్ స్కూల్‌లోనే కావడంతో అప్పటి విశేషాలను గుర్తు చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించాం. నైంటీస్‌లో స్కూల్స్ ఎలా ఉండేవి, అప్పటి పిల్లలు ఎలా బిహేవ్ చేశారనే వాటిపై కొన్ని రీసెర్చ్‌లు చేశాం. స్కూల్‌కి సైకిల్ వేసుకెళ్లి.. అమ్మాయి ముందు బ్రేక్ కొట్టడం, చేతులు వదిలేసి తొక్కడం లాంటి సీన్లతో పాటు విలేజ్ నేటివిటీ, వింటేజ్ సన్నివేశాలు అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. 90ల జనరేషన్‌కు పాత విషయాలను గుర్తుచేసేలా సినిమా ఉంటుంది. ఇందులో కథే హీరో అని భావిస్తారు. షూటింగ్ అంతా లైవ్ లొకేషన్‌లో చేశాం. హీరోయిన్‌గా తెలుగమ్మాయిని తీసుకోవాలనుకున్నా.. కొన్ని ప్రయత్నాలుచేశాం కానీ కుదరలేదు. అయితే వైష్ణవి సింగ్ మాత్రం చాలా బాగా పెర్ఫార్మ్ చేసింది. మధు, రామ్‌ల ప్రేమాయణమే ఈ మధురం చిత్రం. దర్శకుడు రాజేష్ చికిలే ఈ కథను చాలా అందంగా తీర్చిదిద్దారు. నాకు ఏదీ అంత ఈజీగా రాలేదు. చాలా కష్టపడితే కానీ అవకాశాలు వచ్చాయి. ఈ సినిమా విషయంలోనూ కొన్ని సమస్యలు ఫేస్ చేశాను. కానీ నిర్మాత బంగార్రాజు అన్ని విషయాల్లో సపోర్ట్‌గా నిలిచి నాకు ధైర్యాన్ని ఇచ్చారు. నాతో పాటు దర్శకుడు రాజేష్, మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణతో సహా అంతా కొత్త వాళ్లమైనా అందర్నీ ఎంకరేజ్ చేస్తూ చాలా డేరింగ్‌గా ఈ చిత్రాన్ని నిర్మించారు. టీజర్, ట్రైలర్ చూసిన వాళ్లు చాలా ప్లెజెంట్‌గా ఉందని కాంప్లిమెంట్ ఇవ్వడం చాలా ఆనందంగా అనిపించింది. అలాగే పాటలకు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. వెంకీ వీణ అద్భుతమైన సంగీతం అందించారు. సినిమాపై నమ్మకంతో నిర్మాత బంగార్రాజు సొంతంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా విషయంలో చాలా మంది నాకు సపోర్ట్‌గా నిలిచారు. ముందుగా విశ్వక్ సేన్ పోస్టర్ లాంచ్ చేశారు. తర్వాత నితిన్ టీజర్‌ను, వీవీ వినాయక్ ట్రైలర్‌ను విడుదల చేసి సపోర్ట్‌గా నిలిచారు. వినాయక్‌ని కలవడం, ఆయన నా గురించి చెప్పిన మాటలు నాకు చాలా ఆనందాన్ని ఇచ్చాయి.



# పిల్లల ఇష్టాలను గుర్తించాలి

పిల్లల ఇష్టాలను గుర్తించాలి! పిల్లల ఇష్టాలను పక్కనబెట్టి డాక్టర్, ఇంజనీర్ చేయాలని తల్లిదండ్రులు కలలుకంటుంటారు. తమ అభిప్రాయాలను పిల్లలపై రుద్దుతుంటారు. తాము చెప్పిన కోర్సు చేయాలని ఒత్తిడి చేస్తుంటారు. దీంతో తమ కోరికలను పక్కనబెట్టి తల్లిదండ్రులు చెప్పిన కోర్సులో చేరి రాణించలేకపోతున్న వారు ఎందరో. పిల్లలు ఏది ఇష్టపడుతున్నారో గుర్తించి అందుకు వారిని ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు పొందవచ్చని తెలుసుకోవాలని తల్లిదండ్రులు గ్రహించాలి. కాని కొంతమంది తాము చెప్పిన దుస్తులు ధరించాలని, తాము చెప్పిన చోటికి వెళ్లాలని కూడా ఒత్తిడి తెస్తుంటారు. ఇలా పిల్లల మీద అధికార దర్పం ప్రదర్శిస్తే వాళ్ల నిరాశకు గురవుతారు. చిన్నప్పటి నుంచే వారు ఏ అంశం మీద మక్కువ చూపుతున్నారో గమనించాలి. చదువులో కాని, ఆర్ట్స్‌లో కాని వారు దేనిమీద ఇష్టం ప్రదర్శిస్తున్నారో గ్రహించి వారికి అందుకు తగిన ఏర్పాట్లు చేయగలిగితే వారు ఆనందంగా తమ నైపుణ్యానికి మెరుగులు దిద్దుకుంటారు. తమ ప్రతిభను ప్రదర్శించగలుగుతారు. అలా వారిలో వెలుగు చూసిన ప్రతిభ వారి ఎదుగుదలతో పాటు పెరుగుతుంది. చదువుతో పాటు ఏదైనా కళలో కూడా వారు రాణించగలుగుతారు. సాధారణంగా ప్రైమరీ చదివే పిల్లలకు డ్రాయింగ్, ఆటలు వంటి వాటిలో వేటిలో ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారన్న విషయాన్ని గ్రహించి ప్రోత్సహిస్తే చదువుతో పాటు సమానంగా తమ ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటారు. దాంతో వారిలో మంచి నడవడిక, క్రమశిక్షణ అలవడుతుంది. అంతేగాక చదువు పట్ల ఆసక్తి ఉంటుంది. ఇతర అంశాల పట్ల కూడా ఆసక్తి కలిగి ఉంటారు. ఇక చదువు విషయానికి వస్తే విద్యార్థి దశలో ఇంటర్ కీలకం. ఈ దశలో పడిన అడుగు జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అటువంటి సమయంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంటుంది. వారి ఆసక్తిని తెలుసుకోవాలి. వారు అనుకున్న రంగంలో రాణించగలుగుతారో లేదో వారి చర్చించి వారి ఆసక్తి, వారికున్న ఆలోచనా విధానం ఎటువంటిదో వారి నుంచే రాబట్టాలి. వారు అనుకున్నది సరైనదే అయిదే ఆ దిశగా పిల్లలను ప్రోత్సహిస్తే వారు అనుకున్నది సాధించడంతో పాటు తమ అభిప్రాయాలను ధైర్యంగా చెప్పగలుగుతారు. ఈ విషయంలో నైనా తగిన శ్రద్ధ చూపగలుగుతారు. ఏది మొదలుపెట్టినా వారిని సంప్రదించడం మంచిది.



# లోక'రక్షణ'కై బలైన యేసుక్రీస్తు

## నేడు 'గుడ్‌ఫ్రైడే'

నేడు 'గుడ్‌ఫ్రైడే'. ప్రపంచమంతా క్రైస్తవులు యేసుక్రీస్తు సిలువలో మరణించిన దినాన్ని గుర్తుచేసుకుంటూ ఆయనను ఆరాధించేందుకు సిద్ధపడుతున్నారు. అవును మనం 'క్రిస్మస్' పండుగను జరుపుకుంటాం. అంటే ఆయన ఈలోకంలో జన్మించిన దినాన్ని 'క్రిస్మస్' పండుగగా మనం జరుపుకుంటాం. అయితే మనం ఆర్భాటాలతో పండుగ జరుపుకునేందుకు ప్రభువు రాలేదు, కానీ మనం 'రక్షణ' పొంది సదాకాలం ప్రభువుతో సహవాసం కలిగివుండాలనే గొప్ప ప్రణాళికతో ప్రభువు ఈలోకానికి వచ్చాడు. ముప్పైమూడున్నర సంవత్సరాలు ఆయన లోకంలో జీవించి, సిలువలో మరణించాడు. దీనే 'శుభశుక్రవారం' లేదా 'గుడ్‌ఫ్రైడే' అని అంటాం. ఈ గుడ్‌ఫ్రైడేనాడు ప్రభువు సిలువలో పలికిన యేడుమాటల్ని జ్ఞాపకం చేసుకుని, ఆయనను ఆరాధిస్తారు. ఆ మాటలు ఏమిటో మనం తెలుసుకుందాం.

'యేసు తండ్రీ, వీరెమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పును' (లూకా 23:34). ఏపాపం చేయని దేవుడిని ఒక నేరస్తుడిగా చిత్రికరించి, ఆయనను సిలువలో చంపారు. కానీ ఆయన మనందరి కోసం మరణిస్తున్నాడనే సత్యాన్ని గ్రహించక అజ్ఞానంతో ఆయనను హతమారుస్తున్న విధానాన్ని చూసి, తన తండ్రిని మననిమిత్తం వేడుకున్నాడు. మనల్ని క్షమించమని మాత్రమే కాదు, దేవాదిదేవుడిని హతమార్చడం ఎంత పాపమో ఆయన గ్రహించి, క్షమించమని వేడుకున్నాడు.

'నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను' (లూకా 23:43). సిలువలో ఆయనతోపాటు ఇద్దరు దొంగలను హతమారుస్తున్నప్పుడు ఒక దొంగలో మారుమనసు పొంది, యేసుక్రీస్తును క్షమించమని మాత్రమే కాదుకానీ, నీ రాజ్యంలో నన్ను జ్ఞాపకం చేసుకోమని వేడుకున్నాడు. అందుకు ప్రభువు నేడే నాతోకూడా పరదైసులో ఉంటామని హామీ ఇచ్చాడు.

'అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను. తరువాత శిష్యుని చూచి-యిదిగో నీ తల్లి అని చెప్పెను' (యోహాను 19:26,27). తన మరణం తర్వాత తన తల్లి అనాధగా ఉండకూడదని, తను ప్రేమించిన శిష్యుడికి తల్లి బాధ్యతలను అప్పగించాడు. ప్రభువుకు సహోదరులు ఉన్నప్పటికీ వారిని విశ్వసించలేదు.

'నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివని చెప్పెను' (మత్తయి 27:46). మన దోషం బట్టి పాపిగా మార్చబడిన యేసుక్రీస్తు తన తండ్రితో వున్న అనుబంధం తెగిపోయినప్పుడు చేసిన ఆర్తధ్వని ఇది.

'నేను దప్పిగొనుచున్నాననెను' (యోహాను 19:28). ప్రభువు మన పాపం నిమిత్తం సిలువలో వ్రేలాడుతున్నప్పుడు, దప్పిగొని, దాహమవుతున్నదని చెప్పాడు. మనకు జీవజలాన్ని ఇచ్చేందుకు ప్రభువు దాహంగా వుండాల్సి వచ్చింది.





6. 'సమాప్తమైనదని చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను' (యోహాను 19:30) ప్రభువు మరణిస్తున్నప్పుడు తన కార్యం సంపూర్తిచేసి, సమాప్తమైందని చెప్పి మరణించాడు.

7. 'తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను' (లూకా 23:46). చివరికి సిలువలో ప్రభువు తన ప్రాణాలను దారపోసాడు. ప్రభువు కేవలం మనకోసమే ఈలోకానికి వచ్చాడు. చివరికి మనందరి దోషాలను తనపై వేసుకుని, మరణించాడు. ఇప్పుడు మన కర్తవ్యం ఏంటి? ఈ సత్యాన్ని గ్రహించి, ఎవరైతే ఆయనను నిజమైన దేవుడని విశ్వసించి, తమ పాపాలను క్షమించమని వేడుకుని, ఆయనను వెంబడించేందుకు తీర్మానించుకుంటారో వారందరికీ నిజమైన 'గుడ్‌ఫ్రైడే'. తన మరణం ద్వారా పాపం లోకం నుంచి ప్రభువుకు విడుదల, మనకు గొప్ప రక్షణ లభించడం బట్టి ఇదే శుభశుక్రవారమని లేదా గుడ్‌ఫ్రైడే అని అంటారు. ఈ సత్యాన్ని తెలుసుకోకుండా ఆచారంగా, సంప్రదాయంగా పండుగను జరుపుకుంటే ఎలాంటి లాభం, సంతోషం కలుగదు.

**- పి. వాణిపుష్ప**

## ఆధ్యాత్మికం

# పాదులకు ప్రాచుర్యం

పురాణాల్లో లేకపోయినా జనబాహుళ్యం ప్రాచుర్యాన్ని పొందిన గొప్ప ఆధ్యాత్మిక బోధతో కూడిన కథ ఇది. శ్రీమహావిష్ణువు శిరస్సు పై శోభాయమానంగా ఉండే కిరీటం స్వామి పాదరక్షలను చూసి పరిహసించిందట. నేను మహావిష్ణువు నుంచి మహా రాజుల వరకు ప్రతి ఒక్కరి శిరస్సు పై ఉండి, ఎంతో గౌరవాన్ని పొందుతాను. మీకు అలాంటి గౌరవం ఎప్పటికైనా దక్కుతుందా? మిమ్మల్ని ఎప్పుడూ అధమం గానే చూస్తారు. ఇంటి బయటే విడిచి లోనికి వస్తారు. నాది పూజలందుకొనే భాగ్యం, మీది సాధారణమైన స్థానం! అని అవహేళన చేసిందట. పాదరక్షలు ఎలాంటి వాదానికి దిగకుండా లోపలే కుమిలిపోయాయట. ఒక రోజు ఆ లక్ష్మీనారాయణుడు ఆభరణాలు, కిరీటం పక్కన పెట్టి చెప్పులు వేసుకొని అలా వ్యాహ్యాళికి బయలుదేరాడు. సరైన సమయమని స్వామి ముందు పాదరక్షలు తమ గోడు వెళ్లబోసుకున్నాయి. మీకూ ఆరాధనలు అందుకొనే రోజు వస్తుంది. రామావతారంలో ఆ కిరీటం కూడా. అసూయ పడేలా మీకు గొప్ప ప్రాచుర్యం కల్పిస్తాను అని వరమిచ్చాడట. త్రేతాయుగంలో ఆ క్షీరసాగర శయనుడు తారక రాముడి అవతారాన్ని దాల్చాడు. తండ్రి ఆజ్ఞ మేరకు అరణ్యవాసం చేశాడు. అప్పుడు తమ్ముడు భరతుడు అన్న రాముణ్ణి బతిమాలి అయోధ్యకు తీసుకురావడానికి అడవులకు వెళ్లాడు. కానీ, రామచంద్రుడు సున్నితంగా తిరస్కరించడంతో ఆయన పాదుకలను తీసుకొని అయోధ్యకు తిరిగి వచ్చాడు. ఆ పాదుకలను సింహాసనంపై ఉంచి రాజ్యపాలనను ఆరంభించాడు. భరతుడు ప్రతిరోజూ సింహాసనం ముందు కూర్చొని తల వంచి పాదుకలకు నమస్క రించినప్పుడల్లా, ఆయన శిరస్సు పై ఉన్న కిరీటానికి తన మాటలు గుర్తొచ్చేవి. పాదరక్షలను అవమానించడం తలచుకొని అది పశ్చాత్తాపపడేది, ఎవరినీ చులకన చేస్తూ అవమానించకూడదని, ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అవుతుందని.. ముఖ్యంగా కాలం చేసే మాయలు విచిత్రంగా ఉంటాయని ఇది తెలియ జేస్తుంది.

# 'దానిమ్మ'లో ప్రయోజనాలు

దానిమ్మ పండులో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దానిమ్మ గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. రక్తప్రసారాన్ని మెరుగుపరచి, రక్తపోటును తగ్గిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి, ఇతర పోషకాలు రోగ నిరోధకశక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. అలాగే శరీరం తరచూ ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా రక్షిస్తుంది. దానిమ్మ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# దుస్తులపై మరకలకు..

ఒక్కొసారి బట్టలపై అనుకోని విధంగా మరకలు పడుతుంటాయి. సబ్బుతో ఉతికినా, వాషింగ్ మెషిన్‌లో వేసినా అవి పోవు. కొన్ని చిట్కాలు పాటించి మొండి మరకలను సైతం సులువుగా పోగొట్టుకోవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం! .బట్టలపై సిరా మరకలు పడితే వాటి మీద రుద్దాలి. ఒక చెంచా బేకింగ్ సోడాని నీళ్లతో తడిసి ముద్దలా చేసి ఈ మిశ్రమంతో రుద్దినా సిరా మరకలు వెంటనే పోతాయి. మరక మీద కొద్దిగా డేటాలో వేసి అయిదు నిమిషాలు అలాగే ఉంచాలి. తరువాత టూత్ బ్రష్‌తో రుద్దితే మరక పోతుంది. బట్టల మీద టీ లేదా కాఫీ ఒలికి మరకలు పడుతుంటాయి. అలాంటప్పుడు ఒక గిన్నెలో చెంచా నిమ్మరసం వట్ వెనిగర్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రయంతో మరకమీద రుద్దితే ఫలితం ఉంటుంది. మరమీద టూత్‌బ్రష్ పేస్ట్ రాసి పదినిమిషాలు అలాగే ఉంచాలి. తరవాత నీళ్లతో కడిగి సబ్బుతో ఉతికితే మరకలు పోతాయి. పార్క్‌లో కూర్చున్నప్పుడు లేదా తోట పని చేసిన ప్పుడు బట్టల మీద మరకలు ఏర్పడు తుంటాయి. అరబకెట్ నీళ్లలో అయిదు చెంచాల వెనిగర్ వేసి బాగా కలపండి. ఆ నీళ్లలో గంటసేపు బట్టలను నానబెట్టి తరువాత సబ్బుతో ఉతికితేమరకలు పోతాయి., టమాట, తుప్పు, జ్యూస్ ,రక్తం మరకలను కూడా ఈ విధంగా పోగొట్టవచ్చు.. చాక్లెట్ల మరకలైనప్పుడు ఆ బట్టలను బట్టల సోడా కలిపిన నీళ్లలో అరగంటసేపు నానబెట్టి సబ్బుతో ఉతికితే చాలు. బట్టలను వాషింగ్ మెషిన్‌లో వేసినప్పుడు కొన్నిటి రంగులు మిగతా వాటితో అంటుకుంటాయి. సబ్బుతో రుద్దినా ఆ మరకలు పోవు. వాటి మీద 90శాతం అల్కహాల్ ఉన్న ద్రావణాన్ని చల్లి వాటిమీద దూదితో రుద్దితే రంగుల మరకు పోతాయి. నూనె మరకలు పడినపుడు వాటిమీదర డిష్ వాషింగ్ లిక్విడ్ లేదా బేకింగ్ సోడా చల్లి అరగంట తరవాత టూత్‌బ్రష్‌తో రుద్దితేచాలు.



# ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా విశాఖ-కర్నూలుల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 17,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల డిమాండ్ మేరకు రైల్వే శాఖ ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా విశాఖపట్నం-కర్నూలు-విశాఖపట్నంల మధ్య వేసవి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్ 08545ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15నుంచి మే 27వరకు ప్రతి మంగళవారం సాయంత్రం 7గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి దువ్వాడ 19-28/30,అనకాపల్లి 19-48/50,తుని రాత్రి 8-28/30, అన్నవరం 8-43/45, సామర్లకోట 9-58/10-00,ఏలూరు 11-28/30, విజయవాడ అర్ధరాత్రి 12-30/40,గుంటూరు 1-35/40, నరసరావుపేట 2-28/30,వినుకొండ 2-58/3-00,మార్కాపురం 3-58/04, కంభం 4-28/5-00,గిద్దలూరు 5-08/10,దిగువమెట్ట 5-30/40,నంద్యాల 6-25/30,డోన్ 7-50/8-00,కర్నూలుకు బుధవారం ఉదయం 9-35గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08546ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16నుంచి మే 28వరకు ప్రతి బుధవారం సాయంత్రం 4-10గంటలకు కర్నూలు నుంచి బయలుదేరి డోన్ 5-20/25,నంద్యాల 6-55/7-00, దిగువమెట్ట 7-50/8-00,గిద్దలూరు 8-18/20,కంభం 8-58/9-00, మార్కాపురం 9-28/30, వినుకొండ 9-58/10-00,నరసరావు పేట 10-33/35, గుంటూరు 11-25/30, విజయవాడ అర్ధరాత్రి 12-10/20, ఏలూరు 1-08/10,రాజమండ్రి 1-30/40, సామర్లకోట 3-23/25,అన్నవరం 3-53/55, తుని 4-08/10,అనకాపల్లి 4-38/40,దువ్వాడ 6-58/7-00,విశాఖపట్నంకు గురువారం ఉదయం 8గంటలకు చేరుకుంటుంది.

# ఏడాదిలో గోశాలలో 191 గోవులు మృతి

## - భూమన సవాల్‌కు ఆధారాలు వెల్లడించిన గోశాల డైరెక్టర్
## - మూడునెలల చిట్టా విప్పిన టిటిడి ఇఒ

**తిరుపతి,ఏప్రిల్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ఎస్వీ గోశాలలో వందకుపైగా గోవులు మృతిచెందాయని వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపణలకు టిటిడి అధికారులు అసలు వాస్తవాలను గురువారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు. గోశాలలో గోవులు మృతిచెందాయనే ఘటన రాజకీయంగా తీవ్రస్థాయిలో ఉద్రిక్తతగా మారడంతో గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు గోశాల ఆవరణ పోలీసు బలగాలతో రచ్చగా మారింది. భూమన వ్యాఖ్యలపై కూటమి నేతలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయడం, నిరూపణకు సవాల్ విసిరిన విషయం విదితమే. దీంతో ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేసు నమోదు చేయాలంటూ బిజెపినేత, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. ఇదే సమయంలో ఎస్వీగోశాలను వరుసగా టిడిపి నేతలు, సిపిఐ నారాయణ సందర్శించారు. గోవుల మరణాలపై ఆరా తీశారు. రాజకీయాలకు టిటిడిని వాడుకోవడం సహేతుకం కాదని అన్నారు. అయితే 24గంటల్లోనే తిరుపతిలోని ఎస్వీగోశాల ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఆదేశాలతో ఫారమ్ మేనేజర్ భువన్ పేరుతో ఏడాది కాలంలో ఎన్ని గోవులు మృతి చెందాయనే ఆధారాలతో సమాచారం వెల్లడించారు. గత ఏడాది 2024 ఏప్రిల్‌లో అప్పటికే వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండటం, టిటిడి ట్రస్ట్‌భోర్డు ఛైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి నేతృత్వం వహిస్తున్నాడు. ఆ సమయంలోనే 2024 ఏప్రిల్‌నెలలో 17 గోవులు, మేనెలలో 18గోవులు, జూన్‌నెలలో 13గోవులు మృత్యువాత పడ్డాయి. 2024 జూన్‌లో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. టిటిడి నూతన ఇఒగా శ్యామలరావు, అదనపు ఇఒగా చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి బాధ్యతలు చేపట్టారు. నవంబర్‌లో ట్రస్ట్ బోర్డు బిఆర్‌నాయుడు ఛైర్మన్‌గా కొలువుదీరింది. 2024 జులైలో 18గోవులు, ఆగస్టులో 15,సెప్టెంబర్‌లో 21గోవులు, అక్టోబర్‌లో 19గోవులు, నవంబర్‌లో 13,డిసెంబర్‌లో 14గోవులు మృతిచెందాయి. 2025 జనవరిలో 18గోవులు, ఫిబ్రవరిలో 13గోవులు,మార్చినెలలో 12గోవులు వృద్ధాప్యం, వ్యాదుల కారణంతో మృతి చెందాయనేది గోశాల అధికారుల వాదన. మరీ ఈ లెక్కలనే వైసిపి నేత భూమన చెప్పారనేది ఇప్పుడు బలం చేకూరుస్తోంది. ఏడాది కాలంలో 191 గోవులు సహజమరణాలనేది టిటిడి అధికారుల వివరణ, గత మూడునెలల్లో 43గోవులు మృత్యువాత పడ్డాయని టిటిడి ఇఒ అధికారిక సమాచారం. కాగా టిటిడిలో తిరుమల శ్రీవారికి దేశీయగోవుల నుండి స్వచ్ఛమైన పాలు పితికి దేవునికి అభిషేకం,నవనీతసేవ, నెయ్యి వినియోగించాలని గతంలో గుజరాత్,రాజస్థాన్ నుండి దేశీయగోవులను గిర్‌జాతి, సహివాల్, పుంగనూరు జాతి ఆవులను దాతలు విరాళంగా అందజేశారు. ఈ గోవులు ఇక్కడి వాతావరణానికి తట్టుకోలేక వయోభారం, వ్యాధులతో మరణిస్తున్నాయని కూడా గోశాల వర్గాల కథనం. మరీ ఇలా ఎప్పటినుండో గోవులు మృతి చెందుతున్నా ఇప్పుడే వెలుగులోకి తీసుకురావడం వైసిపి కుట్రగానే టిడిపి కూటమి ఎమ్మెల్యేలు మండిపడుతున్నారు. ఆయన ఆరోపణలు విఫలమయ్యాయని గురువారం సంఘటనతో తేటతెల్లమైందని పేర్కొన్నారు.





# ఆకట్టుకున్న ముత్యాలమ్మ ముగ్గు: గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు గురువారం మిన్నుముట్టాయి. విశేష సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేకతలుగా అమ్మవారికి అలంకారాలు జరిపారు.ఇక్కడ జాతర సంబరాలకు సంబంధించి ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యుడు బబ్జొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలు,సూనలలతో చక్కటి ప్రణాళిక రూపొందించారు. ఆలయంలో జాతర సందర్భంగా 'ముత్యాలమ్మ ముగ్గు' లో అమ్మవారి రూపాన్ని ప్రతిబింబిపజేసారు. కళాకారులు అమ్మవారి రూపాన్ని కళ్ళకు కట్టినట్లు రంగులతో తీర్చి దిద్దారు.

**భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు:** మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్దతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించారు. స్థానికంగా గ్రామ దేవతగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగుబంగారంగా ముత్యాలమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. భక్తజనాల కోర్కెలను అమ్మవారు మన్నిస్తూ కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా బాసిల్లుతుంది. భక్తజన బాంధవిగా బాసిల్లుతున్న అమ్మవారి ఆలయంలో జాతర ఉత్సవాలను వైభవంగా ప్రత్యేక సాంప్రదాయ పద్దతుల్లో నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. అన్ని చోట్ల జాతర ఉత్సవం అంటే మూలవిరాట్టుకు అభిషేకం చేసి ఉత్సవ మూర్తిని మూలస్థానంలో నిలిపి జాతర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఇందుకు భిన్నంగా ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా అమ్మవారి వివిధ రూపాల్లో ముగ్గుగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించి జాతర జరపడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ కులవృత్తుల మేళవించిన విభిన్న వారసత్వపు సాంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతుంది. నేటి తరానికి సాంప్రదాయ వారసత్వపు చరిత్ర తెలియడం లేదు. నాటి ఈ సాంప్రదాయాలు నిగూఢమైన ఎన్నో విశేషాలతో కూడిన విజ్ఞానానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**నిత్యసేవలు:** ముత్యాలమ్మ జాతర సందర్భంగా ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా గురువారం ఆలయం తరపున నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఇక ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్‌ల పర్యవేక్షణలో పరిశీలించారు. రాత్రి అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి సప్పరంలో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవం పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో సాగింది.రెండేళ్ళ తరువాత భక్తుల భాగస్వామ్యంతో జాతరను భారీ ఎత్తుననిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కొందరు భక్తులు విరాళాల రూపంలో నగలను అందించారు.

# రాష్ట్రంలో బయో గ్యాస్ ప్రాజెక్టు ఏర్పాటు

## వ్యవసాయ వ్యర్థాల వినియోగం - వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బయో గ్యాస్ ప్రాజెక్ట ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తయ్యే వ్యవసాయ వ్యర్థాలను పర్యావరణహితంగా మార్చేవిధంగా సన్నాహకాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు దీనికి సబంధించి గురువారం హైదరాబాద్‌లో బయో గ్యాస్ ప్రాజెక్టుకు సంబంధించి రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్లాంట్లు ఏర్పాటు ద్వారా 3 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 15 బయో గ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు అందించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం కార్పొరేషన్‌లతో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ 50:50 భాగస్వామ్యంగా అమలు చేయనుందన్నారు. ఒక్కో ప్లాంట్ 15 టన్నుల రోజువారి ఉత్పత్తి సామర్థం కలిగి ఉండగా, మొత్తం 225 టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి, వనపర్తి, మహబూబ్‌నగర్, కామారెడ్డి, నిజామాబాద్ లలో ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ప్లాంట్ కోసం 20 ఎకరాల స్థలం అవసరం అవుతుందని, వరి గడ్డి మరియు నాపియర్ గడ్డిని నిల్వ చేయడానికి అదనంగా 25 ఎకరాలు అవసరమని తెలిపారు. కాగా ఈ ప్రాజెక్ట ద్వారా ప్రతి సంవత్సరం సుమారు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల వరి గడ్డి వినియోగించబడుతుందన్నారు దీని ద్వారా ఏటా 82,125 మెట్రిక్ టన్నుల కంప్రెస్డ్ బయో గ్యాస్ ఉత్పత్తి అయ్యే వీలుందని చెప్పారు. ఇది సుమారు 57.84 లక్షల గృహ గ్యాస్ సిలిండర్లకు సమానమని ప్రాథమిక అంచనాగా చెప్పారు. అంతేకాకుండా 3 లక్షల మెట్రిక్ టన్నుల సేంద్రీయ ఎరువు ఉత్పత్తి అవుతుందని, దీనివల్ల వ్యవసాయ రంగంలో మట్టి నాణ్యత మెరుగవడంతోపాటు సేంద్రియ వ్యవసాయానికి బలమైన తోడ్పాటు లభిస్తుందని వివరించారు. ఇప్పటికే తెలంగాణలో సుమారు 70 శాతం సాగు భూముల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందన్నారు. వానాకాలంలోనే 65 లక్షల ఎకరాల్లో వరి, 43 లక్షల ఎకరాలలో పత్తి సాగైందని, తదనుగుణంగా దాదాపు 13 నుండి 14 కోట్ల క్వింటాళ్ల వరకు వరి కొయ్యలు, మరియు 8.6 కోట్ల క్వింటాళ్ల వరకు పత్తి కట్టే అవశేషాలు మిగులుతాయని, వీటిని రైతులు కాల్చకుండా ఈ సంస్థ వారికి అమ్ముకున్నట్టయితే పర్యావరణానికి మేలుతో పాటు, రైతులకు ఆదాయ మార్గంగా ఉంటుందని పేర్కొన్నారు.



## మహిళల గ్రాండ్‌ప్రీలో
# హంపి, హారిక తొలి విజయం



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో మూడో రోజు భారత్ స్టార్ గ్రాండ్ మాస్టర్లు కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక సత్తా చాటారు. వీరిద్దరూ ఈ టోర్నీలో తొలి విజయాన్ని అందుకున్నారు. పూణేలో జరిగిన మూడో రౌండ్ గేముల్లో ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ హంపి తెల్ల పావులతో ఆడుతూ 53 ఎత్తుల్లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్, భారత్‌కు చెందిన రైజింగ్ స్టార్ దివ్య దేశ్‌ముఖ్‌ను ఓడించింది. తొలి రెండు రౌండ్ గేముల్లో నెగ్గిన దివ్యకు ఇది తొలి ఓటమి కావడం గమనార్హం. మరో గేమ్‌లో హైదరాబాద్‌కు చెందిన హారక 68 ఎత్తుల్లో బల్గేరియాకు చెందిన నుర్గుల్ సలీమోవాపై గెలిచి ఈ టోర్నీలో తొలి గెలుపు రుచి చూసింది. భారత్‌కే చెందిన మరో గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేశ్‌బాబు రెండో డ్రా నమోదు చేసుకుంది. ఇక రష్యాకు చెందిన సొలీనా షువలోవాతో జరిగిన మూడో రౌండ్ గేమ్‌ను వైశాలి63 ఎత్తుల్లో డ్రా గా ముగించింది. మరోవైపు మంగోలియాకు చెందిన బత్ఖుయాగ్ మున్‌గున్‌తుల్ 34 ఎత్తుల్లో పోలాండ్‌కు చెందిన అలీనా షిలిన్‌స్కాయాపై గెలుపొందగా, చైనాకు చెందిన జు జినెర్-జార్జియాకు చెందిన మెలియా సలోమ మధ్య గేమ్ 76 ఎత్తుల్లో డ్రా గా ముగిసింది.



## టేబుల్ టెన్నిస్ ప్రపంచ కప్‌లో
# మనిక, శ్రీజ నిష్క్రమణ



**న్యూఢిల్లీ:న** ఐటీటీఎఫ్ ప్రపంచకప్‌లో భారత స్టార్ ప్యాడ్లర్లు ఆకుల శ్రీజ, మనికా బాత్రా పోరాటం ముగిసింది. తొలి రౌండ్‌లో అలవోక విజయాలు సాధించిన ఈ ఇద్దరూ రెండో మ్యాచ్‌లో మాత్రం చేతులెత్తేయడంతో భారత్‌కు నిరాశే ఎదురైంది. గ్రూప్ స్టేజ్‌లో భాగంగా మహిళల సింగిల్స్ రెండో మ్యాచ్‌లో శ్రీజ 0-4తో రోమేనియాకు చెందిన ప్రపంచ 13వ ర్యాంకర్ బెర్నడెట్టె చేతిలో చిత్తుగా ఓడింది. మరో పోరులో మనికా1-3తో బ్రున టకహాషి (బ్రెజిల్)కి తలవంచింది. మనికా, శ్రీజ ఓటములతో ఈ టోర్నీలో భారత పోరాటం కూడా ముగిసినెట్టైంది. మానికా బాత్రా, తమ గ్రూప్ 16 మ్యాచ్‌లో ప్రపంచ 24వ ర్యాంకర్ బ్రెజిల్‌కు చెందిన బ్రూనా తకాహషి చేతిలో 3-1 (13-11, 11-8, 11-4, 10-12) తేడాతో ఓడిపోయింది. 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల మొదటి రౌండ్‌లో ఇద్దరు ఆటగాళ్లు గతంలో తలపడిన ఏకైక మ్యాచ్‌లో తకాహషి 4-3 తేడాతో భారత టేబుల్ టెన్నిస్ ఆటగాడిని ఓడించాడు. ఇక ప్రపంచ 35వ ర్యాంకర్ మరియు కామన్వెల్త్ గేమ్స్ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతక విజేత శ్రీజా అకుల గ్రూప్ 9లో రొమేనియాకు చెందిన బెర్నాడెట్ స్జోక్స్ చేతిలో 4-0 (11-8, 11-6, 11-9, 11-8) తేడాతో ఓడిపోయింది.

# క్వార్టర్స్‌లోకి బోపన్న, బెన్ జోడీ




**న్యూఢిల్లీ:** ఏటీపీ500 ఈవెంట్ అయిన బెవెరియన్ ఇంటర్నేషనల్ టెన్నిస్ టోర్నీలో భారత ఆటగాడు రోహన్ బోపన్న, బెన్ షెల్టన్ (అమెరికా) జోడీ క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. సోమవారం రాత్రి జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో ఈ ఇండోఅమెరికన్ ద్వయం 6-4, 6-3తో జెమీ ముర్రే (ఇంగ్లండ్)రాజీవ్ రామ్ (అమెరికా)ను ఓడించింది. ఇదే టోర్నీలో మరో భారత ఆటగాడు యుకీ బాంబ్రీ తొలి రౌండ్‌లోనే ఇంటిబాట పట్టాడు. ఈ మ్యాచ్‌లో రోహన్ మరియు షెల్టాన్ ద్వయం అద్భుతమైన సర్వింగ్ గేమ్‌ప్లేను ప్రదర్శించారు, ఏడు ఏస్‌లను సంధించారు, ఇది వారి ప్రత్యర్థుల కంటే 6 ఎక్కువ, మరియు మొదటి సర్వ్‌లో 84 అద్భుతమైన ఖచ్చితత్వాన్ని కలిగి ఉంది. రెండు జంటలు తమ సర్వీస్‌లను నిలబెట్టుకోవడంతో మ్యాచ్ ఘనంగా ప్రారంభమైంది, మరియు ప్రారంభ సెట్ టైబ్రేకర్ వైపు వెళుతోంది, కానీ ఆ తర్వాత సెట్ యొక్క చివరి గేమ్‌లో రాజీవ్‌జామీ తమ సర్వీస్‌ను వదులుకోవడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. తొలిసెట్‌గెలిచిన తర్వాత ఇండో అమెరికన్ జంట ఆత్మవిశ్వాసంతో ఉప్పొంగిపోయింది, రెండవ సెట్‌లో తొలి బ్రేక్‌తో దాన్ని రెట్టింపు చేసింది మరియు బ్రిటిష్‌అమెరికన్ జంటకు చాలా బాగా కనిపించింది. అయితే, వారు తర్వాతి గేమ్‌లోనే మ్యాచ్‌లో తొలి బ్రేక్‌ను కోల్పోవడం ద్వారా చిన్న ఎదురుదెబ్బ తగిలింది, కానీ ఆరో గేమ్‌లో బ్రేక్ ఇచ్చి వరుస సెట్లలో మ్యాచ్‌ను ముగించడంతో బలంగా పుంజుకుని మళ్లీ ఆధిక్యాన్ని సంపాదించింది.




# ఈ ప్లేయర్స్‌కు జాక్‌పాట్
## వరించిన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్
## వెటరన్స్‌కు ప్రాణం పోసిన ఐపిఎల్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2025 ఆటగాళ్లకు ఒక వరంలా మారింది. ఈ ఐపీఎల్ కొందరు వెటరన్ ప్లేయర్స్‌కి ప్రాణం పోసింది. గత కొన్నేళ్ళుగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు నోచుకోని ఆటగాళ్లు ఇప్పుడు పోటీ పడుతున్నారు. అందుకు గాను ఇప్పుడు అద్భుత ఆటతో మ్యాచ్ విన్నింగ్ పెర్ఫార్మన్స్ ఇస్తున్నారు. ఎన్నేళ్ల నుంచి ఎదురుచూస్తున్న వారి నిరీక్షణ ఇప్పటికి సఫలీకృతం అయింది.

ఈ నేపథ్యంలో ఏడుగురు ప్లేయర్స్ జీరో నుంచి హీరోగా అయ్యారు. క్రికెట్ హిస్టరీలో మహేంద్ర సింగ్ ధోని, కర్ణ్ శర్మ, జోఫ్రా ఆర్చర్, నితీష్ రాణా, శ్రేయాస్ అయ్యర్, క్వింటన్ డికాక్, యుజ్వేంద్ర చాహల్ జట్లు విజయాల్లో కీలక పాత్ర పోషించి వరుసగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు దక్కించుకున్నారు.

ప్రస్తుత ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతోన్న కర్ణ్ శర్మ సుమారు 8 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. అతడు చివరిసారిగా ఐపీఎల్ 2017లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సాధించాడు.

కర్ణ్‌తో పాటు ఈ ఊపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న జోఫ్రా ఆర్చర్ కూడా 7 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అటు జోఫ్రా ఆర్చర్ గాయం కారణంగా 23 సీజన్లలో ఐపీఎల్ ఆడలేదు. రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన నితీష్ రాణా 4 సంవత్సరాల తర్వాత ఈ సీజనులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అతను చివరిసారిగా కేకేఆర్ తరపున ఆడినప్పుడు ఈ అవార్డును సాధించాడు. మహేంద్ర సింగ్ ధోని ఐపీఎల్ 2025లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నాడు.

అంతకముందు 2019 తర్వాత తొలిసారిగా ధోని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సాధించాడు. డికాక్ మాదిరిగానే మూడు సంవత్సరాల తర్వాత పంజాబ్ కింగ్స్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. అలాగే 4 సంవత్సరాల తర్వాత ఐపీఎల్ 2025లో శ్రేయాస్ అయ్యర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు ఇక కోల్‌కతా నైట్ రైడర్స్‌కు చెందిన క్వింటన్ డికాక్‌కు కూడా 3 సంవత్సరాల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది.

## వరల్డ్ కప్ టోర్నీలో అదరగొట్టిన
# షూటర్ సురుచి
## 24 గంటల వ్యవధిలో రెండు స్వర్ణాలు
## కాంస్యంతో సరిపెట్టిన మనూ



**న్యూఢిల్లీ:** అర్జెంటీనాలో గత వారం అదరగొట్టిన భారత్ టీనేజ్ పిస్టర్ షూటర్ సురుచి ఇందర్ సింగ్ అదే జోరును పెరూలో పునరావృతం చేసింది. అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య ప్రపంచ కప్ రెండో టోర్నమెంట్ మహిళా విభాగంలో హరియాణకు చెందిన 18 ఏళ్ల సురుచి 24 గంటల వ్యవధిలో రెండు స్వర్ణ పతకాలతో మెరిసింది.. భారత్ కాలమానం ప్రకారం అర్ధరాత్రి దాటాక జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో సురుచి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో సురుచి 243.6 పాయింట్లు స్కోరు చేసి బంగారు పతకాన్ని దక్కించుకుంది. సురుచి ధాటికి గత ఏడాది పారిస్ ఒలింపిక్సలో రెండు కాంస్య పతకాలు నెగ్గిన భారత్ స్టార్ మనూ భాకర్ రజత పతకంతో సంతృప్తిపడింది. మనూ భాకర్ 243.3 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. 34 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్‌లో సురుచ 582 పాయింట్లతో రెండో స్థానంలో, మనూ భాకర్ 578 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచి ఫైనల్స్‌కు అర్హత సాధించారు. తాజాగా జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లోనూ సురుచి గురి లక్ష్యాన్ని అందుకుంది. ఈ ఈవెంట్ ఫైనల్లో సురుచి-సౌరభ్‌చౌదర ద్వయం విజేతగా నిలిచి పసిడి పతకాన్ని సాధించింది. ఫైనల్లో సురుచి-సౌరభ్ జోడీ 17-9తో చైనాకు చెందిన కయాన్ జున్ యావో-కాయ్ హు జంటను ఓడించింది. కాంస్య పతక మ్యాచ్‌లో మనూ భాకర్-రవీందర్ సింగ్ జోడీ 6-16తో చైనా ద్వయం కియాన్‌కె మా-యిఫాన్ జాంగ్ ద్వయం చేతిలో పరాజయం పాలైంది.

# టారిఫ్‌లతో తీవ్ర పరిణామాలే...యుఎస్ ఫెడ్ రిజర్వ్ చైర్మన్ సీరియస్

**వాషింగ్టన్, ఏప్రిల్ 17:** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపిన విషయం విదితమే. భారత్, చైనా సహా ప్రపంచవ్యాప్తంగా 70కిపైగా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికా కంపెనీలు, పరిశ్రమలపై పెను ప్రభావం చూపుతోంది. దీంతో ట్రంప్ ఆర్థిక విధానాలపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే అమెరికాలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను కలిగిన కాలిఫోర్నియా, ట్రంప్ యంత్రాంగంపై న్యాయ పోరాటానికి దిగిన విషయం విదితమే. తాజాగా సెంట్రల్ బ్యాంకు ఫెడ్ చైర్మన్ జోరోమ్ పావెల్ కూడా ట్రంప్ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు, ఊహించిన దానికంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. వీటి గురించి ఎలా ఆలోచించాలో కూడా అర్థం కావట్లేదన్నారు. ట్రంప్ టారిఫ్ విధానాలతో అమెరికాలో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. సుంకాల పెంపుతో ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరకుంటుందని ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్‌పాలనలో విధానపరమైన మార్పులు ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.




# అమ్మకాల్లో ఐఫోన్స్ టాప్ రికార్డ్..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** ఐ ఫోన ఎగుమతుల్లో 25వ త్రైమాసికంలో 3 మిలియన్ యూనిట్లను అధిగమించి ఆపిల్ కంపెనీ భారత దేశంలో అతిపెద్ద మొదటి త్రైమాసిక షిప్‌మెంట్‌లను నమోదు చేసిందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అలాగే నో కాస్ట్ ఈఎంఐలు, క్యాష్‌బ్యాక్, ఈటైలర్ డిస్కౌంట్‌లు వంటి కారణాల వల్ల రెండంకెల వృద్ధిని ప్రోత్సహించాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. విస్తృత డిస్కౌంట్లు, ధరల కోతల వల్ల ఈ త్రైమాసికంలో భారతీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ మధ్యలో సింగిల్ డిజిట్ కుదించే అవకాశం ఉన్నప్పటికీ ఈ మైలు రాయిను ఆపిల్ సాధించింది. బడ్జెట్ అనుకూలమైన ఐఫోన్ 16ఈతో సహా కొత్తగా ప్రారంభించిన ఐఫోన్ 16 సిరీస్ అమ్మకాల పెరుగుదలకు కారణమవుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే ఎగుమతుల్లో కూడా సగానికి పైగా వీటి వాటా ఉందని చెబుతున్నారు. 2024 నుంచి భారతదేశంలో ఐఫోన్ మార్కెట్ వృద్ధి కొనసాగు తుంది. ఆ సమయంలో ఐఫోన్ 15, 13 మోడల్స్ అమ్మకాలు వేగంగా సాగాయి. అయితే ఐడీసీ ఇంకా పూర్తి డేటాను విడుదల చేయనప్పటికీ జనవరి, ఫిబ్రవరి నెలల గణాంకాలు సంవత్సరానికి



8.1 శాతం తగ్గుదలని సూచిస్తున్నాయి. ముఖ్యంగా డిస్కౌంట్లు ప్రకటించినా వినియోగదారులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే భారతదేశంలోని అగ్రశ్రేణి స్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు వివో, శామ్‌సంగ్ వరుసగా 2.7 శాతం, 19.5 శాతం తగ్గుదలలను చవిచూశాయి. అయితే అనూహ్యంగా ఒప్పో, రియల్‌మీ వరుసగా 14.3 శాతం, 5.3 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ప్రస్తుతం యాపిల్ మార్కెట్ వాటా పరంగా నాలుగో స్థానంలో ఉంది. అలాగే 36.1 శాతంతో అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేసింది. 2024లో భారతదేశం ఆపిల్‌కు ప్రపంచవ్యాప్తంగా నాలుగో అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది. అమెరికా, చైనా, జపాన్ తర్వాత షిప్‌మెంట్‌లు రికార్డు స్థాయిలో 12 మిలియన్ యూనిట్లను తాకాయి. అంటే 35 శాతం వృద్ధిని సాధించాయి. 2024 నాలుగో త్రైమాసికంలో ఆపిల్ మొదటిసారిగా భారతదేశంలోని టాప్ ఐదు స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌లలోకి 10 శాతం మార్కెట్ వాటాతో ప్రవేశించింది. 2023 ప్రారంభం నుంచి కుపెర్టినో ఆధారిత కంపెనీ భారతదేశంలో త్రైమాసిక అమ్మకాల రికార్డులను స్థిరంగా బద్దలు కొడుతోందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మరింత బలమైన ఆదాయం, లాభాల వృద్ధికి అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భారత దేశంలో ఆపిల్ ఐఫోన్ అమ్మకాలు 2025 నాటికి 13 14 మిలియన్ యూనిట్లకు చేరుకుంటాయని అంచనా వేస్తున్నారు. భారతదేశంలో తన మూలాలను మరింతగా పెంచుకోవడం ద్వారా తన ర్యాంకింగ్‌ను పటిష్టం చేసుకోవాలని ఆపిల్ ప్రయత్నిస్తోంది. కీలక నగరాల్లో నియామకాలను వేగవంతం చేస్తూనే, కంపెనీ తన స్థానిక తయారీ, రిటైల్ ఉనికిని దూకుడుగా విస్తరిస్తోంది. భారతదేశంలో 3,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉన్న ఈ కంపెనీ బెంగళూరు, పుణె, ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబైలలో రాబోయే నాలుగు స్టోర్‌లతో సహా తయారీ, రిటైల్ విస్తరణకు సంబంధించిన వందలాది ఉద్యోగ నియామకాలను పూర్తి చేసింది.

# భారత్‌లోకి చైనా ఉత్పత్తుల వెల్లువ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** అమెరికాలో టారిఫ్‌ల విధింపుతో చైనా ఉత్పత్తులు భారత్‌లోకి వెల్లువెత్తే అవకాశాలున్న నేపథ్యంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి అంతర్-మంత్రిత్వ శాఖల మానిటరింగ్ సెల్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అటు అగ్రరాజ్యంపై చైనా ప్రతీకార టారిఫ్‌ల వల్ల అమెరికా వ్యవసాయోత్పత్తులు కూడా భారత్‌లోకి భారీగా వచ్చి పడే అవకాశాలు ఉన్నట్లు అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో దిగుమతుల్లో అసాధారణ ధోరణులేమైనా కనిపించిన పక్షంలో దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను పరిరక్షించే దిశగా యాంటీ- డంపింగ్ సుంకాల్లాంటివి విధించవచ్చని వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి తెలిపారు. కమోడిటీలు, దేశాలవారీగా ట్రెండ్స్‌ను మానిటరింగ్ గ్రూప్ ప్రతివారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఇందులో వాణిజ్యశాఖ, డిజిఎఫ్‌టి (డైరెక్టరేట్ జనరల్‌ఆఫ్ ఫారిన్ ట్రేడ్), సిడిఐసి (పరోక్ష పన్నులు, కస్టమ్స్ కేంద్రీయ బోర్డు), పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డిపిఐఐటి) మొదలైన విభాగాల నుంచి ప్రతి నిధులు ఉన్నారు.



# కెనడాలో మాంద్యం భయాలు!

**ఒట్టావా, ఏప్రిల్ 17:** అమెరికా సుంకాలు ప్రపంచ వాణిజ్య యుద్ధాన్ని ప్రేరేపిస్తే కెనడాలో ద్రవ్యోల్బణం పెరుగుతుందని, దేశం తీవ్ర మాంద్యంలోకి వెళ్తుందని బ్యాంకు ఆఫ్ కెనడా తెలిపింది. తీవ్రఅనిశ్చితి కారణంగా సెంట్రల్‌బ్యాంకు తన సాధారణ త్రైమాసిక ఆర్థిక అంచనాలను విడుదల చేయలేదు. దానికి బదులుగా భవిష్యత్తులో యుఎస్ ఆర్థిక వైఖరి కెనడాపై ఎలా ప్రభావం చూపుతుందో అంచనా వేసింది. బ్యాంకు ఆఫ్ కెనడా తెలిపిన వివరాల ప్రకారం, మొదటి సందర్భంలో, చాలా సుంకాలు రద్దు చేస్తారు. కెనడాతో పాటు ప్రపంచ వృద్ధి తాత్కాలికంగా బలహీనపడుతుంది. కెనడా ద్రవ్యోల్బణం సంవత్సరానికి 1.5శాతానికి పడిపోతుంది. తర్వాత 2శాతానికి చేరుతుంది. రెండో సందర్భంలో, సుంకాలు దీర్ఘకాలిక ప్రపంచ వాణిజ్య యుద్ధానికి దారితీస్తాయి. కెనడా భారీ మాంద్యంలోకి ప్రవేశిస్తుంది. ద్రవ్యోల్బణం 2026 మధ్యలో 3 శాతం కంటే ఎక్కువ పెరిగి 2 శాతానికి తిరిగి వస్తుంది. ఇంకా ఇతర పరిస్థితులు సాధ్యమేనని నొక్కి చెప్పిన బ్యాంకు వార్షిక మొదటి త్రైమాసిక జిడిపి 1.8శాతంగా అంచనా వేసింది.

# జెన్సోల్ స్టాక్ 90% భారీ పతనం

**ముంబై, ఏప్రిల్ 17:** నిధుల మళ్లింపు కేసులో కంపెనీ, ప్రమోటర్లు అన్మోల్, పునీత్ సింగ్ జగ్గీలపై సెబి నిషేధం విధించడంతో జెన్సోల్ ఇంజినీరింగ్ షేర్లలో పతనం కొనసాగు తోంది. వరుసగా రెండోరోజూ ఆ కంపెనీ షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. గురువారం కంపెనీ షేర్లు 5 శాతం క్షీణించి 116.54 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. ఆల్‌టైమ్ గరిష్ఠాల నుంచి కంపెనీ షేర్లు దాదాపు 90శాతం మేర పతనం అయ్యాయి. గతంలో ఈ కంపెనీ షేర్లు గరిష్ఠంగా రూ.1,124.90 వద్ద ట్రేడయ్యాయి. సంస్థపై గత కొన్ని రోజులుగా వస్తున్న అభియోగాల నేపథ్యంలో ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలోనే 84 శాతం మేర పతనం కావడం గమనార్హం. ఐఆర్‌ఈ డీఏ, పీఎఫ్‌సీ నుంచి జెన్సోల్ ఇంజినీరింగ్ మొత్తంగా రూ.977.75 కోట్ల రుణం తీసుకుంది. ఇందులో రూ.663.89కోట్లను ప్రత్యేకంగా 6,400విద్యుత్తు వాహనాల (ఈవీ) కొనుగోలు కోసం కంపెనీ వెచ్చించాలి. కొనుగోలు చేసిన వాహనాలను బ్లూస్మార్ట్‌కు లీజ్‌కు ఇవ్వాలి. ఇప్పటివరకు 4,704 ఈవీలను రూ.567.74 కోట్లతో కొనుగోలు చేశామని ఫిబ్రవరిలో సెబీకి జెన్సోల్ తెలిపింది. జెన్సోల్‌కు ఆ వాహనాలు సరఫరా చేసినట్లు గోఆటో ప్రైవేట్ లిమిటెడ్ ధ్రువీకరించింది. జెన్సోల్ తన వాటా కింద మరో 20 చెల్లించాలి కనుక, రుణాలతో కలిపి ఈవీల కొనుగోలుకు కేటాయించాల్సిన మొత్తం రూ.829.86 కోట్లు అవుతుంది. ఇందులో 4,704 ఈవీలకు వెచ్చించిన రూ.567.74 కోట్లను మినహాయిస్తే.. రూ.262.13 కోట్లకు లెక్క తేలలేదు. ఈ నిధులు ఏమయ్యాయో తెలుసుకునేందుకు జెన్సోల్, గోఆటోల బ్యాంకు స్టేట్‌మెంట్‌లను సెబీ విశ్లేషించింది. పలు సందర్భాల్లో ఈవీ కొనుగోళ్ల కోసం గోఆటోకు బదిలీ చేసిన నిధులు తిరిగి ప్రత్యక్షంగా, పరోక్షంగా జెన్సోల్/అన్‌మోల్/పునీత్ ఖాతాల్లోకి వచ్చినట్లు సెబీ గుర్తించింది. ఇందులో కొంత మొత్తాన్ని ఇతర అవసరాల కోసం వారు వినియోగించారు. విలాసవంత అపార్ట్‌మెంట్ల కొనుగోలుకు, బంధువులకు డబ్బుల బదిలీ, తమ సొంత సంస్థల్లో పెట్టుబడులు పెట్టేందుకు వినియోగించుకున్నారు.




# వాణిజ్యం

## ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఏప్రిల్ 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. అమెరికా, చైనా మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచీలను ముందుండి నడిపించాయి. దీంతో సెన్సెక్స్ 1500 పాయింట్ల మేర లాభపడి మళ్లీ 78 వేల మార్కును దాటగా, నిఫ్టీ దాదాపు 400 పాయింట్ల మేర లాభపడి 23,800 ఎగువన ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా వ్యవహరించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.419 లక్షల కోట్లకు చేరింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 76,968.02 పాయింట్ల వద్ద వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది.



తర్వాత క్రమంగా లాభాల్లోకి వెళ్లిన సూచి, ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1508.91 పాయింట్ల లాభంతో 78,553.20 వద్ద ముగిసింది. నిఫ్టీ 414.45 పాయింట్ల లాభంతో 23,851.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.35గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ షేర్లు మినహా మిగిలిన షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎటర్నెల్ (జొమాటో), ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3,324 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బ్యాంకింగ్ స్టాక్స్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ కలిసి సెన్సెక్స్‌ను దాదాపు 600 పాయింట్లు పెరగడంలో దోహదపడ్డాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం రూ.3,936 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.